
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 45, పేజీలు : 12 వెల : 6.50


స్నూప్‌గేట్ స్కాంలో సిసోడియాపై కేసు 2లో

6 రాష్ట్రాలకు కరోనా హెచ్చరిక

# నవరత్నాల సంక్షేమ పద్దు

## మహిళా సాధికారత, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత

### చేనేత, సాగునీటి ప్రాజెక్టులకు అధిక కేటాయింపులు

### 23-24 వార్షిక బడ్జెట్ సమర్పించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన


గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగం చేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

| మొత్తం బడ్జెట్ | రూ. 2,79,279 కోట్లు |
|---|---|
| రెవెన్యూ వ్యయం | రూ. 2,28,540 కోట్లు |
| మూలధన వ్యయం | రూ. 31,061 కోట్లు |
| రెవెన్యూ లోటు | రూ. 22,316 కోట్లు |
| జిఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 3.77 శాతం | |


గురువారం అసెంబ్లీలో బడ్జెట్ పత్రాలు పరిశీలిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి ,సుపరిపాలనపై దృష్టి సారించి, పేదల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.పేదరిక నిర్మూలన కీలక లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలు,ఆలోచనలు,అభ్యున్నతి తపనలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను రూపొందించామన్నారు.బడ్జెట్ రూపకల్పన దేశాన్ని విద్యా,వైద్యం,పారిశ్రామికం,వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పటిష్ట పరిచే దిశలో తీర్చిదిద్దామన్నారు. అన్ని వర్గాలు సంతృప్త లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సిఎం జగన్ ఆశయాలు,ఆదేశాలకు అనుగుణంగా అన్ని రంగాల అభివృద్ధికి నిధులను కేటాయించామన్నారు. చేనేత,సాగునీటి ప్రాజెక్టులు,కీలకంగా ఉత్తరాంధ్ర ప్రయోజనాలను కీలకంగా తీసుకుని బడ్జెట్ కేటాయింపులు జరిపామన్నారు,బడ్జెట్ కేటాయింపు వివరాలు తెలిపే సందర్భాల్లో ఆయా రంగాల ప్రాధాన్యతను వివరించారు.ఆయా రంగాలను టిడిపి నిర్వీర్యం చేసిన సందర్భం నుంచి తమ ప్రభుత్వం ఆ రంగాల్లో అభ్యున్నతిని సాధించిన విషయాన్ని వెల్లడించారు.తమ బడ్జెట్‌లో జెండర్ బెస్ట్ కేటాయింపులు జరిగాయన్నారు.మహిళా సాధికారతకు,పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. శాసనసభలో గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టారు,"నిరంతర కార్యదీక్షత,విశాల దృక్పథంతో మదిని మార్గదర్శనం చేసేలా,ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి చేరేలా, నా దేశాన్ని జాగృతం చేయండి తండ్రి" విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ విరచిత వచనాలను చదివిన అనంతరం మొత్తం సమాజం జాగృతం కావాలని,అందరికి ≫2

### ఏ శాఖకు ఎంతెంత!

(రూ. కోట్లలో)

| | |
|---|---|
| వైద్యం, ఆరోగ్యం | 15,882 |
| వ్యవసాయం | 11,589 |
| పశుసంవర్థకశాఖ | 1,787 |
| సెకండరీ విద్య | 29,690 |
| బిసి సంక్షేమ శాఖ | 23,509 |
| హోం శాఖ | 8,206 |
| గృహ నిర్మాణశాఖ | 6,292 |
| నీటిపారుదల శాఖ | 11,908 |
| పట్టణాభివృద్ధి | 9,381 |
| న్యాయశాఖ | 1,058 |
| పౌర సరఫరాలు | 3,725 |
| శాసనసభ, సెక్రటేరియట్ | 111 |
| గ్రామ, వార్డు సచివాలయాలు | 3,858 |
| మైనార్టీ సంక్షేమం | 2,240 |
| అగ్రవర్ణ పేదల సంక్షేమం | 11,085 |
| అమ్మఒడి | 6,500 |
| డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు | 1,000 |
| రైతులకు వడ్డీలేని రుణాలు | 500 |
| సాంఘిక సంక్షేమం | 3,851 |

### వివిధ పథకాలు

(రూ. కోట్లలో)

| | |
|---|---|
| అమ్మ ఒడి | 6,500 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 21,434.72 |
| వైఎస్సార్ రైతు భరోసా | 4,020 |
| జగనన్న వసతి | 2,200 |
| వైఎస్సార్ పిఎం బీమా యోజన | 1600 |

# 14 మంది టిడిపి సభ్యుల సస్పెన్షన్



## ఇంత అభ్యంతరకరమైన ప్రవర్తన చరిత్రలో చూడలేదు: స్పీకర్

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో గురువారం తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకుంది. టిడిపి సభ్యులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు,ఆయన ప్రసంగం చేయకుండా బడ్జెట్ పత్రాలను చించి గాల్లోకి వేస్తూ నినాదాలు చేసారు.ముఖ్యమంత్రి జగన్ ఈ పరిస్థితిని తప్పుపట్టారు.ఈ క్రమంలో బడ్జెట్‌పైన సీఎం జగన్, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ స్పీకరు పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేసారు.దీంతో స్పీకరు వారి ప్రవర్తనకు అభ్యంతరం చెప్పారు.మీ ప్రవర్తన సరిగ్గా లేదు.ఇలాంటి పరిస్థితి చరిత్రలో ఎక్కడైనా ఉందా! మీ ప్రవర్తన ఏంటీ ఆలోచించుకోండి అంటూ టిడిపి సభ్యులను ఆయన మందలించారు.ముందు మంత్రిని బడ్జెట్‌ను చదవనివ్వాలని ఏమైనా ఉంటే తరువాత అభ్యంతరాలు, సూచనలు చేయాలన్నారు.ఈ క్రమంలో ఇద్దరు,ముగ్గురు స్పీకరును ఉద్దేశించి అనుచితంగా మాట్లాడారు. బడ్జెట్ కాపీలను చించి ఆయనపై వేసారు. స్పీకరు సమన్వయంతో వ్యవహరిస్తూ బుచ్చయ్య చౌదరి, అచ్చెన్న, రవికుమార్, నిమ్మల రాజప్ప, బాలకృష్ణ, గద్దెరామ్మోహన్, ఆదిరెడ్డి భవానిలనును ఆయన సంబోధిస్తూ మీరైన ఆలోచించండంటూ సర్దిచెప్పే ప్రయత్నం చేసారు.అయినప్పటికి వారు ఆందోళన కొనసాగించారు.ఈ దశలో మొత్తం శాసనసభలో 14 మంది టిడిపి సభ్యులను ఒక రోజు పాటు సస్పెండ్ చేయాలని కోరుతూ శాసనసభా వ్యవహారాల మంత్రి హోదాలో బుగ్గన ప్రతిపాదించిన తీర్మానాన్ని సభలో స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రవేశపెట్టారు.సభ ఏకగ్రీవ ఆమోదంతో టిడిపి సభ్యులను ఒక రోజు పాటు సస్పెండ్ చేసారు.వారు బిగ్గరగా ప్రభుత్వ,సీఎం జగన్ వ్యతిరేక నినాదాలు చేస్తూ బయటకు వెళ్ళారు.

# సాగుకు సమృద్ధిగా నిధులు


గురువారం శాసనసభలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడుతున్న వ్యవసాయమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

## రూ. 41,436 కోట్లతో వ్యవసాయ బడ్జెట్

### రైతు భరోసా, పిఎం కిసాన్ కోసం రూ. 27,062 కోట్లు

### ఆహార పరిశ్రమలకు రూ. 472.57 కోట్లు

### ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీకి రూ. 472.57 కోట్లు

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో గురువారం రూ.41,436 కోట్ల రూపాయలతో వ్యవసాయ, అనుబంధరంగాల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ఆర్దిక ప్రణాళికను ప్రవేశ పెడుతూ మట్టిని ప్రేమించి,స్వేదాన్ని చిందించి, సిరులుపండించే రైతులకు సభాముఖంగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.మానవత్వం మేఘమై,మోడువారిన జీవితాలపై వర్షించినట్లు సిఎం జగన్ అధికారం చేపట్టిన తొలిరోజు నుంచి అన్నదాతల పాలిట ఆపద్బాందవుడయ్యారన్నారు. సిఎం జగన్ ఆలోచనా విధానాలు కారణంగా రైతుల ఆదాయం పెంచే విధంగా రైతు భరోసా కేంద్రాల సేవలు అందిస్తున్నాయన్నారు.రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు. 8,837 రైతు భరోసా భవనాలు, వివిధస్థాయిలో ఉన్నాయన్నారు.ఆర్బీకెలను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. 155లక్షల మెట్రిక్‌టన్నుల ఆహర ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు అందించినట్లు తెలిపారు. రైతు భరో,కిసాన్ యోజన కింద రూ.7,220 కోట్లు అందించామన్నారు.

రైతులకు యూనివర్శల్ బీమా పథకం కల్పించిన ఒకేఒక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.ఏపీ సీడ్స్‌కు జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయన్నారు. విత్తనాల రాయితీకి రూ.200కోట్లు కేటాయించామన్నారు.ఆర్బీకెల ద్వారా రూ.450కోట్లు విలువైన ఎరువులు సరఫరా చేస్తున్నామన్నారు.ఆరీ బికెల్లో 50వేల టన్నుల ఎరువులను నిల్వ చేస్తున్నామన్నారు. వ్యవసాయ సలహా మండళ్లను ఏర్పాటు చేసామన్నారు, పంటల ప్రణాళిక,వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల పర్యవేక్షణను చేస్తున్నామన్నారు. సిఎం జగన్ పాలనలో దేవుని దయవలన ఎక్కడా కరువు,కాటకాలను ఎదుర్కోలేదన్నారు. వాటర్ గన్స్ అవసరమే రాలేదన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసాయన్నారు.రూ.6.01లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసామన్నారు. 9లక్షల మంది కౌలు రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. 3.50లక్షల మంది సన్నకారు రైతులకు రాయితీలపై స్ప్రేయర్లు, డ్రోనుల ద్వారా పురుగు మందుల పిచికారి చేసేలా చర్యలు,ఆర్బీకెల ద్వారా 10వేల డ్రోనులను రైతులకు అందిస్తామన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు ≫2

# ఢిల్లీ వెళ్లిన సిఎం జగన్

## నేడు ప్రధాని మోడీతో భేటీ

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఆయన ఢిల్లీలోని జనపథ్‌లోని తనగృహంలో రాత్రికి బస చేస్తారు.శుక్రవారం ఆయన ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలను కలుస్తారు.వారితో రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలను,ఈ నెల నాలుగవ వారంలో జరుగనున్న జీ20 దేశాల సదస్సుపై చర్చించే అవకాశం ఉందంటున్నారు. నిర్వహణ ఇతరంశాలపై సిఎం జగన్‌కు వారు కొన్ని సూచనలు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.ఈ సదస్సు దృష్ట్యానే అసెంబ్లీ సదస్సును 10 రోజులకు కుదించారు.జీఐసీ సదస్సును విజయవంతంగా నిర్వహించిన అంశంపై మోడీ, అమిత్‌షాల దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.ఇదే సందర్భంలో విశాఖ నుంచి తాను పరిపాలనా వ్యవహారాలు నిర్వహించే అంశంపై చర్చిస్తారు,

# లక్షల్లో నకిలీ నోట్లు

## ఎపి, తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో చెలామణి

### ముఠాను అరెస్టు చేసిన చింతూరు పోలీసులు

### 44.5 లక్షల నకిలీ నోట్లు స్వాధీనం, 9 మంది అరెస్టు



**చింతూరు మార్చి 16 ప్రభాతవార్త:** నకిలీ నోట్లను దర్జాగా చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యస్.పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ దోంగనోట్లను ముద్రించి చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 44.5 లక్షల నకీలీ నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నామని, నోట్ల ముద్రణ కోసం వాడుతున్న కంప్యూటర్లు, ప్రింటర్లను, సామాగ్రిని స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా యస్.పి. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణాలోని పాల్వంచలో పొదిలి రవి కుమార్ ఇంటివద్ద దోంగనోట్లను ముద్రించి మూడు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా చెలమణి చేస్తున్నారని, ఆ విషయం తమ దృష్టి రావటంతో తమ సిబ్బందిని అలెర్ట్ చేయటంతో నిందితులు పట్టుబడినట్టు తెలిపారు. నకీల నోట్ల ముఠ గుట్టు రట్టు చేసేటందుకు ఎటపాక సిఐ గజేంద్రకు ఆదేశాలు జారిచేయటంతో వి.ఆర్.పురం, కూనవరం, ≫2

## 'స్కిల్' కుంభకోణం

# నిందితుడు భాస్కర్ రిమాండ్‌కు హైకోర్టు ఓకే

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో నిందితునిగా ఉన్న జీవీఎస్ భాస్కర్‌ను రిమాండ్‌కు ఏపీ హైకోర్టు అంగీకరించింది.ఆయనను రిమాండ్ చేయాల్సిన అవసరం లేదన్నా విజయవాడ సీఐడీ కోర్టు ఉత్తర్వులను హైకోర్టు కొట్టేసింది. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో నిందితుడుగా జీవీఎస్ భాస్కర్ ఉన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాలో ఆయనను సిఐడీ అరెస్ట్ చేసింది. ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడ సీఐడి కోర్టు తీసుకుని వచ్చారు.కోర్టు ఆయనకు రిమాండ్ పంపేందుకు నిరాకరించింది,ఆ మేరకు సిఐడి దాఖలు చేసిన పిటిషన్ కోర్టు తిరస్కరించింది. భాస్కర్‌ను సిఐడి అధికారులు విచారించాలనుకుంటే 41-ఏ సీఆర్పీసీ ప్రకారం చేయవచ్చునని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఆ ఆదేశాలపై ఏపీ హైకోర్టును సీఐడీ ఆశ్రయించింది.దీనిపై సిఐడీ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు కేసును విచారించి విజయవాడ సిఐడి కోర్టు ఆదేశాలను కొట్టేసింది.

కౌన్సిల్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా 3లో



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిని చదువుతున్న ఆర్థికమంత్రి బుగ్గన

# ఫీడ్‌బ్యాక్ స్కాంలో సిసోడియా

## సిబిఐ కేసు నమోదు

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీశ్ సిసోడియాపై మరో కేసు నమోదైంది. ఢిల్లీ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. చట్టవ్యతిరేకంగా ఫీడ్‌బ్యాక్ యూనిట్‌ను రూపొందించడం, అమలు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.36లక్షల నష్టం వాటిల్లిందని సిబిఐ అభియోగాలు మోపింది. ఢిల్లీలో 2015లో ఆప్ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎఫ్‌బియు యూనిట్‌ను ప్రారంభించిన విషయం విదితమే. ఢిల్లీ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో అవకతవకలకు సంబంధించి మనీశ్ సిసోడియాతో పాటు విజిలెన్స్ సెక్రటరీగా ఉన్న ఐఆర్‌ఎస్ అధికారి సుకేశ్ కుమార్ జైన్, ముఖ్యమంత్రికి ప్రత్యేక సలహాదారుగా ఉన్న రిటైర్డ్ సిఐఎస్‌ఎఫ్ డిఐజి రాకేశ్ కుమార్ సిన్హాపైనా సిబిఐ అభియోగాలు మోపింది. ఎఫ్‌బియుకు రాకేశ్ సిన్హా జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. వీరితో పాటు ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ సంయుక్త ఉపడైరెక్టర్ ప్రదీప్ కుమార్ పంజ్ లతో పాటు ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో పనిచేస్తోన్న సతీష్ క్షేత్రపాల్, గోపాల్ మోహన్‌లపైనా కేసు నమోదయింది. ఇక ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీశ్ సిసోడియాను సిబిఐ ఇదివరకే అరెస్టు చేసింది. దాంట్లో జైలుకు వెళ్లిన ఆయన్ను ఇటీవల ఈడీ అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్న విషయం విదితమే. సిబిఐ నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్ ప్రకారంహస్తే నేరపూరిత కుట్ర, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం, ప్రభుత్వ ఉద్యోగిగా నమ్మకం వమ్ముచేయడం, మోసం లక్ష్యంగా ఫోర్జరీ, ఫోర్జరీ పత్రాలను అసలు పత్రాలుగా చూపించడం వంటివాటితోపాటు ఖాతాల్లో అవకతవకలు, ప్రభుత్వ ఉద్యోగికి నేరపూరిత ప్రవర్తన అన్న సెక్షన్లపై కేసులనమోదుచేసింది. ఫీడ్‌బ్యాక్ యూనిట్‌ను ఆప్‌ప్రభుత్వం 2015లో ఏర్పాటుచేసింది. రాజకీయ నిఘా సమాచారం సేకరించడం, గూఢచర్యం చేసేందుకు ఈ విభాగం ఏర్పాటయింది. ఢిల్లీప్రభుత్వ పరిధిలో అవినీతిని కట్టడిచేసేందుకు ఈ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లు పనిచేస్తాయి. 2016లో ఏర్పాటయిన ఎఫ్బీయు ఒక కోటి రూపాయలు గూఢచర్య సేవల వ్యయంకోసం కేటాయించిందని సిబిఐ ఎఫ్‌ఐఆర్‌లో పొందుపరిచింది. ఈ ప్రాజెక్టుకు కేటాయించిననిదులను కూడా దుర్వినియోగంచేసిందని ఆరోపణలున్నాయి. ఫిబ్రవరి 17వ తేదీనే హోంమంత్రిత్వ శాఖ సిబిఐకు ఎఫ్‌ఐఆర్‌నమోదుచేసేందుకు అనుమతినిచ్చింది.

# నవరత్నాల సంక్షేమ పద్దు

≫ మంచి జరగాలనే తమ నేత వైఎస్ జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం జనరంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు.2023-24 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ2లక్షల 79వేల 279 కోట్లతో వార్షిక బడ్జెటును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో ప్రవేశపెట్టారు.రెవెన్యూ వ్యయం రూ.2,28,540 కోట్లుగా చూపించారు.మూలధన వ్యయం రూ.31,061 కోట్లు, రెవెన్యూలోటు రూ.22,316 కోట్లు,జీఎస్డీపీలో రెవెన్యూలోటు 3.77శాతం, ద్రవ్యలోటు కింద 1,5శాతం చూపించారు.2023 బడ్జెట్ కేటాయింపుల్లో ఆర్థికశాఖకు రూ.72,424 కోట్లు కేటాయించింది. వైద్యఆరోగ్యశాఖకు రూ.15,882 కోట్లు, వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు, పశు సంవర్థకశాఖకు రూ.1787 కోట్లు కేటాయించారు.సెకండరీ విద్యకు రూ.29,690 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమశాఖకు రూ.23,509 కోట్లు, పర్యావరణానికి రూ.685 కోట్లు,జీఏడీకి రూ.1418కోట్లు, హోంశాఖకు రూ.8206 కోట్లు కేటాయింపు, గృహనిర్మాణ శాఖకు రూ.6292 కోట్లు, గ్రామ,వార్డు సచివాలయాలకు రూ.3858కోట్లు, నీటి పారుదల రంగానికి రూ.11,908 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యం రూ.2602 కోట్లు, మౌలిక వసతులు,పెట్టుబడులు రూ.1295 కోట్లు,కార్మిక శాఖకు రూ.796 కోట్లు,ఐటీ శాఖకు రూ.215 కోట్లు,న్యాయశాఖకు రూ.1058 కోట్లు కేటాయింపు చేసారు. పట్టణాభివృద్ధికి రూ.9381 కోట్లు కేటాయించారు. నగదు బదిలీ పథకాలకు రూ.54వేల కోట్లు,ఇంధనశాఖకు రూ.6546 కోట్లు కేటాయింపు చేసారు.అగ్రవర్ణ పేదల సంక్షేమానికి రూ.11,085 కోట్లు,సివిల్ సప్లై రూ.3725 కోట్లు,స్కిల్ ఎంటర్‌ప్రైజెస్ రూ.1.6 కోట్లు, ప్రణాళిక రూ.809 కోట్లు, రెవెన్యూకూ రూ.5380కోట్లు, రియల్‌టైం గవర్నెన్స్ రూ.73కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1167 కోట్లు కేటాయించారు.ఈ సందర్భంలో మంత్రి బుగ్గన వివరణను ఇస్తూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ శాఖకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

రాష్ట్ర స్థాయిలో నైపుణ్య విశ్వవిద్యాలయం,జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధి సంస్థలు,175 నియోజకవర్గాల్లో 192 నైపుణ్య కళాశాలలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మైనార్టీ సంక్షేమానికి రూ.2240కోట్లు కేటాయింపు చేసారు. అగ్రవర్ణపేదల సంక్షేమానికి రూ.11,085 కోట్లు, అమ్మఒడికి రూ.6,500కోట్లు, వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ.21,434.72 కోట్లు, వైఎస్సార్ రైతు భరోసా రూ.4,020 కోట్లు ,మొత్తంగా డీబీటీ స్కీంలకు రూ.54,228.36కోట్లు,ధర స్థిరీకరణ నిధి కింద రూ.3000కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణ రూ.1,212కోట్లు. జగనన్న వసతికు రూ.2,200 కోట్లు,వైఎస్సార్ పీఎం బీమా యోజన రూ.1600 కోట్లు, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం రూ.1000కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాలు రూ.500కోట్లు, వైఎస్సార్ కాపు నేస్తం రూ.550కోట్లు, జగనన్న చేదోడు రూ.350 కోట్లు.వైఎస్సార్ వాహన మిత్ర రూ.275 కోట్లు, వైఎస్సాఆర్ నేతన్న నేస్తం రూ.200కోట్లు, వైఎస్సార్ మత్స్యకార భరోసాకు రూ.125 కోట్లు కేటాయించారు.సాంఘిక సంక్షేమం కోసం రూ.3851 కోట్లు యూత్ టూరిజం రూ.291 కోట్లు,డీబీటీ స్కీమ్‌లకు రూ.54,228.36 కోట్లు కేటాయించామన్నారు.

పెన్షన్లు రూ.21,434 కోట్లు,రైతు భరోసాకు రూ.4020 కోట్లు, వైఎస్సార్ పీఎమ్ బీమా యోజనకు రూ.700కోట్లు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.300 కోట్లు ,వడ్డీలేని రుణాలకు రూ.500కోట్లు కేటాయించారు. వాహనమిత్రకు రూ.275 కోట్లు కేటాయించారు. మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ రూ.50కోట్లు కేటాయించారు. ఈబీసీ నేస్తం కింద రూ.610కోట్లు, వైఎస్సార్ కళ్యాణమస్తు రూ.200కోట్లు, వైఎస్సార్ కళ్యాణమస్తుకు రూ.200కోట్లు,వైఎస్సార్ ఆసరా కింద రూ.6700 కోట్లు, వైఎస్సార్ చేయూతకు రూ.5000 కోట్లు, అమ్మఒడికి రూ.6500 కోట్లు,ఎస్సీ కార్పొరేషన్ రూ.8384.93కోట్లు,ఎస్టీ కార్పొరేషన్ రూ.2428 కోట్లు,ఈబీసీ కార్పోరేషన్ రూ.6165 కోట్లు,కాపు కార్పొరేషన్ రూ.4887 కోట్లు, క్రిస్టియన్ కార్పొరేషన్ రూ.115.03 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్ రూ.346.78 కోట్లు కేటాయింపు చేసారు.ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3000 కోట్లకు స్థిరంగా ఉండే విధంగా నిధుల కేటాయింపు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.1,212 కోట్లు విద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమం కోసం రూ.15,882 కోట్లు, మనబడినాడు,నేడు కింద రూ.3500 కోట్లు కేటాయించారు.

జగనన్న పాఠశాల కానుక కింద రూ.560కోట్లు కేటాయించారు.పంచాయతీ గ్రామీణాభివృద్ధికి రూ.15,873 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధికి రూ.9,381 కోట్లు కేటాయించారు. యువజన అభివృద్ధి, పర్యాటకం,సాంస్కృతిక శాఖ రూ.1,291 కోట్లు,షెడ్యూల్ కులాల కాంపొనెంట్ కోసం రూ.20,005కోట్లు, షెడ్యూల్ తెగల కంపోనెంట్ కోసం రూ.6,929 కోట్లు, వెనుకబడిన తరగతుల కాంపొనెంట్ కోసం రూ.38,605 కోట్లు కేటాయించారు.మైనార్టీల సంక్షేమం కోసం రూ.4,202 కోట్లు, పేదలందరికి ఇళ్ల కోసం 5,600 కోట్లు, పరిశ్రమలు,వాణిజ్యం రూ.2,602 కోట్లు, రోడ్లు,భవనాల శాఖకు రూ.9,118 కోట్లు, నీటివనరుల అభివృద్ధి(ఇరిగేషన్) రూ.11,908 కోట్లు, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ రూ.685 కోట్లు, ఎనర్జీకి రూ.6456 కోట్లు, గ్రామ,వార్డు సచివాలయ శాఖకు 3,858 కోట్లు, గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రూ.532కోట్లు, కేటాయించారు. "మీరు విజయం,విషాదాలు కలిగిన సందర్భాలను ఒకేలా చూడగలిగితే,జనసమూహం మధ్య మాట్లాడుతున్నప్పుడు కూడా మీ ఔన్నత్యాన్ని చెక్కు చెదరదు,మీరు రాజుల మధ్య నడిచేటప్పుడు కూడా సామాన్యుడి చేతిని విడువరు,మీరు ప్రతి ఒక్కరి హృదయంలో ఎప్పటికి నిలిచి ఉంటారు" రుడ్యార్డ్ కిప్లింగ్ అన్న మాటలను సీఎం జగన్ నిజమైన వ్యక్తిత్వాన్ని చూపిస్తున్నాయన్నారు.సీఎం జగన్ మార్గదర్శనంలో రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు.'ఒక దీపం ఉంటే వందల దీపాలను వెలిగిస్తుందన్నారు.జగన్ అందరి ప్రయోజనాన్ని ఆశిస్తారన్నారు.



పొట్టి శ్రీరాముల చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# అమరజీవి త్యాగం చిరస్మరణీయం: సిఎం జగన్

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులర్పించిన జగన్

**విజయవాడ,మార్చి 16,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అనుక్షణం సంస్మరణీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి శ్లాఘించారు.తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని అర్పించిన గొప్పవ్యక్తి పొట్టిశ్రీరాములన్నారు.ఆయన త్యాగం అందరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఆయన తన కార్యాలయ ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఎం జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన ఒక స్థిర సంకల్పంతో తన జీవితాన్ని పణంగా పెట్టారన్నారు.

త్యాగధనుల ఆశయాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం పరిపాలనను నిర్వహిస్తుందన్నారు.

నవరత్నాలు తదితర పథకాలతో ప్రజల కలలు నెరవేస్తుందన్నారు.గ్రామీణ స్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు.తమ ప్రభుత్వం గాంధేయ విధానాలతో ముందుకు సాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనూ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆయన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

# 6 రాష్ట్రాలకు కరోనా హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలోని ఆరు రాష్ట్రాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ఆరాష్ట్రాలను కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తంచేసింది. వైరస్ హటాత్తుగాపెరుగుతుండటంపై చర్యలుచేపట్టాలని ఆదేశాలు జారీచేసింది మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు వైరస్ కట్టడి ప్రణాళికలు వేగవంతంచేయాలని, పరీక్షలు, చికిత్స, కేసుల గుర్తింపు, వ్యాక్సినేషన్ ముమ్మరంచేయాలని సూచించింది. స్థానికంగా ఈ వైరస్ మరింతప్రభలే అవకాశం ఉన్నందున తక్షణ చర్యలుప్రారంభించాలని సూచించింది. దేశవ్యాప్తంగా నాలుగు నెలల తర్వాత మొదటిసారి 700 కేసులు గడచిన 24 గంటల్లోనమోదయ్యాయి. దీనితో క్రియాశీలకేసులు ఇపుడు 4623కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. గత ఏడాది ఇదేరోజు నవంబరులో 734 కేసులునమోదయ్యాయి. వైరస్ విస్తరించకుండా తక్షణ కట్టడి కార్యాచరణ అమలుచేయాలని సూచించింది. క్షేత్రస్థాయినుంచి కట్టడి కార్యాచరణ వేగవంతం కావాలని కొవిడ్19 ప్రమాణాలను విధిగా పాటించేలాచూడాలని సూచించింది. ఆరోగ్యకార్యదర్శి రాజేష్ భూషన్ ఈమేరకు రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలకు లేఖలురాసారు. కొవిడ్‌పరీక్షలను వేగవంతంచేయాలని కోరింది. ప్రస్తుతం మొత్తంకేసుల్లో క్రియాశీలకేసులు 0.01శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కొవిడ్ రికవరీరేటు 98.80శాతంగా ఉంది. అయినా కూడా ఆరు రాష్ట్రాల్లో మళ్లీ విజృంభిస్తుండటంపై జాగ్రత్తలుతీసుకోవాలనికోరింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 285976
2nd Prize Rs.7000/- 33419
3rd Prize Rs.3500/-
45298 47616 55146 56820 63558
75412 84237 85763 93813 96006
4th Prize Rs.200/-
0135 0863 1361 2596 4880 5494 6042
6491 9736 9927
5th Prize Rs.100/-
0136 2383 3151 4440 4954 5341 6825
9063 9486 9979
6th Prize Rs.50/-
0014 1152 2636 4274 5226 7254 9234
0109 1195 2703 4286 5617 7287 9408
0140 1347 2707 4289 5691 7334 9473
0197 1450 2799 4319 5710 7533 9567
0245 1455 3062 4378 5922 7545 9625
0324 1505 3120 4679 5951 7561 9777
0480 1511 3203 4710 5984 7692 9849
0566 1532 3420 4792 6097 7821 9866
0624 1710 3508 4826 6156 7951 9884
0668 1819 3530 4949 6279 8472 9945
0744 2270 3780 4963 6284 8478
0767 2281 4128 4976 6334 8646
0801 2378 4155 4980 6388 8910
1011 2413 4165 5188 6465 9174
1110 2630 4217 5210 6523 9183

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 512657
2nd Prize Rs.7000/- 86968
3rd Prize Rs.3500/-
01406 19514 25787 33536 45322
45563 47374 69203 70663 98013
4th Prize Rs.200/-
0125 1142 2108 3022 4497 5344 6323
6738 7408 9499
5th Prize Rs.100/-
1476 1858 2184 2267 2340 3328 4660
6169 7630 8000
6th Prize Rs.50/-
0075 1194 2136 3532 5309 8130 9383
0208 1251 2256 3546 5560 8225 9476
0233 1271 2336 3761 5586 8408 9587
0675 1282 2563 3898 5763 8458 9649
0772 1422 2743 3960 5784 8514 9790
0891 1449 2766 4027 5885 8601 9835
1038 1561 2836 4119 5954 8726 9848
1045 1672 2873 4374 6361 8764 9904
1072 1804 2882 4385 6644 8783 9945
1085 1822 2922 4415 6715 8842 9971
1089 1844 2983 4515 7013 8975
1101 1890 3020 4519 7297 9024
1111 1926 3109 4657 7432 9136
1130 2042 3424 4724 7531 9140
1136 2083 3513 5178 7597 9188

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 136428
2nd Prize Rs.7000/- 39310
3rd Prize Rs.3500/-
01009 11603 32014 41804 44682
50298 59684 65996 86602 92377
4th Prize Rs.200/-
1046 1070 3757 4057 5466 6287 6513
7614 7759 8630
5th Prize Rs.100/-
0081 0476 0939 1686 2183 4293 4570
5360 7342 9014
6th Prize Rs.50/-
0041 1220 2197 3695 5881 7480 9227
0170 1287 2391 3788 5886 7551 9232
0289 1454 2652 3996 6008 7621 9359
0302 1486 2690 4029 6093 7634 9416
0338 1525 2775 4036 6097 7700 9512
0393 1806 2820 4094 6118 8020 9550
0618 1810 2945 4332 6424 8382 9765
0702 1833 3036 4751 6516 8446 9798
0837 1841 3138 4906 6807 8469 9845
0941 1920 3416 5280 6816 8784 9898
0967 2033 3424 5338 6860 8798
1001 2070 3500 5382 6999 8816
1028 2072 3566 5392 7004 9011
1038 2107 3567 5568 7258 9021
1140 2148 3570 5604 7478 9060

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 539692
2nd Prize Rs.7000/- 14731
3rd Prize Rs.3500/-
01947 02796 08080 26594 39926
45571 80557 86216 88808 94357
4th Prize Rs.200/-
2125 2769 3700 3881 4343 4807 4852
6412 7194 8234
5th Prize Rs.100/-
0254 0493 0979 1485 2379 2577 3763
5032 7061 9520
6th Prize Rs.50/-
0041 1630 2957 4514 5810 7962 9269
0077 1655 3044 4546 5925 8291 9308
0344 1682 3092 4634 6057 8298 9350
0439 1693 3275 4722 6153 8310 9402
0500 1716 3402 4748 6365 8376 9476
0517 1902 3405 4830 6388 8402 9624
0641 2231 3446 4933 6825 8440 9703
0841 2337 3497 4936 6836 8589 9715
0990 2411 3515 5002 6942 8707 9912
1137 2460 3814 5046 7083 8874 9933
1210 2478 3831 5388 7098 9033
1261 2539 4124 5481 7272 9164
1265 2751 4287 5689 7289 9175
1344 2787 4295 5732 7583 9182
1435 2860 4315 5794 7742 9188

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 891845
2nd Prize Rs.7000/- 97340
3rd Prize Rs.3500/-
10472 17992 20570 27395 30238
40531 41292 86634 87978 98032
4th Prize Rs.200/-
1370 1526 3637 3880 4470 8039 8169
8643 9481 9737
5th Prize Rs.100/-
2471 2935 3887 6027 6073 6214 6387
8127 8149 9733
6th Prize Rs.50/-
0084 1364 3010 4350 5700 6810 9386
0270 1397 3046 4548 5780 6960 9421
0280 1547 3102 4981 5790 6982 9425
0319 1617 3145 4983 6063 7086 9492
0355 1838 3154 5045 6109 7124 9588
0429 1884 3158 5066 6116 7177 9779
0448 2025 3264 5138 6130 7205 9921
0542 2123 3415 5207 6186 7460 9947
0578 2578 3518 5225 6295 7545 9949
0614 2610 3661 5339 6328 7648 9955
0778 2638 3932 5401 6414 8370
0815 2717 4199 5430 6609 8439
1105 2792 4213 5650 6756 8641
1146 2888 4220 5657 6766 9082
1262 3008 4302 5689 6784 9140

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 157964
2nd Prize Rs.7000/- 66498
3rd Prize Rs.3500/-
12445 30660 32245 33322 43491
55174 55461 69652 76789 91849
4th Prize Rs.200/-
0180 2267 5574 5710 6958 7381 7557
8595 8617 9460
5th Prize Rs.100/-
0689 1303 4855 4992 5434 5696 6925
7325 9559 9849
6th Prize Rs.50/-
0129 2238 3532 5022 6415 7930 9000
0301 2447 3535 5086 6509 7952 9408
0303 2498 3707 5348 6603 8018 9506
0340 2617 3773 5432 6653 8212 9527
0472 2621 3775 5476 6702 8241 9581
0569 2775 4013 5657 6704 8256 9587
0704 2807 4062 5714 6750 8519 9606
0738 3061 4125 5770 6888 8559 9759
1113 3095 4339 5975 7162 8582 9824
1302 3114 4381 5980 7179 8618 9897
1628 3199 4406 6031 7208 8746
1736 3222 4426 6058 7228 8749
1781 3263 4524 6212 7291 8764
1795 3426 4647 6312 7547 8786
2149 3464 4921 6337 7555 8945

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 425831
2nd Prize Rs.7000/- 96676
3rd Prize Rs.3500/-
18020 29848 41630 49863 51639
63590 70426 72364 88533 98688
4th Prize Rs.200/-
0413 0486 2220 3002 3071 3166 3452
4061 5559 9446
5th Prize Rs.100/-
1692 3387 3652 3696 3893 6606 7937
8283 9497 9908
6th Prize Rs.50/-
0001 1605 3237 4546 5862 7024 8836
0170 1613 3332 4575 6061 7302 8853
0281 1631 3333 4778 6070 7308 8870
0478 1662 3491 4817 6223 7792 9215
0508 1765 3507 4932 6278 7813 9218
0707 1788 3662 5099 6323 7903 9423
0840 2174 3716 5198 6367 7986 9536
0865 2188 3772 5228 6454 8014 9805
0898 2245 3822 5242 6496 8053 9858
0935 2263 4002 5298 6671 8220 9897
0944 2326 4109 5420 6681 8545
1193 2936 4212 5553 6720 8627
1455 3084 4348 5587 6769 8651
1476 3159 4399 5689 6955 8671
1581 3190 4538 5744 6986 8784

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 988364
2nd Prize Rs.7000/- 06936
3rd Prize Rs.3500/-
00160 01070 04461 07630 31944
74058 78111 85674 86614 95978
4th Prize Rs.200/-
0395 1897 4274 4451 4640 5026 5133
5937 5995 6673
5th Prize Rs.100/-
0130 0874 3823 3954 4539 4952 5323
6736 9621 9823
6th Prize Rs.50/-
0091 1877 3653 4998 6615 7523 8809
0196 1972 3700 5053 6652 7639 8922
0217 2124 3701 5193 6719 7839 9177
0436 2220 3722 5392 6948 8008 9357
0456 2268 3833 5413 7022 8292 9416
0628 2286 3899 5425 7037 8334 9495
0724 2473 3911 5587 7069 8356 9695
0953 2499 3912 5690 7149 8359 9746
1231 2509 3933 5816 7193 8484 9913
1247 2595 3938 5856 7194 8595 9952
1287 3078 3970 5916 7284 8623
1321 3217 4589 6115 7387 8645
1405 3235 4623 6173 7397 8714
1476 3395 4744 6394 7405 8783
1487 3475 4762 6599 7509 8808

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 128705
2nd Prize Rs.7000/- 68316
3rd Prize Rs.3500/-
20951 31934 40933 58212 70814
73805 76103 79946 86338 89579
4th Prize Rs.200/-
0452 1340 2927 4200 5772 6126 7352
7400 7597 8861
5th Prize Rs.100/-
1454 1480 1549 4804 5006 5016 7235
9304 9757 9895
6th Prize Rs.50/-
0069 1838 3060 4119 5249 7341 8745
0166 2221 3132 4183 5257 7554 8775
0175 2347 3143 4313 5338 7800 8907
0219 2441 3315 4322 5575 7839 8981
0443 2508 3331 4444 5674 7865 9004
0538 2557 3398 4462 6034 7880 9134
0550 2595 3489 4677 6140 7965 9363
0699 2613 3572 4750 6209 8028 9402
0896 2723 3712 4917 6264 8034 9440
1116 2757 3779 4950 6392 8217 9584
1319 2813 3780 5085 6444 8284
1343 2834 3840 5128 6523 8431
1489 2865 3894 5135 6980 8495
1492 2990 3897 5153 7220 8522
1829 3055 4030 5240 7299 8561

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 332849
2nd Prize Rs.7000/- 38136
3rd Prize Rs.3500/-
06746 17640 27153 32167 32411
39724 52070 53151 69478 86540
4th Prize Rs.200/-
0086 0229 0914 0959 1347 2393 3086
4263 5259 7398
5th Prize Rs.100/-
1197 1951 2341 2751 4138 4150 5346
7568 7603 7896
6th Prize Rs.50/-
0180 1625 3078 5005 6392 8232 9352
0208 1889 3083 5223 6461 8479 9373
0237 2078 3187 5395 6665 8563 9440
0369 2195 3309 5471 6901 8596 9496
0414 2216 3324 5514 7039 8600 9525
0441 2225 3801 5679 7142 8617 9611
0453 2366 4103 5688 7156 8637 9644
0550 2430 4135 5844 7330 8684 9665
0846 2472 4304 5938 7347 8738 9677
0889 2526 4519 5940 7431 8776 9713
1040 2534 4583 5973 7858 8937
1209 2763 4937 5985 7861 9091
1251 2972 4952 6101 7883 9132
1284 2986 4990 6313 8076 9152
1310 3071 4995 6385 8135 9211

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 276783
2nd Prize Rs.7000/- 87321
3rd Prize Rs.3500/-
14760 24796 25506 35759 46977
53472 53681 64126 84579 95632
4th Prize Rs.200/-
0068 0235 2188 2511 3098 6047 7499
7572 7861 8177
5th Prize Rs.100/-
1187 1203 3253 5105 5729 6794 6860
8235 8388 8471
6th Prize Rs.50/-
0048 1954 2792 5443 6208 7941 9152
0336 1963 2869 5462 6234 7958 9356
0385 1989 2991 5637 6251 7960 9601
0595 2016 3122 5739 6270 8431 9658
0668 2109 3621 5784 6502 8458 9669
0771 2131 3945 5795 6690 8487 9675
1123 2172 4289 5902 6921 8501 9692
1196 2252 4357 5907 6950 8534 9832
1361 2389 4503 5922 6972 8553 9840
1492 2489 4763 5933 7005 8575 9875
1497 2574 4916 5957 7439 8596
1621 2611 4964 5986 7559 8674
1787 2673 5047 6112 7615 8849
1886 2677 5247 6136 7640 8881
1931 2766 5274 6141 7761 8916

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 564862
2nd Prize Rs.7000/- 19575
3rd Prize Rs.3500/-
29565 35890 36572 46248 52342
58729 73404 83427 83531 97640
4th Prize Rs.200/-
0199 4453 4482 6953 8060 9522 9546
9645 9698 9983
5th Prize Rs.100/-
0939 1087 2815 2956 3693 4708 5854
7371 8213 9536
6th Prize Rs.50/-
0045 1416 2891 4442 6164 7844 9162
0228 1645 3106 4528 6197 7864 9203
0287 1649 3116 4531 6280 8038 9300
0289 1727 3174 4710 6291 8083 9415
0456 1990 3229 4972 6444 8227 9418
0736 2069 3317 4988 6548 8413 9464
0771 2073 3328 5025 7120 8506 9475
0834 2160 3711 5099 7134 8530 9510
0855 2274 3792 5454 7171 8605 9735
0971 2317 3815 5689 7308 8650 9873
1086 2501 4031 5815 7523 8878
1114 2673 4168 5837 7574 8951
1146 2690 4239 5879 7678 9050
1176 2711 4328 6013 7681 9094
1320 2828 4340 6115 7841 9101

# లక్షల్లో నకిలీ నోట్లు

≫ ఎటపాక యస్.ఐ.ల ఆధ్వర్యంలో నకిలీ నోట్ల చెలమణి మూఠాపై దృష్టిసారించారని.బుధవారం రాత్రి వి.ఆర్.పురం మండలం రేఖపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో దాడులు చేసి 9 మంది ఆదుపులోకి తీసుకున్నారని, వారిని విచారించటంతో మొత్తం వ్యవహారం బయటపడిందిని తెలిపారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో పొదిలి మురళి,జంగం శ్రీనివాస్,కఠారి సామ్రాజ్యం, గౌడుగోళ్ల కిరణ్‌కుమార్, వేముల పుల్లారావు, కొనకాళ్ల చిట్టిబాబు,పొదిలి శ్రీనివాస్,పాకనాటి నాగేశ్వరరావు,పసుపులేటి ఉమేష్‌చంద్రలు ఉన్నారు. వారి వద్ద నుంచి నకిలీ నోట్లతో పాటు నోట్ల తయారికి వాడుతున్న క్వాలీజెన్స్ సోడియం ధైసోలేట్ ద్రావణం, ఐయోడిన్,ఎప్సన్ కలర్ ప్రింటర్,కెనాన్ బ్లాక్ ప్రింటర్,సిపియు,మోనిటర్,ల్యామినేటర్,బండిల్స్, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 9 మంది నిందితులపై దుగ్గి, మాచర్ల, విస్సన్నపేట, జంగారెడ్డిగూడెం, చేబ్రోలు,అశ్వరావుపేట వంటి ప్రాంతాల్లో కేసులు ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉందని,ఇప్పటికే ఈ ప్రాంతాల్లో కొంత మేర నకిలీ నోట్లు చెలమణి ఆయ్యాయని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యస్.పి.కోరారు.ఈ సందర్భంగా దొంగనోట్ల కేసును ఛేదించటంలో కీలకపాత్ర వహించిన సిఐ గజేంద్రకుమార్ ఎటపాక,యస్.ఐ పార్థసారధి ఎటపాక,యస్.ఐ.దుర్గాప్రసాద్ వి.ఆర్.పురం,యస్.ఐ.వెంకటేష్ కునవరం,వారిసిబ్బంది విక్టర్‌బాబు, జయచంద్ర, రామాజనేయులు, వెంకటేశ్వర రాజు,రవి,నిర్మలకుమార్,యస్.వి.ప్రసాద్,చినబాబు,వెంకటరత్నం,పియస్‌డి శ్రీనివాస్, శ్రీనుబాబు, దుర్గారావు, రామకృష్ణ, సూర్యకుమార్,నజీర్,వీరబాబులను యస్‌పి అభినందించారు.ఈ సమావేశంలో ఓయస్‌డి రంపచోడవరం కృష్ణకాంత్,చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు సమృద్ధిగా నిధులు

≫ విధానం తీసుకుని వచ్చామన్నారు.చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్సహకం అందిస్తామన్నారు.రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు.ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 1.61 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చుతామన్నారు.మార్కెటింగ్ శాఖ అబివృద్ధికి రూ.513,74కోట్లు కేటాయిస్తామన్నారు.సహకారశాఖకు సంబంధించి రూ.233,71 కోట్లు, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధికి రూ.100కోట్లు,ఆహర పరిశ్రమలు ప్రోత్సహకాలకు రూ.146.41 కోట్లు.ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286,41 కోట్లు కేటాయించామన్నారు.ఆచార్య ఎన్జీరంగా వర్సిటీకి రూ.472.57 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.102.04 కోట్లు,ఆంధ్రప్రదేశ్ మత్స్యవర్సిటీ రూ.27,45కోట్లు,వెంకటేశ్వర పశువైద్య వర్సిటీకి రూ.138.50కోట్లు, వైఎస్సార్ పశునష్టం పరిహారం కోసం రూ.150 కోట్లు,పశువుల వ్యాధి నిరోధక టీకాలకు రూ.42.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.గత రెండేళ్ళుగా వ్యవసాయ,అనుబంధరంగాల్లో జాతీయాభివృద్ధి రేటుకన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు అధికమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.2021-22లో జాతీయ స్థాయిలో 10శాతం వృద్ధి ఉందన్నారు, రాష్ట్రం 13.07 శాతం వృద్ధి సాధించిందన్నారు.అదే విధంగా 2022-23లో జాతీయ స్థాయిలో 11.2శాతం వృద్ధి నమోదు,రాష్ట్ర వృద్ధి రేటు 13,18 శాతం నమోదైందన్నారు.ప్రస్తుత ధరల ఆధారంగా ఈ వృద్ధి రేటును లెకి ్గంచినట్లు తెలిపారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన ఈ 44నెలల కాలంలో రైతు పక్షపాతిగా చిరునవ్వుతో వ్యవసాయ,ఇతర అనుబంధ రంగాల కోసం 1,54లక్షల కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రకటిస్తామన్నారు.రైతు భరోసా-పీఎం కిసాన్ కోసం 27062.09 కోట్లు,సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.1442.66 కోట్లు,ఉచిత పంటల భీమా కోసం రూ.6684.84 కోట్లు ్ల పంట నష్టపరిహారంగా రూ.1911.81 కోట్ల విలువగల యంత్ర పరికరాలతో వైఎస్సాఆర్ యంత్ర సేవా పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటుకు రూ.240,67 కోట్లు రాయితీ, ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ,పగటి పూట 9గంటల నాణ్యమైన ఉచిత విదు ్యత్తు అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపునకు,గత ప్రభుత్వ విద్యుత్తు బకాయిలతో సహ రూ.53,645 కోట్లు ఇప్పటి వరకు చెల్లించిందన్నారు.రైతు సహ గ్రామీణ ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే వ్యవసాయాన్ని ఒక విశాల దృక్పథం,కార్యచరణతో అభివృద్ధి చేయాల్సిన ఉందని ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అన్నారు.దాన్ని పూర్తిగా అవగతం చేసుకొని ఆ దిశగా ముఖ్యమంత్రి జగన్ అడుగులు వేస్తున్నారన్నారు. ఆర్‌బికెలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామన్నారు.కర్షకదేవాలయాలైన ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్,363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు.మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయన్నారు,2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్ఏ ఛాంపియన్ అవార్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు ఒక మేలిమలపు అన్నారు.ఆర్‌బికె ఛానల ,రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు.రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహర ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సంవత్సరంలో గులాబ్ తుఫాను,నవంబర్ 2021 అధిక వర్షాలు వచి ్చనా కుడా ఆహర ధాన్యాల ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నులు నమోదైందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహర ధాన్యాలు దిగుబడులు వస్తాయన అంచనా వేసామన్నారు.వ్యవసాయరంగానికి అధిక ప్రయోజనం కల్పిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

**17-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
దశమి ఉ.10-47; ఉత్తరాషాఢ రా.12-05
వర్జ్యం ఉ.09-11 ల 10-40
తిరిగి వర్జ్యం రా.03-48 ల 05-17
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ప్రయాణ సూచన.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్య సమస్యలు.

**కర్కాటకం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలు. సామాన్య ధన లాభం.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను కలుస్తారు.

**కన్య:** ఊహించని వార్తలు వింటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంతానాభివృద్ధి గురించి చేసే ఆలోచనలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వాహన యోగం. ఆలోచనలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కుంభం:** గృహ లాభం. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను కలుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వార్షిక బడ్జెట్‌ను ఆమోదించిన కేబినెట్

## సిఎం జగన్‌కు బడ్జెట్ ప్రతులను అందజేసిన ఆర్థిక మంత్రి బుగ్గన



వార్షిక బడ్జెట్ దస్త్రాన్ని సిఎం జగన్‌కు అందిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర మంత్రిమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. గురువారం శాసన సభాలో బడ్జెట్‌ను సమర్పించడానికి ముందు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సచివాలయం రెండో బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో ఆర్థిక ప్రణాళికపత్రులను ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం బుగ్గన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చాంబర్‌కు వెళ్లి బడ్జెట్ దస్త్రాన్ని సమర్పించారు. ఆ వెంటనే జరిగిన మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది .మంత్రి ఆమోదం తరువాత ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు కదిలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లోడుతూ పేద ప్రజలకు,బలహీన వర్గాలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. పరిపాలన పరమైన మార్పులు చేసిన వాటికి కేటాయింపులు చేసినట్లు చెప్పారు. పథకాలను బలోపేతం చేసి మరింత మందికి అవకాశమిచ్చేలా కేటాయింపులు జరిపామన్నారు. నవరత్నాలను ప్రతి బింబించేలా బడ్జెటన్ తీర్చిదిద్దినట్లు తెలిపారు.వృధా,దుబారా, ఆర్భాటపు వ్యయాలకు తావు లేకుండా అందరి సంక్షేమం, అన్ని రంగాల అభివృద్ధిని సమ్మిళితం చేస్తూ ఆయా రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసామన్నారు.అమ్మఒడి, వైఎస్సార్ రైతు భరోసా ,పేదల గృహిలతో పాటు వ్యవసాయం. సాగునీరు విద్య, వైద్యరంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారు. వైఎస్సాఆర్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ పథకాలకు తగినన్ని కేటాయింపులు చేసామన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలు, వలంటీర్లు వ్యవస్థకు బడ్టెట్‌లో తగిన కేటాయింపులు ఉండనున్నాయ న్నారు. ప్రధానంగగ ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయింపులు చేస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఉప ప్రణాళికలను ప్రత్యేక్షంగా రూపొందించామన్నారు.

## మహిళా సాధికారతకు ప్రాధాన్యత : మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం పాటుపడుతుందని బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేసారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం పాటుపడుతుందని మంత్రి వెల్లడిస్తూ మహిళల సర్వోత ముఖాభివృద్ ్కి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందు కోసం బడ్జెట్‌లోకేటాయింపులు జరిపినట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం రూ.1000 కోట్లు కేటాయించామని బుగ ్గన తెలిపారు. వైఎస్సాఆర్ కల్యాణమస్తు పథకానికి రూ.200 కోట్లు ,అమ్మ ఒడి పథకానికి రూ.6500 కోట్లు కేటాయింపులు జరిపినట్లు తెలిపారు.ఈ సందర్భంలో ఆయన " మహిళలు స్ఫూర్తి ప్రదాతలు, తమ అనుభవాలను జీవిత పాఠాలుగా మలిచే మణిసూసలు, మహిళలు ప్రకృతికి మరో రూపాలు, మహిళలు మహిలో నడయాడే ఆదిపరాశక్తులు అంటూ మంత్రి చదివి విన్పించారు.దీనిపై మహిళల నుంచి సభలో స్పందన రాకపోవడంతో మంత్రి వారివేపు చూస్తు ' ఏమ్మా మరో వినిపించనా;" అని అడిగారు.

దీంతో మహిళా ఎంఎల్‌ఏలు స్పందింన చప్పట్లు కొడుతూ బిగ్గర నినాదాలు చేస్తుండగా మంత్రి బుగ్గన కవితను మరోసారి చదివారు. ఈ క్రమంలో మహిళల కోసం బడ్జెట్‌లో జరినిర కేటాయింపులు కొన్నింటిని మంత్రి చదివి విన్పించారు,సభలో అంతకు ముందు ప్రశ్నోత్తరాల సమయంలో టీడీపీ ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అడిగిన ప్రశ్నకు స్పీకరు తరువాత అవకాశం ఇస్తానని తెలిపారు.ఇది విస్తారంగా చర్చించాల్సి న అంశమని మంత్రితో బదులిస్తా ్మన్నారు. ఈ విషయాన్ని బుగ్గన ప్రస్తావిస్తూ గోరంట్ల ఉంటే బాగుండదన్నారు. చేనేతకు ప్రభుత్వ కేటాయింపులు వివరించారు.

ఉత్తరాంధ్ర ఇరిగేషన్ అభివృద్ధి కేటాయింపులపై ప్రశ్నించిన అచ్చెన్నాయుడు ఉండ ఉంటే బాగుండేదని ఆర్థిక మంత్రి వ్యాఖ్యానించారు. బడ్జెట్‌లో కేటాయింపులపై వివరించకుండా,బడ్టెట్‌ను చదవకుండానే టిడిపి సభ్యులు సభ నుంచి వెళ్లి పోవడాన్ని మంత్రి తప్పుపట్టారు.

## కెనడాలో 700 మంది భారతీయ విద్యార్థులకు బహిష్కరణ గండం!

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఉన్నత విద్యను అభ్యసించేందుకు భారత్ నుంచి విదేశాలకు వెళుతోన్న వారి సంఖ్య ప్రతిఏటా పెరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కెనడా విద్యా సంస్థల్లో అడ్మిషన్ కోసం ఇచ్చిన ఆఫర్ లెటర్లలో కొన్ని తప్పుదువి ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. దీంతో సదరు విద్యార్థులకు కెనడియన్ బార్డర్ సెక్యూరిటీ ఏజెన్సీ డిపార్టేషన్ లెటర్లు కూడా అందించినట్లు సమాచారం. ఇలా సుమారు 700 మంది భారతీయ విద్యార్థులు కెనడా నుంచి బహిష్కరణ గండాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

## కౌన్సిల్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

**సచివాలయం, మార్చి16, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి మండలి గురువారం ఉదయం పది గంటలకు ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన సమావేశం కాగానే 2023-24 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా షేక్ బేపారి ప్రవేశపెట్టేందుకు అనుమతించిన వెంటనే రానున్న ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌గా రూ.2,79,279 కోట్లు రూపాయలుగా రెవెన్యూ అంచనా వ్యయం రూ.2,28,530 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.31,061 కోట్లు, రెవెన్యూ లోటుగా రూ.22,316 కోట్లు, ద్రవ్యలోటుగా రూ.54,587 కోట్లుగా అంచనా వేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో రెవెన్యూ లోటు 3.77 శాతం, ద్రవ్యలోటు 1.54 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. అంశాల వారీఆ బడ్జెట్ ప్రతిపాదన వివరాలు.. వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రూ.4,020 కోట్లు, మిగిలి పోయిన 7578 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి రూ.40.66 కోట్లు కేటాయింపు ప్రతిపాదించారు. వైఎస్ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాల కోసం 36..39 కోట్లు ప్రతిపాదించారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కోసం రూజ1600 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంత రుణాల కోసం రూ.500 కోట్లు, వ్యవసాయ మార్కెటింగ్, ధరల స్థిరీకరణ నిధి కోసం రూ.3000 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణ కోసం రూ.1212 కోట్లు మొత్తాన్ని ప్రతిపాదించారు. వైఎస్ఆర్ పశు బీమా పథకాన్ని మరింత విస్తరించేందుకు, వైఎస్ఆర్ పశు ఆరోగ్య సేవా కోసం 154 నియోజకవర్గ స్థాయి జంతు వ్యాధుల నిర్ధారణ కేంద్రాలు మంజూరుకు ప్రతిపాదించారు. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పథకం కింద ఇచ్చే ఆర్థిక సహాయం రూ.4 వేల నుంచి రూ.10 వేలకు పెంచామని, ఆక్వారైతులకు విద్యుత్ పన్నును యూనిట్ 6.89 పైసల నుంచి 1.50 పైసలకు తగ్గించడం జరిగిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు రూజ3725 కోట్లు, శిశు సంక్షేమం మహిళా సాధికారత దిశగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వెఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాలు, ఆరోగ్య సంరక్షణ, పోషాకాహార పథకంలో భాగంగా కుటుంబ వైద్యుల కార్యక్రమం అమలు, వెస్సార్ ఆరోగ్య ఆసరా, జగనన్న గోరు మద్దు తదితర పథకాల కోసం రూ.15,882 కోట్లు కేటాయింపు ప్రతిపాదించారు. జగనన్న పాలవెల్లువ ప్రాజెక్టు అమలుతో పాల నాణ్యత మేరకు లీటరుకు రూ.5 నుంచీ రూ.20 వరకు పాడి రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 4వ విడత వైఎస్సార్ ఆసరా పథకం కోసం రూ.6700 కోట్లు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కోసం రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. ఇదిలా ఉంటూ టీడీపీ సభ్యులు మండలిలో బడ్జెట్ ప్రసంగం జరుగుతుండగా నిరసన తెలపడంతో ఛైర్మన్ మోషేన్ రాజు వారి తీరును ఖండించారు. దీంతో టిడిపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో రూ.11,908 కోట్లు

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ అసెంబ్లీలో గురువారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన 2023-24 ఆర్ ్ధక ప్రణాళికలో జలవనరుల శాఖ(ఇరిగేషన్)కు రూ.11,908 కోట్లు నిధులు కేటాయించారు.ఈ సందర్భంగా మం త్రి బుగ్గన పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.ఇప్పటికే డయాఫ్రం వాల్‌కు సంబంధించి సాంకేతిక నిపుణుల ఆదేశాలకు అనుగుణంగా పనులు ప్రారంభమయ్యాయన్నారు.అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకుని రావాలన్నది సీఎం జగన్ లక్ష్యమన్నారు.ఆయన ఆదేశాలకు అనుగుణంగా ఏ ప్రాజెక్టులయితే పూర్తి చేస్తామని చెప్పామో వాటిని పూర్తి చేసి తీరుతామనా న్నరు.భారీగానే నిధులనుమ ఈ ప్రాజెక్టుల కోసం కేటాయించామన్నారు.పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు,రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు,ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని తెలిపారు.

జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్ట ్లలో 14 ప్రాజక్టులు పూర ్తయినట్లు తెలిపారు.రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయన్నారు,.రాబోయే నాలుగు ఏళ్లలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.

పోలవరం నిర్మాణం పనులు వేగంగానే జరుగుతున్నాయని పునరుద్ఘాటించారు. ప్రధాన డ్యాం పనులతో పాటు,కాలవల పనులు జరుగుతున్నట్లు వివరించారు, రాయలసీమ సాగునీటి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామన్నారు.తమ నాలుగేళ్ళ కాలంలో కరువు పరిస్థితులు ఉత్పన్న కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

## ఢిల్లీలో సిఎంకు ఘనస్వాగతం

**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం సాయంత్రం ఢిల్లీ విచ్చేసిన నేపథ్యంలో ఆయనకు ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన వైఎస్సార్సీపీ ఎంపీలు, ఎంపి విజయసాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలతో జగన్ భేటీ కానున్నారు. విశాఖ నుంచి పాలనపై సమాచారం ఇచ్చే అవకాశం ఉందని, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వాళ్లు గొడవకే వచ్చారు..

### బైటకు పంపేయండి: సిఎం జగన్

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ శాసనసభలో తీవ్ర ఆవేశాన్ని ప్రదర్శించారు. టిడపి సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సభకు వాళ్లు గొడవ కోసమే వచ్చారు.ముందు వెంటనే బయటకు(క్లియర్ చేయండి) పంపించండని స్పీకరును కోరారు.ఏపీలో బడ్జెట్ సమావేశం మూడవ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెడుతూ బడ్జెట్ రూపకల్పనలో సహకరించిన రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. "పలికెడిది భాగవతమట,పలికించెడివాడు రామ భద్రుంట' అంటూ బమ్మెర పోతన రచించిన పద్యాన్ని ఉటంకించి శాసనసభలో 2023-24 ప్రవేశపెడతానికి ఉపక్రమించారు.ఒక శతాబ్దం కితం గురుదేవ్ రవీంద్రనాద్ ఠాగూర్ రాసిన " నిరంతర కార్యదీక్ష, విశాల దృక్పథంతో మదిని మార్గదర్శనం చేసేలా, ఆ స్వేచ్ఛగా విహరించలా నా దేశాన్ని జాగృతం చేయండి తండ్రీ" అనే సందేశాన్ని ప్రస్తావించారు. ఈ దశలో ఒక్కసారిగా టిడిపి పక్ష శాసనసభ్యులు ఆయన ప్రసంగించకుండా నినాదాలు చేసారు.బడ్జెట్ అంతా బూటకమంటూ నినాదాలు చేసారు.

ముందు బడ్జెట్ చదవనివ్వండి,తరువాత సూచనలు ఇవ్వండని బుగ్గన వారికి విజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో సిఎం జగన్ టిడిపి సభ్యుల ప్రవర్తనపై మండిపడ్డారు.వాళ్లకు చెబితే వినరని,ముందుగా పథకం ప్రకారం అల్లరి చేయడానికి వచ్చారని వ్యాఖ్యానించారు. ముందు వాళ్లను క్లియర్ చేయక పోతే బడ్టెట్‌లోని అంశాలను ప్రజల్లోకి వెళ్లనివ్వరన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బడ్జెట్‌ను చూస్తున్నారు.

ప్రభుత్వం మనసంక్షేమానికి ఏమీచేస్తుందో తెలుసుకోవాలనుకుంటున్నారు.టిడిపి వాళ్లకు ప్రజలు శాసనసభా సమావేశం చూస్తే ఎక్కడ సంక్షేమం గురించి వాళ్లకు తెలుస్తుందని భయం అన్నారు. అందుకే ప్రసంగాన్ని చూడనివ్వరు,విననివ్వరని వ్యాఖ్యానించారు.వారిని బయటకు పంపే దిశలో చర్యలు తీసుకోవాలని శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన,స్పీకరును కోరారు.

## రహదారులు,భవనాల శాఖకు రూ.9119 కోట్లు



బడ్జెట్ దస్త్రంతో శాసనసభకు వెళ్తున్న మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి 2023-24 ఆర్థిక ప్రణాళికలో రహదారులు భవనాలు శాఖకు రూ.9119 కోట్లును కేటాయించారు.శాసనసభలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్టెట్‌లో ఈ విషయాన్ని వివరించారు.రాష్ట్రంలో రహదార వ్యవస్థలో పెనుమార్పులను ప్రభుత్వం తీసుకుని వచి ్చందన్నారు. ప్రణాళికయుతంగా రోడ్లు రహదారుల నిర్మాణంతో పాటుగా, ఒక నిర్దిష్ట లక్ష్యంతో ప్రభుత్వం రోడ్లును నిర్మిస్తుందన్నారు.గ్రామాల నుంచి మండల కేంద్రాలకు వెళ్లే రహదారులను డంబ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రాల నుంచి మండల కేంద్రాలు దారులను విస్తరించినట్లు తెలిపారు.గ్రామాల్లోని రహదారులన్నింటికి మరమ్మత్తులు చేయిస్తున్నట్లు తెలిపారు.జాతీయ రహదారులకు అనుసంధానింపూ చేస్తూ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.పలు చోట్ల రహదారులకు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు.రహదారి వ్యవస్థ మెరుగుపర్చాలనే లక్ష్యంతో భారీగా నిధులను కేటాయించినట్లు తెలిపారు.పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.1,67 కోట్లు ,ప్రణాళిక లకు రూ.809 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.యువజన పర్యాటక శాఖక రూ.291కోట్లు కేటాయించినట్లు వివరించారు.ప్రజా ప్రయోజితశాఖలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. పర్యాటక శాఖను అభివృద్ధి పరిచే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో స్థూల వృద్ధి బాగుందన్నారు. ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు చాలా బాగుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశలో బడ్జెట్ ఉందన్నారు.ఏపీ శాసనసభలో నేరుగా పూర్తి స్దాయి బడ్టెటను బుగ్గన రాజేంద్రనాథ్ వరుసగా నాలుగవ సారి ప్రవేశపెట్టారు.కోవిడ్ సమయంలో బడ్జెట్ ఆర్డ ్నెన్స్‌ను అమలు చేసినా, ఆ తరువాత పూర్తి స్ధాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.నేటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు తన కార్యాలయంలో వేదపండితుల సమక్షంలో బడ్టెటకు ఆయన పూజలు చేయించి, సీఎం జగన్‌ను కలుసుకున్నారు.

## ఎస్‌పి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళసభ్యుడు

**చింతూరు మార్చి 16 ప్రభాతవార్త:** జిల్లా యస్.పి.సతీష్‌కుమార్ ఎదుట మావోయిస్టు దళసభ్యుడు మడకం బామన్ లొంగిపోయినట్టు పోలీసులు తెలిపారు.విలేఖరుల సమావేశంలో యస్.పి.మాట్లాడుతూ పరివర్తన కార్యక్రమము ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మార్పు వస్తుందని,స్ఫూర్తి కార్యక్రమం ద్వారా గిరిజన యువతి యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.మావోయిస్టు సిద్ధాంతాలకు విసుగుచెంది భామన్ లోంగిపోయాడని, సుకుమా జిల్లా గాదెరాస్ పోలీసు స్టేషన్ పరిధిలోని మరోకి పంచాయితీ పరిధిలోని గాదెమ్ గ్రామానికి చెందిన వాడని,2015లో మావోయిస్టు దళంలో చేరాడని, మలగేర్ యల్ఒయస్, యస్‌జెడ్‌సియం, మలగేర్ యస్‌జియస్,కట్టే కల్యాణ్ యల్‌జియస్‌లో పనిచేశాడని,303 తుపాకి కలిగి ఉండేవాడని,చాలా సార్లు కాల్పుల ఘటల్లో పాల్గొన్నాడని,వ్యక్తి గతంగా జనజీవన స్రవంతి కలవాలని లొంగిపోయాడని, అతనికి రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో ఒయస్‌డి కృష్ణకాంత్,ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ విజయవంతం, రోగి మృతి అన్నట్లుగా బడ్జెట్: టిడిపి నేతలు



**విజయవాడ,మార్చి 16,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీలో ప్రభుత్వం రూ.2.79 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్‌లో వాస్తవాలు లేవన్నారు.ఈ విషయాన్నే అడిగితే తెలుగుదేశం సభ్యులను సస్పెండ్ చేశారని మండిపడ్డారు. ఆర్థిక ప్రణాళిక పత్రాలు చదివిన తరువాతనే మంత్రిని నిలదీసామన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రవేశ పెట్టితన చిట్టచివరి బడ్జెట్ కూడ మోసపూరితమేనన్నారు. ఘనంగా కేటాయింపులు చూపుతూ ఖర్చు మాత్రం భూతద్దంలో వెతికినా కనిపించని విధంగా ఉన్న గత బడ్జెట్‌ల నుండి గుణపాఠాలు నేర్చుకోలేదన్నారు. శస్త్ర చికిత్స విజయవంతం... రోగి మృతి అన్నట్లుగా బడ్జెట్‌ను రూపొందించారని ఆయన ఎద్దేవా చేశారు. కమీషన్ల కోసమే సాగునీటి రంగానికి రూ.22 వేల కోట్లు కేటాయింపులు చూపా రన్నారు. జగన్మోహనరెడ్డి ప్రారంభించిన రెండు ప్రాజెక్టులు టిడిపి ప్రభుత్వ హయాంలో 90 శాతం పనులు పూర్తి చేసుకున్నవేనని తెలిపారు. 6 లక్షల పైచిలుకు ఉద్యోగాలు కల్పించినట్లు సిగ్గులేకుండా అసత్యాలు చెప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్‌ను మంత్రి బుగ్గన అసెంబ్లీలో ప్రవేశపెట్టాతరని టిడిపి శాసనసభ పక్ష ఉపనేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

## గంజాయి స్మగ్లింగ్‌పై పోలీసులు ఉక్కుపాదం

### కారు సహా 24 కేజీల గంజాయి స్వాధీనం

**రేణిగుంట, మార్చి 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట అర్బన్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 70 వేల విలువ చేసే 24 కేజీల గంజాయిని కారుతో సహ స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని గురువారం రిమాండ్‌కు పంపారు. జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట డీఎస్పీ రామచంద్ర పర్యవేక్షణలో రేణిగుంట అర్బన్ సీఐ సుబ్బారెడ్డి నేతృత్వంలో పోలీసులు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్ల ఆట కట్టించారు. గంజాయి స్మగ్లర్ల కదలికలపై గట్టి నిఘా ఉంచి బుధవారం రేణిగుంట రమణ విలాస్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎన్ 02 బీడీ 0538 నంబరు గల కారు వేగంగా వస్తూ పోలీసులు చూసి అకస్మాత్తుగా నిలిచిపోయింది. అనుమానం వచ్చిన పోలీసులు కారు వద్దకు పరుగులు తీశారు. అందులో ఉన్న ఇద్దరు పారిపోగా రేణిగుంట ఏఎన్ఆర్ కాలనీకి చెందిన కుమార్ అనే వ్యక్తి పట్టుబడ్డాడు. కారులో తనిఖీ చేయగా సుమారు 19 కేజీల గంజాయి లభించింది. అతన్ని అదుపులోతీసుకుని కారుతో సహ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కుమార్‌ను విచారించగా తీగ లాగితే డొంక కదలింది అన్నట్లు గంజాయి స్మగ్లింగ్ విషయం బయట పడిందని డీఎస్పీ రామచంద్ర విలేకరుల సమావేశంలో తెలిపారు.

కారు దిగి పారిపోయిన వారిలో మండలంలోని కుర్రకాల్వ లోక ఉన్నాడన్నారు. మండలంలోని అంకమ్మ నాయుడు మిట్ట వద్ద గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులు ఉన్నారని కుమార్ తెలపడంతో పోలీసులు హుటాహుటిన అక్కడ చేరుకున్నారు. గంజాయి స్మగ్లింగ్‌తో సంబంధం ఉన్న పురుషోత్తమన్ మణికంఠ, రాజు, పెరుమాళ్ శివ, కన్నన్‌లను అదుపులోకి తీసుకోగా తిరుపతి సమీపంలోని ఓటేరుకు చెందిన వంశీ పారిపోయాడు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులనుంచి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో మొత్తం 70 వేల రూపాయల విలువ గల 24 కేజీల గంజాయిని లభించింది. వీరంతా విశాఖపట్నంలో గంజాయి కొని తమిళనాడు చెన్నైలోని కొంత మంది గంజాయి వ్యాపారులకు సరఫరా చేస్తున్నట్లు డీఎస్పీ రామచంద్ర విలేకరులకు తెలియజేశారు.

పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. పారిపోయిన వారినేకాక గంజాయి వ్యాపారం వెనుక ఉన్న సూత్రధారులను త్వరలో అరెస్టు చేస్తామన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న వారిని ఉపేక్షింపమన్నారు. రెండు అంతకు మించి కేసులు నమోదైన వారిపై పీడీ యాక్టు పెడతామని ఈ సందర్భంగా అన్నారు. గంజాయి అమ్మడమే కాదు కొనడం సేవించడం నేరమన్నారు. అలాంటి వారిని ఇప్పటి వరకు 30 మందిని గుర్తించామన్నారు. తగిన సాక్షాధారాలతో న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామన్నారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయిలను రిమాండ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవమరించిన సీఐ సుబ్బారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, సిబ్బంది సోమశేఖర్, రాజశేఖర్, బాబూష, మణి, శీను, సురేష్‌లను అభినందిస్తూ వీరికి రివార్డుల కోసం ఎస్పీకి సిఫార్సు చేస్తామన్నారు.

## బడ్జెట్‌లో సెకండరీ విద్యకు రూ.29,690 కోట్లు : మంత్రి బొత్స

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు నిదర్శనం బడ్జెట్‌లో సెకండరీ విద్యకు రూ.29, 690 కోట్లు కేటాయించడమన్నారు. రాష్ట్రంలో విద్యాప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యా సంస్కరణలో కీలక అంశంగా డిజిటల్ లెర్నింగ్‌ను అందు బాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రూ.690కోట్లుకుపైగా విలువ చేసే 5.20లక్షల ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు.జగనన్న విద్యాకాను కింద ద్విభాషా పాఠ్య పుస్తకాలు, ఇంగ్లీషు ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.2020-2 విద్యా సంవత్సరం పాఠ్యంశాలను సంస్కరించామన్నారు.జాతీయ విద్యా విధానం ముసాయిదాను అమలు చేస్తున్నామన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా 43.20లక్షల మందికి విద్యార్థులకు లబ్ది లబిస్తోందన్నారు.జగనన్న గోరు ముద్దతో 43,26 లక్షల మంది విద్యార్థ ్లకు లబ్ది చేకూరుతుందన్నారు.నాడు,నేడు కార్యక్రమంలో రూ.3669 కోట్లతో మొదటి విడుతలో 15717 స్కూళ్ళ ఆదునీకరణ చేసామన్నారు. ఫేజ్-2లో రూ.8345 కోట్లతో 2235 స్కూళ్ళ ఆధునీకరణ జరిగిందన్నారు. రూ.9,900 కోట్లతో 44లక్షల మంది తల్లులకు అమ్మఒడి అందజేసినట్లు చెప్పారు. ఏటా రూ.15వేలు ఒక్కో లబ్దిదారుకి అమ్మ ఒడి ద్వారా లబ్ధ్ పొందారన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు.అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పుడు పాఠశాలల్లో వాచ్‌మెన్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామనా న్నరు,విద్యారంగంలో దేశంలోనే అ గ్రగామి రాష్ట్రంగా ఏపీ ఉంచాలన్నది మన లక్ష్యం అన్నారు.పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నామన్నారు.డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామనా న్నరు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్దాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు,ఉన్నత విద్యకు అత్యధికంగా తాము ప్రాధాన్యమిస్తున్నామన్నారు.పేద విద్యార్దులకు ఉన్నత విద్యను అందుబాటులో ఉంచుతామన్నారు.


VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

e-AUCTION NOTICE

Rc. No.24/2022/F1/Plots Dt. 14-03-2023

The VMRDA, Visakhapatnam is proposed to sell the following plots available in various layouts of VMRDA to the public, on "as is where is basis" and applications are invited through GOAP e-auction portal : (https://konugolu.ap.gov.in) as detailed below :

| For 21 Plots | Registration from 17-03-2023 to 27-03-2023 | Auction date 29-03-2023 |
| --- | --- | --- |

For more details visit at VMRDA website : www.vmrda.gov.in / Email : e.auctionvmrda@gmail.com / (Help desk Konugolu portal) 08645-246370/71/72/73/74, VMRDA, Contact details : 9989999479, land line No. 0891-2755554

Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త

పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.

-గ్రెగరీలెక్

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు తగ్గించి సమసమాజాన్ని నిరి ్మంచడమే ధ్యేయంగా ఎంతో కృషి చేస్తున్నామని, ఆ లక్ష్యంతో లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తు న్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నారు. దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఎవరు ప్రధాన మంత్రులు అయినా, మరెవరు రాష్ట్రాల అధినేతలైనా అందరి ధ్యేయం పేదరిక నిర్మూలనవైపే నడుస్తున్నట్లు కన్పి స్తుంటుంది.చేతల్లో కూడా కొంతమేరకు పథకాలు ప్రవేశ పెట్టి లక్ష్య సాధన కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పేదరిక నిర్మూలన కొరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి ఉంటారో లెక్కలకే అందకపోవచ్చు. కానీ ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని కోట్లు ఖర్చుపెట్టినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశ సంపద మొత్తంలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం వేళ్లతో లెక్కబెట్టగలిగే గుప్పెడు మంది చేతుల్లో చిక్కుకు పోయినట్లు ఆర్థిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి కన్పిస్తున్నది. భారత్‌లో ఆదాయ సంపదపరంగా అసమానతలు తీవ్రంగా ఉన్నాయని ఇటీవల పారిస్‌లో జరిగిన అసమానతల అధ్యయన సంస్థ (వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్) 2022 నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు కూడా ఈ వ్యత్యాసాన్ని పెంచాయేమోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2021 భారత్‌లో అగ్రశ్రేణిలోని పదిశాతం జాతీయ ఆదాయంలో యాభైఏడు శాతాన్ని, వారిలోనూ అత్యున్నత స్థాయిలోనూ ఒకశాతం 22 శాతాన్ని దక్కించుకున్నది. దిగువశ్రేణిలోని యాభై శాతం కేవలం పదమూడు శాతానికే పరిమితమయింది. కేవలం కొంతమంది సంపన్నులు, అత్యధిక పేదలతో భారత్ అసమానతలలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఆ నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్‌లో చేపట్టిన ఆర్థిక సంస్కరణలే ఈ పరిస్థితికి కారణమని అభిప్రాయపడింది. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. భారత్‌లో కుటుంబ సగటు సంపద తొమ్మిది లక్షల ఎనభై మూడువేలు కాగా చైనాతో పోలిస్తే అదిసగానికి కంటే తక్కువే. మధ్యతరగతి కుటుంబాల సగటు సంపద ఏడు లక్షల ఇరవైమూడు వేలుకాగా, దిగువ స్థాయిలో ఉన్న యాభైశాతం మంది సగటు సంపద కేవలం అరవైఆరు వేలు మాత్రమే. ఇటీవల కాలంలో చైనాలో ప్రైవేట్ వ్యక్తుల సంపద ఊహించని విధంగా పెరగడంతో దాన్ని సరిదిద్దడానికి ఆ దేశ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై దాదాపు యుద్ధమే ప్రకటించింది. వియత్నాం, బ్రెజిల్, ఇండోనేషి యా, తదితర దేశాల్లో పేదల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంటే భారత్‌లో ఇందుకు విరుద్ధంగా పెరిగిపోతున్నది. అసలు ప్రపంచం మొత్తంలోనూ పేదలు ముప్పై శాతంపైగా భారత్‌లో ఉన్నారనేది ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. 1930లో ఆదాయపరంగా అత్యున్నత స్థాయిలో ఉన్న ఒక్కశాతం సంపన్నులు దేశం మొత్తం ప్రజల ఆదాయంలో ఇరవైఒకశాతాన్ని చేజిక్కించుకొన్నారు.1980 ఆరం భానికి ఈవాటా ఆరుశాతం తగ్గినా మళ్లీ 2014నాటికి ఇరవైరెండు శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఆదాయ పరంగా ఇంత పెద్దస్థాయిలో అసమానతలు ఉండడం, భారత్ తర్వాత దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాల్లోనే. పేదరిక నిర్మూలనకు పొరుగు దేశాలు అవలంబించి లక్ష్యాన్ని సాధిస్తున్న పద్ధతులను, విధానాలను, అనుసరించాల్సిన సమయం ఆసన్నమైందనే చెప్పొచ్చు. పారిశ్రామిక ఉత్పత్తి రంగంలో పొరుగునున్న చైనా సాధించిన ప్రగతి నుంచి అనేక పాఠాలు భారత్ నేర్చుకోవాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, మౌలిక వసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి పెట్టిన పెట్టుబడులు లాంటి అంశాల్లో చైనా అనుసరిస్తున్న పద్ధతులను దృష్టిలో ఉంచుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామీణప్రాంతంలో జీవనోపాధి కల్పించగలిగితే పేదరికం, ఆదాయ అసమానతలను కొంత మేరకు అయినా తగ్గించ వచ్చు. భారతదేశంలో దాదాపు అరవై శాతం వరకు వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఆరంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లో ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించే అవకాశం ఉంది. ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించిన పాలక పెద్దలు గడువు దాటిపోయినా, ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు ఖర్చులు, పెట్టుబడి రెట్టింపును దాటిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు ప్రవేశపెట్టినా, రైతులకు గిట్టుబాటు ధర అనేది ప్రధానాంశం. పెట్టిన పెట్టుబడికి తగినట్లు వ్యవసాయంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధర రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది. రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం అనేది ఆచరణసాధ్యం కాదనే విషయాన్ని వ్యవసాయరంగ నిపుణులే ఆమోదిస్తున్నారు. పేదరికం పెరగడానికి అనారోగ్యం, మహిళలకు ఉద్యోగాల్లో సరైన వాటా లేకపోవడం లాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. పేదరికం దానంతట అదే పోతుందనుకుంటే అది ఒకభ్రమ మాత్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనేది ఎన్నో దేశాలు రుజువు చేశాయి. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సిన తరుణమిది.

> ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహం లింకన్

> ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### విద్యార్థినులకు ప్రత్యేక బస్సులు

డేస్కాలర్లుగా ప్రతిరోజు కళాశాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థినులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని టిఎస్‌ఆర్టీసీ నిర్ణయించడం హర్షణీయం. నిత్యం జంట నగరాల్లో వేలాది మంది విద్యార్థినులు ఆర్టీసీ సిటీ బస్సులలో ప్రయాణిస్తున్నారు.ఈ నిర్ణయంతో వీరికిరక్షణతోపాటు చదువుకునేందుకు ప్రోత్సాహం కలుగనుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ బస్సులను ప్రత్యేకంగా నడపనున్నారు. రెగ్యులర్ బస్సులలో సీట్లు దొరకక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక బస్సులలో వారు సౌకర్యవంతంగా ప్రయాణించగలరు. ప్రస్తుతం కళాశాలలు సొంతంగా ఏర్పాటు చేసుకున్న బస్సులలో ప్రయాణించడానికి నెలకు రూ.4వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ భారం మోయడం పేద విద్యార్థులకు భారంగా ఉంది.ఈ బస్సులు నడపడంతో ఆర్టీసీకి కూడా స్థిరమైన ఆదాయం సమకూరుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జనం చెవిలో పువ్వులు?

తాజాగా ముఖ్యమంత్రి జులై నుండి విశాఖ నుంచి పాలన అంటూ మరో వాయిదా ప్రకటన చేశారు. అందుకు కావలసిన చట్టం లేదు. ఒక జి.ఓ లేదు. గవర్నర్ ప్రసంగంలో ఆ ఊసే లేదు. ఇప్పటికే కోర్టు తీర్పు స్పష్టంగా ఉంటే తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుయుక్తి, గారడీ మాయ మాటలు తప్పితే ఇందులో నిజం లేదు. మాటల్లో నిజాయితీలేదు.చేతల్లోచిత్తశుద్ధిలేదు.ప్రతిపథకంలోదోపిడీ, వంచన,బటన్ నొక్కుడు,అరచేతిలో వైకుంఠంతప్పితే ప్రజలకు చేసిన మేలుశూన్యం. విశ్వసనీయత లేని ప్రగల్భాలతో ముఖ్యమంత్రి పదవికి విలువ లేకుండా చేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసే విధానాన్ని అమలు చేయాలి. నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలా ఉంది. ఇది వ్యవస్థలో ఒక తప్పు జరుగుతుంది అదేంటంటే మంచైనా, చెడైనా నాయకున్ని ప్రశ్నించే హక్కు కూడా మనకు ఉండదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీవ్యవస్థ తగ్గుతుంది. ప్రజలకు హామీలు ఇవ్వడమే కాదు వాటిని అమలు చేసే బాధ్యత కూడా పాలకులదే.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

### మీ నిజాయితీ ప్రశ్నార్థకం?

మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్‌కుమార్ మార్గదర్శి సంస్థలోఏవేవో అవకతవకలు జరిగాయంటూ మరల మీడియా ముందుకు వస్తున్నారు. గతంలో మార్గదర్శి సంస్థపై చేసిన ఫిర్యాదు సందర్భంలో ప్రజల ఆస్తులకు కాపలా కుక్కని అన్నారు. నిజానికి మార్గదర్శిసంస్థ ప్రజల డబ్బు ఎగ్గొట్టలేదు. తండ్రి రాజకీయాధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోచుకొని సిబిఐ అభియోగాలు ఎదుర్కొంటున్న వై.ఎస్.జగన్ కేసులపై ఉండవల్లి పెదవి విప్పే సాహసం చేయలేకపోయారు. నిత్యం అనేక సంస్థలకుంభకోణాలు వెలుగులోకి వస్తుంటే మీరు ఏం చేస్తున్నారు?మీనైతిక నిబద్ధత నేతిబీరచందం.ద్వంద్వ ప్రమాణాలు, శ్రీరంగనీతులు కొంతకాలం పనిచేయవచ్చు. మీ వంటి కుహనా మేధావుల వలన సమాజానికి మంచి కన్నా చెడే ఎక్కువ .

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఛార్జీలు తగ్గించాలి

వందే భారత్‌రైలు 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్ప వరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905 రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది.అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి.అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికులరైళ్లుగా మారేప్రమాదం ఉంది.ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని వందే భారత్ రైళ్ల ఛార్జీలు తగ్గించాలి.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

### ప్రాజెక్టు కాలువల విషయంలో జాగ్రత్తలు

తెలంగాణ రాష్ట్రంలో గత 40 సంవత్సరాల క్రితం తవ్వబడిన భారీ నీటిపారుదల ప్రాజెక్టు కాలువలు ఎన్నడూ లేనివిధంగా ఈ మధ్యకాలంలో ఎండాకాలంలో కూడా వర్షాకాలంలో తరహా పూర్తి నీటి సామర్థ్యంతో పుష్కలంగా ప్రవహిస్తున్నాయి. కాలువల చుట్టుపక్కల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి. వాహనదారులు, ప్రయాణికులు, రైతులు, పశువులు సైతం ఆ ప్రాంతంలో చాలా జాగ్రత్తగా మెలగాలి. అవసరమైన చోట ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రానున్నది ఇండియా శకమేనా!

*నేడు 5వఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ రానున్న దశాబ్దంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి కృషి జరుగుతున్నది. ఇండియా అభివృద్ధి రేటు ఇలానే 2031 వరకు 11 శాతం కొనసాగితే ప్రపం చంలోనే 2వ లేదా 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు 'జీరో కార్బన్ ఎమిషన్' లక్ష్యాలను తీసుకోవడానికి జంకుతున్న సమయంలో తాము 2070 నాటికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి జీరో కార్బన్ ఉద్గార దేశంగా మారుతుందని ప్రకటించిన ప్రధానమంత్రి ముందుచూపు, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ, హరితశక్తి వినియోగ ఉద్యమనేతగా అవతరించడంతో భారత్ నేడు ప్రపంచ దేశాల ముందు ఆదర్శంగా నిలవడం జరుగుతోంది.*

**బి. మధుసూదన్ రెడ్డి**

గత దశాబ్దకాలంలో ప్రపంచం దృష్టిలో భారతదేశ పరువు ప్రతిష్టలు అనూహ్యంగా పెరగడం గమనిస్తూ గర్వపడుతున్నాం. కరోనా విపత్తును ఓడించడానికి టీకా ఆయుధాన్ని సమర్థవంతంగా, సకాలంలో సంధించి భారత్ జయించిన తీరును చూసి అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాలు ఆశ్చర్యపడుతూ మంచి గుణపాఠం నేర్చుకున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని నిర్వహించి 95శాతం జనాభాకు కనీసం ఒక డోసు టీకా, 88 శాతం (12ఏళ్లు దాటిన) జనాభాకు ఇవ్వడంతోపాటు దాదాపు 100 దేశాలకు 40కోట్ల టీకాల డోసుల సహాయాన్ని చేయడంతో భారతదేశం విలువ విశ్వవ్యాప్తం అయింది. కొవిడ్-19 మహమ్మారి విజృంభణతో ఇండియా పని అయిపోయిందని ఎగతాళిగా చూసిన దేశాలు భారీ మూల్యాలను చెల్లించవలసి వచ్చింది. కరోనా ప్రళయంతో ప్రపంచ దేశాల ఆర్థిక పునాదులు కదలడం జరిగినా భారత ఆర్థికస్థితి మాత్రం నిలకడగా ఉండడం అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. 2014లో ఎన్నికైన నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకున్న పలు దేశాభివృద్ధి చర్యలతోపాటు విలక్షణ విదేశాంగ విధానాలతో తన ప్రత్యేకతలను ప్రదర్శిస్తూ స్వయం ప్రతిపత్తిని నిలుపుకుంటూ అన్ని దేశాలను సమాన దూరాలలో నిలిపి తన చాణక్యనీతిని ప్రదర్శిస్తూ, విశ్వయవనికపై అందరి ఆమోదాన్ని పొందుతూ, భారత హృదయాన్ని ఆవిష్కరించడం జరుగుతోంది. నేడు భారతదేశం ప్రతిష్టాత్మక జి-20 సమూహానికి అధ్యక్షత వహించే అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకొని ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నది. యువ భారతంలో ప్రగతి పరుగులీడడం, సుస్థిరాభివృద్ధి దిశగా పయనించడం, భవిష్యత్తులో బలీయశక్తిగా ఎదగడం చూస్తున్నాం. ఒకనాడు చులకనగా చూసిన భారతాన్ని నేడు ప్రపంచ అధినేతలు సైతం స్నేహహస్తం అందివ్వడానికి ఒక అడుగు భారత్‌వైపు వేయడం చూసి అబ్బురపడుతున్నాం. నేడు భారత విదేశాంగ విధానాలు ప్రశంసనీయంగా మారడం కూడా ఒక శుభపరిణామమే. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న సమయంలో అమెరికా, రష్యాలకు సమాన దూరాల్లో నిలుస్తున్న భారత్ తన ఆలోచనల్లో పరిపక్వతను రుజువు చేస్తున్నది. ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇరాన్-సౌదీ అరేబియాల మధ్య కూడా తన సమానత్వ ధోరణిని ప్రదర్శిస్తూ ప్రపంచ దేశాల దృష్టిలో అత్యంత మిత్రదేశంగా నమ్మకాన్ని చూరగొనడం అంత సులభమేమీ కాదు. నరేంద్రమోడీ దృష్టిలో 'ఇండియా ఫస్ట్' అనే భావన ద్వారా దేశ ప్రజల హితం కోరిపటిష్ట అభివృద్ధికి అడుగులు వేయడం అభినందనీయం. నేడు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలనే విషయంలో అనేక ప్రపంచ దేశాలు తమ గొంతును భారత్ పక్షాన వినిపించడం సంతోషదాయకం.



జి-20 సమిట్‌ను ఈ యేడాది నిర్వహించనున్న ఇండియా ప్రతిష్ట పెరగడానికి ప్రపంచ జి-7 (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యూకె, జపాన్, యూఎస్), యస్‌సిఓ (షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్) సంస్థల్లో కూడా దేశ ప్రాధాన్యం పెరుగుతున్నది. సార్క్ ప్రాంత దేశాలైన అఫ్ఘనిస్థాన్, నేపాల్, శ్రీలంక లాంటి దేశాలకు అత్యవసర విపత్తు సమయాల్లో సహాయం చేస్తూ ఆయా దేశాల అభివృద్ధిలో భారత్ పాత్ర అనూహ్యంగా పెరుగుతున్నది. నేడు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో చైనాను దాటుతూ ఇండియా మంచి ఆదరణను పొందడం హర్షదాయకం. కరోనా విపత్తుతో నేటికీ కృంగిపోతున్న చైనాలో విదేశీ పెట్టుబడులు తగ్గడం, అక్కడ నెలకొల్పిన ప్రఖ్యాత బహుళజాతి కంపెనీలు భారత్‌కు క్యూ కట్టడం మోడీ 'మేకిన్ ఇండియా' నినాద విజయంగానే చెప్పవచ్చు. ప్రస్తుతం అనేక బహుళజాతి సంస్థల అధిపతులుగా, సిఇఓలుగా భారతీయులు ప్రపంచ శాస్త్ర సాంకేతిక రంగాలను పరుగులు పెట్టించడం, ప్రపంచ దేశాలకు సుశిక్షిత మానవ మేధో వనరులను అందించడంతో ఇండియా పేరు విశ్వవ్యాప్తంగా మారుమోగుతోంది. ఇండియాలో సేవా, ఉత్పత్తి, ఔత్సాహికుల విలక్షణ ఆలోచనాశక్తి రంగాలు కొత్త పుంతలు తొక్కుతూ భారత ప్రగతిరథాన్ని పరుగులు పెట్టించడం ప్రపంచ దేశాలను మరో కోణంలో ఆలోచింపచేస్తున్నది. నేడు 5వఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ రానున్న దశాబ్దంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి కృషి జరుగుతున్నది. ఇండియా అభివృద్ధి రేటు ఇలానే 2031 వరకు 11 శాతం కొనసాగితే ప్రపంచంలోనే 2వ లేదా 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు 'జీరో కార్బన్ ఎమిషన్' లక్ష్యాలను తీసుకోవడానికి జంకుతున్న సమయంలో తాము 2070 నాటికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి జీరో కార్బన్ ఉద్గార దేశంగా మారుతుందని ప్రకటించిన ప్రధానమంత్రి ముందుచూపు,పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ, హరిత శక్తి వినియోగ ఉద్యమ నేతగా అవతరించడంతో భారత్ నేడు ప్రపంచ దేశాల ముందు ఆదర్శంగా నిలవడం జరుగుతోంది. ఇండియాకు తన అభివృద్ధి ముఖ్యమని పలుమార్లు రుజువు చేసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం భీకరంగా కొనసాగుతున్న తరుణంలో అమెరికా పక్ష దేశాలకు లేదా రష్యాకు వత్తాసు పలకకుండా ఇరుపక్షాలతో తన వ్యాపారాలను కొనసాగిస్తూ 'ఇది యుద్ధ కాలం కాదని' తన ప్రత్యేక అభిప్రాయాన్ని ప్రపంచానికి చాటడం సముచితంగా, అర్థవంతంగా ఉందని విశ్వమానవాళి ఏకాభిప్రాయానికి రావడం చూస్తున్నాం. రాబోయే మన ముందు తరాలకు భారతాన్ని ఒక పటిష్ట ఆర్థిక వ్యవస్థ కలిగిన ఆరోగ్యకర దేశంగా, సూపర్‌పవర్‌గా, అసమానతలు లేని సుందర ప్రదేశంగా మారుతుందని ఆనందపడదాం. దేశాభివృద్ధిలో 1.4 బిలియన్ల భారతీయులు తమవంతు సకారాత్మక చేయూతను అందించాలి. ●

# మానసిక ఒత్తిడికి గురవుతున్న యువత!


**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**

గెలిచి తీరాలన్న కోరిక గుండెల్లో నిరంతరం కదలాడుతూ ఉండడమే ఆశావాదానికి ఆయువుపట్టు. ప్రాచీన భారతీయ సాహిత్యం ఈ విషయాన్ని అనేక ప్రక్రియల్లో ఘోషిస్తోంది. సర్వస్వాన్ని కోల్పోయినా రేపు అనేది ఒకటి మిగిలి ఉందన్న ఆశతో మనిషి జీవించాలని దాని సారాంశం. విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు.దీని ఫలితమే ఆత్మహత్యలకు దారి తీస్తుంది. ఇది రోజురోజుకుపెరిగిపోతుంది. కార్పొరేట్ విద్యావ్యవస్థ 2000 సంవత్సరంలో అడుగు పెట్టిందని చెప్పవచ్చు. అంతకుముందు సాంప్రదాయకంగా ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వహించబడేవి. కానీ విద్యావ్యవస్థను బలోపేతం పేరుతో ఆధునిక విద్య అని, గృహ నిర్బంధ విద్యగా, మూస చదువు తీసుకొచ్చే విధంగా కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇంజినీరింగ్, మెడిసిన్ పేరుతో ప్రజల వద్ద నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసే విధంగా మూస చదువులకు నాది పలికారు. అందులో భాగంగానే ప్రస్తుతం కొనసాగుతున్న విద్యావ్యవస్థల వల్ల అనేక మంది విద్యార్థులు అధిక ఒత్తిడికి లోనై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. జాతీయ నేర గణాంక సంస్థ కొన్ని నెలల క్రితం విడుదల చేసిన గణాంకాలు, తల్లిదండ్రులను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. దేశవ్యాప్తంగా 2020లో మొత్తం 12,526 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2021లో ఇలాంటి వారి సంఖ్య 13,089 పెరిగింది. ప్రస్తుతం దేశంలో రోజూ సుమారు 36 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2017-2021 మధ్య విద్యార్థుల ఆత్మహత్యలు ఏకంగా 32 శాతం పెరగడం విషాదకరమైన విషయం. అధికారిక గణాంకాల ప్రకారం 1996-2020 మధ్య రెండు లక్షలమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఆధునిక ప్రపంచంలో డిజిటలీకరణ, యాంత్రీకరణ, కృత్రిమ మేధ, విజృంభణతో ఉద్యోగ విపణిలో మార్పులు శరవేగంతో సాగుతున్నాయి. కొన్ని కొలువులకు క్రమేణా నూకలు చెల్లిపోతున్నాయి. వ్యక్తిగత సృజనాత్మక శక్తులను పరీక్ష పెట్టే నవీన ఉపాధి అవకాశాలు ఎన్నో నేడు నవతరం తలుపు తడుతున్నాయి. వాటిని అందిపుచ్చుకొని నైపుణ్యాలను నోచుకోని సగటు భారతీయ విద్యార్థి జీవితంలో ఎదిగేందుకు ప్రస్తుతం తనకు ఎన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలియడం లేదు. వేల రకాల ఉద్యోగాలున్నాయి. కానీ దేశవ్యాప్తంగా 93 శాతం విద్యార్థులకు తెలిసినవి వృత్తిపరమైన ప్రత్యామ్నాయ విద్యావిధానం ఇంజినీరింగ్, మెడిసిన్ వంటివని ఒక సర్వేలో తేలింది. మెరుగైన జీవనోపాధి వేటలో భారతీయ యువతను వెనక్కి లాగుతుంది. విద్యావ్యవస్థలోని లోపాల గురించి ప్రపంచ ఆర్థిక వేదిక తాజా నివేదిక స్పష్టం చేస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 45 కోట్ల మందికి వెంటనే చికిత్స అవసరమైన మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారికంగా ప్రకటించింది. మొత్తం ప్రపంచ జనాభాలో 25 శాతం మందిని స్వల్పస్థాయి నుంచి తీవ్రమైన మానసిక సమస్యలు వేధిస్తున్నాయని వెల్లడి చేసింది. ముఖ్యంగా మూస చదువు విధానం వల్ల సామాజిక సంబంధాలు పూర్తిగా కొరవడడం, తరగతి గది నుండి బయటి ప్రపంచానికి విద్యార్థి ఆలోచన లేకపోవడం మానసికంగా ఒత్తిడికి గురై ప్రస్తుత ఒత్తిడి చదువును తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు చెప్పవచ్చు. పరీక్షల్లో అత్యంత కీలకమైన పరీక్షగా ఇంటర్మీడియేట్ వ్యవస్థను తయారు చేసిన కార్పొరేట్ శక్తులు ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటి పేరుతో కోట్లాది రూపాయలు అమాయక ప్రజల నుండి గుంజే విధంగా ఒక అద్భుత కల్పన సృష్టించి విద్యార్థులపై శక్తికి మించి ఒత్తిడి పెంచడం జరుగుతుంది. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించకపోయినా వారిని సమాజం పనికిరాని వారిగా పరిగణిస్తుంది. ఈ ధోరణి నవ తరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విద్యార్థులపై తరగతి గది బోధన అధికంగా ఉండడం, అసలు బయటి ప్రపంచం అంటే ఏంటో తెలియకుండా నూతన బోధన వ్యవస్థను తయారు చేసిన కార్పొరేట్ శక్తులు అద్భుత కల్పన కల్పించి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. నూతన జాతీయ విద్యావిధానంలో 40 శాతం తరగతి బోధన, 60 శాతం సామాజిక అంశాలపై బోధన విధానం ఉండే విధంగా ఉండాలని ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు కార్పొరేట్ శక్తులు పాటించకపోవడం వల్ల నిరంతరం జరుగుతున్న తంతుగా చెప్పవచ్చు. ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని మేధావులు అంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యార్థుల్లో 55 శాతం 18 యేళ్లలోపువారే. ట్యూషన్లు, సమాధానాలు బట్టి కొట్టడం, ర్యాంకులు, పరీక్షలు, మనదేశంలో పాఠశాల విద్య చాలామటుకు వీటి చుట్టూ తిరుగుతుంది. ఫలితంగా ఉదయం నుంచి రాత్రి వరకు పిల్లలకు మరో ఆలోచన ఉండడం లేదు. ఇది వారిలో తీవ్ర ఒత్తిడికి దారితీస్తుంది. జాతీయ విద్యా పరిశోధన శిక్షణాసంస్థ ఇటీవల దేశవ్యాప్తంగా 3.8 లక్షల మంది విద్యార్థులపై అధ్యయనం చేయగా అందులో పాల్గొన్న సెకండరీ స్కూల్ విద్యార్థుల్లో 55 శాతం తమ మరణాలకు విద్యావిధానమే అని సమాధానం చెప్పారు. మరో 42 శాతం మంది విద్యార్థులు భవిష్యత్తు పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శారీరకంగా మానసికంగా అలసిపోతూ వారానికి కనీసం రెండు మూడు సార్లు ఒంటరిగా ఏడుస్తూ కాలం గడుపుతున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో యువత తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు పలు సంస్థలు జరిపిన సర్వేల ద్వారా వెల్లడవుతుంది. ముఖ్యంగా అభద్రతా భావం గల వ్యవస్థలో నేటి యువతరం నిలదొక్కుకోవడం సులభతరం కావడం లేదు. ఏదిఏమైనా కేంద్రం ఇటీవల జాతీయ వ్యూహాన్ని ప్రకటించింది. మానసిక ఆరోగ్య సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకోవాలని సూచించింది. ఆ మేరకు విద్యాసంస్థల్లో తగిన చర్యలు తీసుకోవాలి. ఒంటరితనం, భయం వంటి మానసిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులను గుర్తించి వారికి ధైర్యం చెప్పే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. చదువుపై ఒత్తిడి లేకుండా ఉండే వాతావరణంలో విద్యార్థులు చదువుకునే విధంగా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రం పేర్కొంది. కాబట్టి ఇప్పటికైనా విద్యార్థుల శక్తి సామర్థ్యాలను తెలుసుకోకుండా అనవసరపు ఆర్భాటాల చదువులలో బంధించకుండా సామాజిక అవగాహన పెంపొందించే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. అన్ని కార్పొరేట్ సంస్థలు కూడా ఇదే విద్యావిధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ●

# ప్రజల్లో ఆదరణ పెరుగుతున్న చిరుధాన్యాలు

**యేచన్ చంద్రశేఖర్**

కొవిడ్-19 సృష్టించిన అలజడితో ఈ మధ్యకాలంలో ఎవరి నోట విన్నా మిల్లెట్స్ మాట వినబడుతోంది. మిల్లెట్స్ ఆరోగ్యానికి మేలు చేకూర్చడంతోపాటు రోగనిరోధకశక్తిని కూడా పెంపొందిస్తాయని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. ఆంగ్ల పదాలు తెలుగులో అంతర్భాగంగా మారుతున్న ఈ రోజుల్లో మిల్లెట్స్‌ను తెలుగులో 'సిరి ధాన్యాలు' లేదా 'చిరు ధాన్యాలు' లేదా 'తృణధాన్యాలు' అంటారన్న విషయం మనలో కొంత మందికి తెలియకపోవచ్చు. కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు, వారిగులు, అరికెలు, సామలు లాంటి తృణధాన్యాలను ఈ మధ్య కాలంలో చాలా మంది వివిధరూపాల్లో ఆహారంగా తీసుకుంటున్నారు. మార్చి 2021లో జరిగిన ఐక్యరాజ్యసమితి 75వ సర్వసభ్య సమావేశంలో భారతదేశం చేసిన ప్రతిపాదనను 72 సభ్య దేశాలు సమర్థించగా ఐక్యరాజ్యసమితి తన ఆమోదాన్ని తెలిపి 2023ను 'అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం'గా ప్రకటించింది. అంతకన్నా ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన విషయమేమిటంటే మధ్యప్రదేశ్ రాష్ట్రం దిండోరి జిల్లాలోని సిల్పాడి అనే మారుమూల గ్రామానికి చెందిన లహరిబాయి అనే 27 సంవత్సరాల బైగా గిరిజన తెగకు చెందిన మహిళ దశాబ్దకాలం పాటు ఎంతో శ్రమించి 'బీజ్ బ్యాంక్' (విత్తనాల బ్యాంకు)ను స్థాపించి 150 రకాల అరుదైన తృణధాన్యాల విత్తనాలను భద్రపరిచినందుకు అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరం బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయింది. తృణధాన్యాలు మాంసకృతులు, ఫైబర్, విటమిన్లతో సమృద్ధిగా ఉండే పోషకాహారం. ఇవి హృదయ ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు మధుమేహం నిరోధానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. మేలురకం విత్తనాలను పొదుపు చేయడం లేదా భద్రపరిచే సంప్రదాయం భారతదేశంలో అనాది కాలం నుండి సాంస్కృతిక వారసత్వంలో భాగంగా కొనసాగుతుంది. ఇది భారతీయ రైతుల ప్రాచీన జీవన విధానం. విత్తనాలను క్రమమైన పద్ధతిలో సంరక్షించడం జన్యువైవిధ్యాన్ని కాపాడడంతో సమానం. జన్యుపరంగా మార్పు చెందిన వంగడాల విత్త నాలు అభివృద్ధి చెందక ముందు రైతులు ప్రతి సంవత్సరం పొదు పుగా విత్తనాలను వ్యవసాయానికి ఉపయోగించేవారు. ఈ విధంగా విత్తనాలను పొదుపుగా వాడడం, భద్రపరచడంలో భారతీయ మహిళలు ముఖ్యమైన పాత్ర పోషించేవారు. విత్తన పొదుపు, మిశ్రమ వ్యవసాయం, సహజ వ్యవసాయం లాంటి విషయాలలో మహిళలు మంచి అవగాహన కలిగి ఉంటారని చెప్పడానికి లహరిబాయి జీవితమే చక్కని ఉదాహరణ. తృణ ధాన్యాలలో ప్రోటీన్, ఫైబర్, ఖనిజాలు, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉండడంతోపాటు ఇవి తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. న్యూట్రీ తృణధాన్యాలను వర్షాభావ పరిస్థితు



లలో (200-600మిమీ) శుష్క, పాక్షిక శుష్క ప్రాంతాలలో కూడా సాగు చేయవచ్చు. అధిక పోషక విలువలు కలిగి కరవును, వాతావరణ మార్పులను సైతం తట్టుకోగలగడం వీటి ప్రత్యేకత. అంతేకాకుండా వీటి వినియోగం పోషకాహార మెరుగుదలకు, ఆహార భద్రత, రైతుల సంక్షేమానికి ఎంతో దోహదం చేస్తాయి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఉత్తరాఖండ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, హర్యానాతో సహా దేశంలోని దాదాపు 21 రాష్ట్రాల్లో తృణ ధాన్యాలను సాగు చేస్తున్నారు. భారతదేశం అత్యధికంగా జొన్నలు, రాగి, బాజ్రా, కుట్టు, రామదానా, కంగ్నీ, కుట్కీ, కోడో, చీనా, సామలు లాంటి అనేక రకాల తృణధాన్యాలను పండించడంలో ప్రపంచంలోనే మొదటిస్థానంతోపాటు తృణధాన్యాల ఎగుమతులలో రెండవస్థానాన్ని ఆక్రమించింది. దేశాన్ని తృణధాన్యాల సాగు, పరిశోధనలకు ప్రపంచ కేంద్రంగా మార్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ యేడాది కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడుతున్నప్పుడు తన ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ తృణధాన్యాలను 'శ్రీ అన్న్' అని పేర్కొనడం తృణధాన్యాల ప్రాముఖ్యతను తెలియచేస్తోంది. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ అధ్యయనాలు, పరిశోధనలు, సాంకేతిక సహకారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడానికి హైదరాబాద్‌లోని 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్' సమర్థవంతమైన కేంద్రంగా సహకారాన్నందిస్తుందని పేర్కొంది. 'జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా' జరుపుకుని తృణధాన్యాల పరిశోధన, అభివృద్ధిపై విస్తృతంగా కృషి చేస్తున్న ప్రభుత్వం న్యూట్రి సిరియల్స్‌కు ప్రాచుర్యం కల్పిస్తోంది. దేశంలో మూడు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'లను స్థాపించింది. తృణధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించే వంటకాలు,విలువ ఆధారిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో స్టార్టప్‌లు, వ్యవస్థాపకులకు మద్దతు ఇస్తుంది. 9 ఫిబ్రవరి 2023న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేకించి భారతదేశం ప్రతిపాదనతో 'అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరం' జరుపుకుంటున్న ఈ సంవత్సరం మధ్యప్రదేశ్‌లోని దిండోరిలోని గిరిజన తెగకు చెందిన లహరిబాయి చేస్తున్న కృషి చాలా మందికి ప్రేరణనిస్తుందని విశేషంగా కొనియాడుతూ ఆమె చొరవ ప్రపంచవ్యాప్తంగా ఈ దిశగా జరుగుతున్న ప్రయత్నాలను మరొక అడుగు ముందుకు తీసుకువెళ్తుందని అభివర్ణించడం గమనార్హం. అత్యంత పోషక విలువలు గల తృణధాన్యాల సాగుకు అతి తక్కువనీరు అవసరం కావడంతోపాటు ఇవి అధిక ఉష్ణోగ్రతలను, కరవును కూడా తట్టుకోగలవు. వేలాది సంవత్సరాలుగా మధ్య,తూర్పు ఆఫ్రికా,ఆసియా ఖండంలో తృణధాన్యాలు ప్రధాన పోషకాహారంగా కొనసాగినప్పటికీ, కాలానుగుణంగా మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులాంటి కారణాల వలన అనేక దేశాలలో వాటి సాగు తగ్గుతోందని గుర్తించిన ఐక్యరాజ్యసమితి భారతదేశం చేసిన ప్రతిపాదనను 72 సభ్య దేశాలు సమర్థించడంతో మార్చి 2021లో జరిగిన 75వ సర్వసభ్యసమావేశంలో తన ఆమోదాన్ని తెలిపి 2023ను అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది. ●

## న్యాయం దక్కని వినియోగదార్లు

**గుంటూరు కల్చరల్, మార్చి 16, ప్రభాతవార్త :** అడ్డగోలు ప్రకటనలు,అనైతిక వ్యాపార దోరణుల బారినపడి బాధితులయ్యేవారికి రక్షణ లేకుండా పోతుందని,చట్టస్ఫూర్తిని ప్రభుత్వం నీరుకార్చాడమే ఇందుకు కారణమని అవగాహన సంస్థ రెండురోజుల పాటు నిర్వహించిన వినియోగదార్ల చైతన్య కార్య క్రమాల ముగింపులోపాల్గొన్న వినియోగదారుల సంఘ నాయకులు విమర్శించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో న్యాయం దక్కని వినియోగదార్లు అంశంపై చర్చ జరిగింది.చర్చలో వినియోగదార్ల చైతన్య సంఘం అధ్యక్షులు కె.సాంబయ్య మాటా ్లడుతూ బాధితులకు 90-150రోజుల్లో స్వాంతన ప్రసాదించడమే లక్ష్యంగా 1986లో రూపుదాల్చిన వినియోగదార్ల రక్షణ చట్టం,నూతన నిబంధనావళితో అమలు చేస్తున్న 2022చట్టాలవల్ల వినియోగ దారులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదన్నారు.వినియోగహక్కు పత్రికా సంపాదకులు డి.వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సివిల్ కోర్టులకు ప్రత్యామ్నాయంగా శీఘ్రంగా న్యాయం చేయటమే లక్ష్యంగా అవతరించిన కన్జ్యూమర్ కోర్టుల్లో రెండు దశాబ్దాలకు పైబడి వేలకు వేలు పెండింగ్‌లో ఉండటం దారుణమన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు,వినియోగదార్ల హక్కులపై మాట్లాడారు.

అమరావతి వార్త



## కేంద్రీయ విద్యాలయ పనుల తనిఖీ

**నాదెండ్ల,మార్చి16,ప్రభాతవార్త:** మండలంలోని ఇర్లపాడుతో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని పల్నాడుజిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. కాంపౌండ్‌వాల్



**ఇర్లపాడు గ్రామంలో కేంద్రీయ విద్యాలయ పనులను తనిఖీచేస్తున్న జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్**

మరియు అప్రోచ్‌రోడ్లు ఎర్పాటుకు సంబందించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మ్యాప్‌లను పరిశీలించి సమస్యల పరిష్కారానికి అవసరమైన దస్త్రాలను సిద్ధం చేయాలని సంబందిత మండల రెవెన్యూ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎవి రమణ, ఎంపిడిఓ షేక్ జాకీర్‌హుస్సేన్, వైసిపి నాయకుడు గు ర్రం ఉపేంద్ర, నాదెండ్ల మండల ఆర్‌ఐ, విఆర్‌ఓలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర

వెల్దుర్తి, మార్చి 16 ప్రభాతవార్తః మండలంలోని శిరిగిరిపాడులో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ లోతేటి



**విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్**

శివశంకర్ పల్లెనిద్ర చేశారు. గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో ప్రసాద్, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

### ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు

## ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలి

**బాపట్ల.మార్చి16,ప్రభాతవార్త :**

జిల్లాలోని ప్రవేటు పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగుతుల విద్యార్థులకు విద్యాహాక్కు చట్టం ప్రకారం ఉచిత విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ప్రవేటు పాఠశాలల్లో విద్యా హాక్కు చట్టాన్ని అమలు చేయడానికి తీసుకోవల్సి న చర్యల పై పాఠశాలల యాజమాన్యాలతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రవేటు పాఠశాలల్లో విద్యాహాక్కు



**సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

చట్టం కింద 25 శాతం ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసిమరియు మైనార్టీల పిల్లలకు పాఠశాలల్లో అడ్మిషన్లు ఇవ్వాలన్నారు.ప్రవేటు పాఠశాల్లో పిల్లలకు విద్యతో పాటు నైతికవిలువలు నేర్పించాలన్నారు. ప్రవేటు పాఠశాలలు ఈ రోజు సాయి ంత్రం లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అదేశాలు ఇచ్చామన్నాఉ. పాఠశాల్లో విద్యాహాక్కు చట్టాన్ని తేలియజేసే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా పాఠవాల ప్రాంగణంలో హెల్ప్ డెస్ k సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ చేపట్టాలన్నారు. పిల్లలకు చిన్న వయస్సు నుండే క్రమశిక్షణ నేర్పాలన్నారు. పిల్లలపై అత్యాచారాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు,జిల్లా విద్యాశాఖా అధికారి రామారావు,బాపట్ల,పర్చూరు డివిజన్‌లకు సంబందించిన ప్రవేటు పాఠశాలల యాజమాన్యం ప్రతినిదులు,తదితరులు పాల్గొన్నారు.

### నేటితో ముగియనున్న

## అకడమిక్ ఎగ్జిబిషన్

లోపలి పేజీలో

- రెండో రోజు 16వేల మంది సందర్శన
- ప్రయోజనాత్మక ప్రదర్శనలకు నాంది

## ఖగోళ విజ్ఞానశాస్త్రానికి ప్రతీకలు పంచాంగాలు

### --నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు

**గుంటూరు కల్చరల్, మార్చి 16, ప్రభాతవార్త :** వేల సంవత్సరాల క్రితమే ఖగోళ విజ్ఞాన పరిశోధనలకు భారతదేశం పుట్టిల్లు అని పంచాంగాల రూపకల్పనలో గ్రహాల కదలికలను బట్టి తిధి,వార,నక్షత్రాలను అంచనా వేయవచ్చని నగరమేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం ది గుంటూరు పట్టణ ఫ్యాన్సీ,స్టేషనరీ అండ్ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీమాన్ శ్రీమత్ తిరుమల గుదిమెళ్ళ యతేంద్ర ప్రణవాచార్య సిద్ధా ంతి వెలువరించిన శ్రీశోభకృత్త నామ సంవత్సర పంచాంగాన్ని సంపత్ నగర్‌లోని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ శతాబ్దాలుగా భారతీ



సాంస్కృతిక జీవనంలో పంచాంగాలు ఖగోళ శాస్త్రంలోని శాస్త్రీయతను,ఖచ్చితమైన ప్రామాణికతలను అందిస్తున్నామని తెలియజేశారు.అసోసియేషన్ అధ్యక్షుడు జుజ్జూరు శేష ప్రభాకరరావు,ప్రధాన కార్యదర్శి రంగా వెంకట రామకృష్ణలు మాట్లాడుతూ ఐదు దశాబ్ధాలుగా తమ అసోసియేషన్ సమాజ హిత కార్యక్రమాలతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే ప్రత్యేకమైన పంచాంగాలు,నూతన సంవత్సర క్యాలెండర్లు అతిధుల చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గర్రె శ్రీరాములు,బచ్చు వెంకటసుబ్బయ్య,గెల్లా రమేష్‌కుమార్,కార్యదర్శులు వేమూరి వెంకట కామేశ్వరరావు,బచ్చు లక్ష్మీశ్రీనివాసరావు,పాదర్తి వెంకటేశ్వర్లు,కోశాధికారి అచ్యుత నిరంజన్,సభ్యులు కాకర్ల హనుమంతరావు,చుండూరు దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో రైతు సదస్సు

గుంటూరు విద్య, మార్చి 16, ప్రభాతవార్త : నగరంలోని ఎస్ కన్వెన్షన్‌లో గురువారం రైతు సదస్సు నిర్వహించారు.సదస్సులో రైతుల పంట ఉత్పత్తులకు సంబంధించి వివిధ అంశాలను కంపెనీ ప్రతినిధులు రైతులకు వివరించారు.గోద్రెజ్ వారి గ్రాసియా క్రియాశీల రక్షణ సామర్థ్యం గల గ్రాసియా పురుగు మందు,తామర పురుగు,గొంగళి పురుగు



ప్రభావితమైన నియంత్రణ పురుగు ఆశించే మొదటి ప్రారంభదశలో పిచికారి చేయడం వల్ల మొక్క గొప్ప దిగుబడిస్తుందని సీఈవో రాజువేల్ అన్నారు.నేషనల్ సేల్ ్స జోన్ కిరణ్ మాట్లాడుతూ కాయగూరలపై ఎక్కువ క్రిమి కీటకాలు నివారిస్తుందని గోద్రెజ్ కంపెనీ 150 సంవత్సరాలుగా రైతన్నల అభిమానం పొందుతూ అధిక దిగుబడి ఇస్తుందన్నారు.కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి నాగేశ్వరరావు గుంటూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్ ్స డీలర్స్ కంపెనీ యాజమాన్యం,అధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.కార్యక్రమంలో రైతుకు పంట మేలు చేసేమందు గురించి చేసిన స్కిట్స్ రైతుల్ని ఎంతో ఆకట్టుకుంది.

## ఘనంగా 'అమరజీవి' జయంతి

**సత్యనారాయణపురం (విజయవాడ), మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్థానిక సత్యనారాయణపరంలోని చిత్తరంజన్ గ్రేడ్ 2 శాఖా గ్రంథాలయంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసి, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషిచేసిన మహనీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు 122వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాల యాధికారి పి.సంపత్‌కుమార్‌తదితరులు ప్రసంగించారు. గ్రంథాలయ సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

### : మహమ్మద్ నశీర్

**గుంటూరు, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని గుంటూరు తూరు తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ పిలుపునిచ్చారు.. గురువారం స్థానిక తూరు నియోజవర్గ తెదేపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు ఎపుడు వచ్చినా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలన్నారు.. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నిర్దేశిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అదేవిధంగా పోల్ మేనేజ్‌మెంట్ వ్యవహారాల్లో ప్రావీణ్యతతో చాతుర్యంగా నకిలీ ఓట్లు గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రత్యర్థి పార్టీల ఎత్తులకు పై ఎత్తు అనే విధంగా పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు.. ముఖ్యంగా తెదేపా అధికారంలోకి రావాలని అనా్రఉ.. గుంటూరు తూర్పు



నియోజకవర్గంలో పార్టీ గెలుపులో ప్రతిఒక్కరూ భాగస్వామ్యంకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టాబత్తిని చిట్టిబాబు, దాసరి రాజా మాస్టారు, మద్దిరాల మ్యానీ, సిటీ పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తదితరులు పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు.. పార్టీ అనుబంధ విభాగాల నేతలు జిల్లా నాయకులు, తూర్పు నియోజకవర్గ నాయకులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, మహిళా నేతలు, బిఎల్‌ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాతావరణంలో మార్పులు

### - పంటను రక్షించుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు

**పెదకూరపాడు, మార్చి 16 ప్రభాతవార్త :** వాతావరణంలో వచ్చిన మార్పు వలన వర్షాలు కురుస్తాయనే ఉద్దేశంతో పంటను రక్షించుకునేందుకు మండలంలోని మిర్చి రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కల్లాల్లో తడిసిపోతుందనే ఉద్దేశంతో రైతులు టార్పాలిన్ పట్టలు కప్పి పంటను రక్షించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. మరో వైపు వాతావరణ హెచ్చరికలు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియజేయడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వరుని దేవుని ఉగ్రరూపానికి నోటి కాడికి వచ్చిన పంట నీటి పాలవుతుందేమోనని రైతులు భయాందోళన చెందుతున్నారు.



## పున్నమి ఘాట్ వద్ద బొబ్బరి గ్రౌండ్స్ పరిశీలన

### అభివృద్ధి పనులను వివరించిన మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 16,ప్రభాతవార్త**క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం మున్సి పల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,మేయర్ రాయన భాగ్యలక్ష్మిలతో కలిసి 40వ డివిజన్ పరిధి లోని పున్నమి ఘాట్ వద్ద ఉన్న బొబ్బరి



**అభివద్ధి కార్యక్రమాలను వివరిస్తున్న కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

గ్రౌండ్స్‌ను పర్యటించారు. ఆ గ్రౌండ్‌లో జరుగుతున్న అభివృధజ్ఞ కార్యక్రమాలను వారికి వివరించారు. ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్లు యర్రెడ్ల ఆంజనేయరెడ్డి,సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ శిరన్ రాయ్,ఎఇలు ఏఎస్‌ఎన్ ప్రసాద్,నారాయణమూర్తి,పోలీసు సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విఎంసి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పోస్ట్ కోసం దరఖాస్తులు

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 16,ప్రభాతవార్త**

నగరపాలక సంస్థ ద్వారా అమలు చేయబడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లను కో-ఆర్డినేషన్ చేసుకుంటూ మీడియా ద్వారా చేరవేయడానికి గాను కాంట్రాక్టు పద్ధతిపై పబ్లిక్ రిలేషన్ ఆఫీసరుగా పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుచున్నట్లు ఆదనపు కమీషనర్ జనరల్ యం.శ్యామల గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవ వేతనం క్రింద రూ.40వేలు,ఆరు నెలల కాంట్రాక్టు పరిమితిపై నియమిస్తామని తెలిపారు. అనంతరం వారి ప్రతిభ ఆధారంగా కాంట్రాక్టు కాలపరిమితిని పొడిగిస్తామని ఆమె వెల్లడించారు. ధరఖాస్తుదారులు జర్నలిజం డిప్లొమా కలిగి ఉండాలని, ఒక లక్ష అంత కంటే ఎక్కువ సర్క్యులేషన కలిగిన దినపత్రికల (ప్రింట్ మీడియా)లో మూడు సంవత్సరాలు పనిచేసిన అనుభవం కల్గి ఉండాలని,టివి ఛానల్స్(ఎలక్ట్రానిక్ మీడియా) నందు ఒక సంవత్సరం పనిచేసిన అనుభవం కల్గి ఉండాలని, అభ్యర్థి వయస్సు 25 నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పైన తెలిపిన అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల నకళ్ళను,బయోడేటాతో నగరపాలక సంస ధ కార్యాలయంలో ఆఫీసు పనివేళల్లో ఈ నెల 27 లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## పూజారులకు, ఇమామ్‌లకు పాస్టర్లకు నివేశ స్థలాలు గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలి

**ఎ కొండూరు, మార్చి 16, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో, మస్జీదిలలో చర్చిల్లో పనిచేస్తూ ఆధ్యాత్మిక సేవలందిస్తున్న పూజారులు, ఇమామ్‌లు, పాస్టర్లకు ప్రభుత్వం నివేశన స్థలాలు మంజూరు చేసి గృహాలు కేటాయించి ఆదుకోవాలని ఆయా మతస్తుల భక్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గత ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వీరికి అరకొర గౌరవ భత్యంతో ధూపదీప నైవేద్యాలు నిర్వహిస్తూ అలాగే నమాజ్‌లు, క్రీస్తు ప్రార్ధనలు నిర్వహిస్తూ చాలీచాలని గౌరవ భత్యాలతో కుటుంబాలను వెళ్లదీస్తూ దీన బతులకులతో కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వివాహాలు చేయడం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇమామ్‌లకు, పాస్టర్లకు ఇచ్చే అరకొర గౌరవ భత్యాలు కూడా ప్రతినెలా సక్రమంగా అందడం లేదని అందువల్ల ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా వీరికి నివేశన స్థలాలు, గృహాలు నిర్మించి ఆదుకోవాలని ఎ కొండూరు, కంభంపాడు, చీమలపాడు, రేపూడి, మాధవరం, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం, కోడూరు, వల్లంపట్ల, ఎ కొండూరు క్రాస్ రోడ్డు ప్రాంత ప్రజలు, భక్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ రెవెన్యూ పోరంబోకు భూముల్లో అక్రమ కట్టడాలు

### గ్రామ పంచాయతీ తీర్మానం లేని వైనం

**ఎ కొండూరు, మార్చి 16, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు రెవెన్యూ సర్వే నెంబర్ 2, 1074 నెంబర్ల భూముల్లో బడా భూస్వాములు మండలంలోని కృష్ణారావుపాలెం గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా అక్రమంగా గెస్ట్‌హౌస్‌లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టి గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా అక్రమంగా గెస్ట్‌హౌస్‌లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టి గ్రామ పంచాయతీ ఆదాయానికి ఆ భూస్వాములు గండికొట్టడం పట్ల ప్రజలు తీవ్రంగా ఆక్షేపించారు. ఈ నెంబర్లతో పాటు మరికొంత రెవెన్యూ పోరంబోకు భూములను అక్రమంగా ఆక్రమించుకొని పోరంబోకు భూముల్లో లే అవుట్లు



వేయకుండానే మామిడి, ఇంకా ఇతర తోటలను సాగు చేస్తూ ప్రభుత్వ రెవెన్యూ అధికారులను తప్పుదారి పట్టించి రెవెన్యూ పోరంబోకు భూములను అక్రమంగా స్వాధీనం చేసుకొని సాగుచేసుకోవడం పట్ల భూస్వాముల దగాకోరు నిర్ణయాలను దళిత గిరిజనులు విమర్శించారు. ఈ కృష్ణారావుపాలెం గ్రామంలోని ఈ రెవెన్యూ పోరంబోకు భూములను భూస్వాముల నుండి రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఈ మిగులు భూములను ఈ పంచాయతీ పరిధిలోని దీప్లానగరం తండా, మాన్‌సింగ్ తండా, కేశా, గ్యామా నూతన ఎస్టీ పంచాయతీ పరిధిలో కిడ్నీ మహమ్మారి వ్యాధితో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆ రెవెన్యూ పోరంబోకు భూములను పంపిణీ చేసి వారికి జీవనోపాధి కల్పించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వైసిపికి చెందిన దళిత, గిరిజన నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉద్యోగుల సమస్యలపై చర్చించే సమావేశాలకు మా సంఘాన్ని ఆహ్వానించాలి

### -వినుకొండ రాజారావు

**గుంటూరు విద్య, మార్చి 16, ప్రభాతవార్త :**

ఉద్యోగుల సమస్యలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు,విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణని విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసిన ఆంధ్రప్రదేశ్



ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ బృందం.రాష్ట్రంలో ఉద్యోగులు సమస్యలపై జరుగు చర్ ్చలో మా సంఘాన్ని ఆహ్వానించాలని,వినతిపత్రం అందజేసినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు తెలిపారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత పూర్తిస్థాయిలో ఆఫీస్ సబార్డినేట్ నుండి ఆఫీసర్ వరకు సభ్యత ్వం ఉన్న ఏకైక సంఘం మా సంఘం అని,గతంలో పిఆర్సీ అంశంలో కూడా మా సంఘం ఉద్యోగుల పక్షం వహించి మన్ననలు పొందామని,ఉద్యోగుల సమస్యలపై ఇప్పుడు జరుగు సమావేశాల్లో మా సంఘాన్ని ఆహ్వానించాలని కోరినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ నాయకులు ఎన్‌వికె ప్రసాద్,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కోటా రవి,జిల్లా ఉపాధ్యాక్షులు ధరావత్ లచ్చిరాం,తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు సేవా నిరతి అందరికి ఆదర్శం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** తెలుగు వారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం ఉండటం ద్వారానే వారి ఉనికి వెలుగులోకి వస్తుందనే నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి ఆమరణ నిరాహార దీక్ష బలిదానంతో తెలుగు బాషా సంయుక్త రాష్ట్రాన్ని తీసుకువచ్చిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవానిరతి అందరికి ఆదర్శమనిఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు 123వ జయంతిని పురస్కరించు కుని పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహాని కి పూలదండలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘీయులు ఏర్పాటు చేసిన వస్త్రదాన శిబిరంలో వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ విలువలకు కట్టుబడి నాటి రాజకీయాల్లో తనదైన విధానంతో తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం పరిశ్రమించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రుల అందరికి ఆదర్శప్రాయులని అన్నారు. ఆయన ఆలోచనా విధానం నేటితరానికి ఆదర్శమన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ మద్రాసులో జన్మించిన పొట్టి శ్రీరాములు తెలుగువాడిగా తెలుగు ప్రజలందరికి గుర్తింపు తీసుకురావడంలో ఎంచుకున్న మార్గం ద్వారానే బాషా సంయుక్త రాష్ట్రం ఏర్పడిందని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడంలో తమ వంతుగా కృషి చేస్తామన్నారు. నాటి రాజకీయాల్లో మహాత్మగాంధీ విధానాలతో స్పూర్తినొందిన పొట్టి శ్రీరాములు సబర్మతి ఆశ్రమంలో గాంధీజీతో శిష్యరికం చేశారని, నాటి సమయంలో మహాత్మగాంధీచే కొనియాడబడిన పొట్టి శ్రీరాములు అనంతరం తన రాజకీయ ప్రస్థానంలో సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ దళితులకు ఆలయాల్లో ప్రవేశం కల్పించాలనే విధానాన్ని కూడా సమర్థిస్తూ దీక్ష చేశారని అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధుప్రతాప్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుల ఒక్కరి వాడే కాదని సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ ఆదర్శప్రాయమైన జీవనాన్ని గడిపిన మహానీయుల కోవలో పొట్టి శ్రీరాములు అందరి వాడని ఆయన తెలుగు రాష్ట్రం కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘీయులు దేసు శ్రీనివాసరావు, మద్దాలి శేషాచలం, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, ఉప్పల వరదరాజులు, గడవర్తి సాయిహరేరామ్, కొల్లా గురునాధ గుప్తా, చుండూరు శివప్రసాద్, చుండూరు సాయి, కొత్తా రామారావు, కొండవీటి లక్ష్మీపద్మావతి తదితర ఆర్యవైశ్య సంఘీయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో అమరజీవికి ఘన నివాళి

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చిన నేపధ్యంలో పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పొట్టి శ్రీరాములు 123వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పొట్టి శ్రీరాములు చిత్రపటం



చెంత పువ్వులుంచి ఘనంగా నివాళి అర్పించారు. తెలుగువారికి శ్రీరాములు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ ఖాలేదా నసీమ్, కమీషనర్ ఎం.జస్వంతరావు తదితర సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటం చెంత పువ్వులుంచి ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పించారు.

# ఆమరణ నిరాదీక్ష చేసి అసువులు బాసినా ఆయన అమరజీవే

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** బలమైన ఆశయంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు తెలుగు వారి హృదయాల్లో చెరగని స్థానాన్ని ఏర్పర్చుకుని అమరజీవిగా నిలిచిపోయారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి తెనాలి శాఖ ఆధ్వర్యంలో స్థానిక మారీసుపేటలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద 123వ జయంతి కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పట్టణ వైశ్య ప్రముఖులు కొల్లా ధర్మకుమార్, పెండ్యాల వెంకట్రావు,



సాధుప్రతాప్, ఎం.వెంకట సుబ్బారావులు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. 58రోజుల ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా ఏర్పడిన తెలుగు రాష్ట్రం నాటి నాయకుల విశాల దృక్పదానికి నిదర్శనంగా నిలిచిందని మారిన పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రం రెండు ముక్కలు కావడం బాధాకరమైనా, నాటి శ్రీరాములు త్యాగ నిరతి తెలుగువారందరూ అలవర్చుకుని సమాజం పట్ల బాధ్యతగా మెలగాల్సిన అవసరం ఉందని వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సమితి కార్యదర్శి తాడిపర్తి మురళి, పొన్నూరు శివరామకృష్ణ, దేవతి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు సాయి, కోశాధికారి ఆలపాటి శివ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి వికాసానికి ఆనందం ఆరోగ్యం రెండూ అవసరం


**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** వ్యక్తి వికాసానికి ఆనందం, ఆరోగ్యం రెండూ అవసరం అనే నినాదాన్ని విధానంగా మార్చుకుని హ్యాపీ హాస్పటల్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలకు తగు ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళుతున్నామని హ్యాపీ హాస్పటల్ వైద్య నిపుణురాలు డాక్టర్ ఉప్పల పవని ప్రియాంక అన్నారు. గత నవంబర్ నుండి ఓ



కార్యచరణగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న నేపధ్యంలో గురువారం ఐతానగర్‌లోని నన్నపనేని సీతారామయ్య, సరస్వతమ్మ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానుద్దేశించి డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ శారీరక వ్యాయామం కొరవడుతున్న నేపధ్యంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, సమాజం పట్ల బాధ్యతగా తమ వంతుగా వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నామని అన్నారు. మానసిక ఆనందం, శారీరక దృఢత్వం సమృద్ధిగా ఉన్నపుడే విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్‌తేజ చెవి, ముక్కు, గొంతు సమస్యలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. తమ పాఠశాలల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సేవలు నిర్వహించిన నిర్వాహకులకు స్కూల్ హెచ్‌ఎం రాజ్‌కిషోర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, రెడ్‌క్రాస్ ప్రధాన కార్యదర్శి యు.భానుమతి, సభ్యులు శ్రీమన్నారాయణ, హాస్పటల్ పి.ఆర్.ఓ.ఎస్.సురేంద్ర, జూనియర్ డాక్టర్ పావని, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కళాకారుడు రాజారావుకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పెమ్మసాని ధియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన మాతృదేవత చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. ఈ క్రమంలో శత జయంతి సత్కారాల పండుగలో ప్రముఖ సాంఘీక నాటక కళాకారుడు మందపాటి



రాజారావును ఎన్టీఆర్ పురస్కారంతో ధియేటర్ కమిటీ, టిడిపి నాయకులు సత్కరించారు. ఈ సత్కార కార్యక్రమంలో కనగాల శ్రీనివాసరావు, ఉలసి చంద్రశేఖర్, పసుపులేటి హర్ష, వేజండ్ల కనకాంభ్రం, పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, కొండమూడి రమేష్, ఎన్టీఆర్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ఆంధ్ర రాష్ట్రం కోసం అసువుల బాసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు

**బాపట్ల. మార్చి16, ప్రభాతవార్త :** యువత మహానీయుల జీవితాలను అదర్శంగా తీసుకుని పట్టు విడవకుండా లక్ష్యాను సాధించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ



మాట్లాడుతూ అంధ్రరా ష్ట్ర ఏర్పాటు కోసం అమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన వమానీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు అదర్శప్రాయుడన్నారు. అప్పటిలో మాద్రాసు రాష్ట్రంలో ఉన్న తెలుగు మాట్లాడే వారందరికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే లక్ష్యంతో అమరణనిరాహార దీక్ష చేపట్టి ప్రత్యేక తెలుగు రాష్ట్రం సాధించారన్నారు. ఉమ్మడి ఆ ంధ్రరాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. అటువంటి మహనుబావుల త్యాగఫలితమే నేడుమనం అనుభవిస్తున్న రాష్ట్రం అన్నారు. ఈ కార్య క్రమంలో అడినల్ ఎస్పీ పి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**రేపల్లె, మార్చి15, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో స్వర్గియ గౌరిదేవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అంధ్రరాష్ట్రం కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించిన మహోన్నతుడు శ్రీరాములు అన్నారు.



ఈ సందర్బంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.విజయసారధి, వైస్‌చైర్మన్ గుప్త , చైర్‌పర్సన్ కట్టమంగ సుబ్బారావు, పాల్గొన్నారు.

**తెదేపా కార్యాలయంలో:**

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు తెలుగు జాతి కోసం అనాడు అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు అమరణ నిరాహారదీక్ష చేసి తెలుగు జాతీ గర్వపడే అంధ్ర రాష్ట్రాన్ని అందించారని టిడిపి నాయకులు బాపట్ల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. అంతేకాక భాష ప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిన మహోన్నతుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 123 జయంతి పురస్కరించుకుని రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అ మహానీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు పోన్నూరు గౌరి రామకుమారి, రూరల్ అధ్యక్షులు గోగినేని రామారావు, నాయకులు జివి. నాగేశ్వరరావు, అన ్నం వెంకటేశ్వరరావు, తడికమళ్ళ బాలు, షేక్ భాషా, పంతాని సాయికుమార్, వెనిగళ్ళ సుబ్రమణ ్యం, తాడిపర్తి మల్లిఖార్జునరావు, తంగెళ్ళమూడి సాయిబాబు, పరూ చ్రి విజయ్ కుమార్, అలూరి అజయ్, రాధాబత్తుని శ్రీనివాసరావు, దాసరి అమరనాద్, నీలా కోటేశ్వరరావు, కొడవీటి అగస్త్య, రావి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**కొల్లిపర, మార్చి 16 ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతోనే రాష్ట్రం ఏర్పాటు జరిగిందని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర భంగా ఎంపిపి పద్మావతి, తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగఫలితమే



ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంతో పాటు భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాడ్డాయని, శ్రీరాములు తెలుగు రాష్ట్రాల గుండెల్లో చిరస్మరణీయులని అన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి పెట్టారు. ఇదే తరహాలో కొల్లిపర వాసవి క్లబ్ కమిటీ సభ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరిచిపోలేనిదన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటి తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, పరిపాలనాధికారి చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షురాలు చుండూరు సావిత్రి, కార్యదర్శి మునగాల లలిత పద్మావతి, సుభద్రాదేవి, నాగలక్ష్మీ, చుండూరు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన ఝాన్సికి వైద్యం అందిస్తున్న వైద్యాధికారులు

**కొల్లివర, మార్చి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జెముడుబాడులో గురువారం ఉపాధిహామీ పనికోసం వెళ్ళి ఝాన్సి పాముకాటుకు గురైంది. దీంతో ఝాన్సిని చికిత్స నిమిత్తం వెంటనే పీల్డ్ అసిస్టెంట్ కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిడిఓ శ్రీనివాసులు, మాజీ



ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, ఉపాధిహామీ అధికారులు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి వైద్యాధికారులను ఝాన్సి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఝాన్సి పరిస్థితి బాగానే ఉందని ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏమి లేదని వైద్యాధికారులు తెలిపారు.

# మొక్కజొన్నలో తెగుళ్ళను నివారించండి

**కొల్లివర, మార్చి 16 ప్రభాతవార్త:** మొక్కజొన్నలో పచ్చపురుగు, లద్దె, కత్తెర పురుగు కనిపిస్తుందని వెంటనే చర్యలు చేపట్టాలని డిడిఏ రామాంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగిలో వ్యవసాయాధికారులు వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మొక్కజొన్న, జొన్న పంటలపై



తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ మొక్కజొన్నలో వచ్చిన పచ్చపురుగు, లద్దె, కత్తెర పురుగు తెగుళ్ళ నివారణకు ఇమమెక్టిన్ బెంజొయేట్ లీటరు నీటికి ఒక గ్రాము చొప్పున పిచికారీ చేయాలన్నారు. నూతన యాజమాన్య పద్దతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకట్రావు, ప్రవీణ, సచివాలయ సిబ్బంది గోపిరెడ్డి, మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

**-ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి**

**మంగళగిరి, మార్చి 16, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు ద్వారా తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తీసుకొచ్చేందుకు తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించిన పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఆప్కో చైర్మన్, వైసీపి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని పురస్కరించుకొని మంగళగిరి మెయిన్‌బజార్ లోని శ్రీరాములు విగ్రహానికి, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృషా ్ణరెడ్డి కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆప్కో చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర



సాధనకోసం 56రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టిశ్రీరాములు, శాంతి, సత్యం, అహింసా, హరిజనోద్దరణ అనే అశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహానీయుడని కొనియాడారు. శ్రీరాములు త్యాగాన్ని గుర్తించిన దివంగత సీఎం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి శ్రీరాములు జన్మించిన నెల్లూరు జిల్లాకు పొటి ్ట శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేశారని గుర్తుచేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత గత టిడిపి ప్రభుత్వం నవంబర్ 1న కాదని జూన్ 2న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జరిపితే..సీఎం జగనో ్మహనరెడ్డి అధికారంలోనికి వచ్చాక నవంబర్ 1న తిరిగి ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవంగా నిర్ణయించి తగిన విధంగా గౌరవించారని తెలిపారు. శ్రీరాములు పోరాటసూ ్ఫర్తితో రాష్ట్ర సర ్వతోముఖాభివృద్ధికి సీఎం జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం చిత్తశుద్దితో కృషిచేస్తు ్ఞందని చైర్మన్ చిరంజీవి స్పష్టంచేశారు. కార్యక్రమంలో వైసీపీ పార్టీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, నేతలు సంకా బాలాజీగుపా ్త, ఎండి ఫిరోజ్, శివరామిరెడ్డి, ప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం

**తాడేపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని కా ంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి



నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు గోలి సాంబశివరావు, కృష్ణ చౌదరి. దేశబోయిన శ్రీనివాసరావు, గుడిపాటి అర్జునరావు న్యాయవాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అవాంతరాలు అధిగమిస్తూ సంక్షేమాన్ని పెద్ద పీఠ వేస్తున్న వైకాపా

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** ప్రకృతి వైపరీత్యాలతో పాటుగా అనేక అవాంతరాలను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పధకాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పెద్ద పీఠ వేశారని, తద్వారా ఎంతో మంది సంక్షేమ పధకాల ద్వారా తమ అవసరాలు తీర్చుకోగలుగు తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 4వ వార్డు పరిధిలో బుర్రిపాలెం పెట్రోల్ బంక్ వద్ద నుండి గురువారం సాయంత్రం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పార్టీ నాయకులతో, అధికారులతో ఇంటింటికి



వెళ్ళి ప్రభుత్వ పధకాలు అందుతున్న తీరుపై ఆరాతీశారు. ప్రతి గడపలోను ఎమ్మెల్యే శివకుమార్‌కు ప్రజల నుండి సానుకూల స్పందన లభించింది. గత మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పధకాలు అందించే తీరును ఎమ్మెల్యే శివకుమార్ ప్రజలకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, వార్డు సమన్వయ కర్త షేక్ నాగూర్‌బాబు, వార్డు సచివాలయ సిబ్బంది తదితర వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# కొల్లిపర శ్రీనివాస్ ఆకస్మిక మృతి అత్యంత బాధాకరం

**దేవస్థానాల సత్రాల కమిటీ ఛైర్మన్ దేవతి వెంకటేశ్వర్లు**

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** ఆర్యవైశ్య సంఘీయుల్లో కొల్లిపర శ్రీనివాస్ ఉన్నతమైన ఆశయాలతో సమాజంలోని అనేక సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ ఆర్యవైశ్య సంఘీయుల సేవలకు తన వంతు తోడ్పాటును అందించేవారని ఆయన ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని దేవస్థాన సత్రముల కమిటీ ఛైర్మన్ దేవతి వెంకటేశ్వర్లు తమ నివాళి అర్పించారు. గుండెపోటుతో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన కొల్లిపర శ్రీనివాసరావు సంస్మరణ సభ కార్యక్రమాన్ని పట్టణ



వైశ్య విద్యానిధి హాస్టల్ ప్రాంగణంలో పెండేల వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. పలువురు ఆర్యవైశ్యులు శ్రీనివాసరావు చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు. పెదగాదెలవర్రు గ్రామంలో జన్మించిన కొల్లిపర శ్రీనివాసరావు చుండూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగాను, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులుగాను, పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగాను విశేష సేవలు అందించిన క్రమాన్ని వక్తలు తమ ప్రసంగాల్లో గుర్తు చేసుకుంటూ శ్రీనివాసరావుకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంట్ల రామమోహనరావు, కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, ఎల్.ఎస్.ఆర్.ఆంజనేయులు, పెండేల సుబ్బారావు, చుండూరు ఉమామహేశ్వరరావు, చెన్నకేశవరావు, మండూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర శ్రీనివాస్‌కు నివాళి అర్పించిన మాజీ మంత్రి ఆనందబాబు

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న కొల్లిపర శ్రీనివాసరావు ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా



ఆనందబాబు అన్నారు. శ్రీనివాసరావు నివాసంలో గురువారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆనందబాబు పాల్గొని శ్రీనివాసరావు చిత్రంపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వేమూరు, తెనాలి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రానికి రాజధాని లేదని అమరజీవి ఆత్మఘోషిస్తుంది

**తెనాలి, మార్చి 16, ప్రభాత వార్త :**

ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రం అవసరమని గుర్తించి నమ్మిన సిద్దాంతంలో 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన ఫలితంగా ఏర్పడిన తెలుగు రాష్ట్రం నేటి పాలకుల హయాంలో రాజధాని ఇది అని ప్రకటించలేని దుస్థితిలో పాలన కొనసాగుతుందని ఇప్పటికైనా పాలకులు అమరావతిని రాజధానిగా ప్రకటించాలని అదే పొట్టి శ్రీరాములకు అందించే ఘన నివాళి అని తెలుగుదేశం పార్టీ ముస్లిం, మైనార్టీ విభాగం నాయకులు మహ్మద్ ఖుద్దూస్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు చిత్రపటం చెంత పువ్వులుంచి నివాళి అర్పించారు. కార్యక్రమానుద్దేశించి ఖుద్దూస్ మాట్లాడుతూ ఏనాడూ కులమత బేదం చూపకుండా తెలుగు వారి ఐక్యతకు పొట్టి శ్రీరాములు పాటుపడ్డారని అటువంటి వ్యక్తి కలలు గన్న తెలుగు రాష్ట్రం నేటి పాలకుల కుచించుకుపోయిన విధానాల వలన రాష్ట్రానికి రాజధాని ఇది అని ప్రకటించుకోలేని దుస్థితిలో ఉన్నామని ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరచి ప్రజలు ఆమోదించిన అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించాలని ఖుద్దూస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తవ్వా ప్రసాద్, కంచర్ల ఏడుకొండలు, కనక రాంబాబు, కొప్పురావూరి కిషోర్, అప్పల అనీల్‌కుమార్, మద్ది లక్ష్మీనారాయణ, కుదరవల్లి శ్రీనివాసరావు, మల్లవరపు విజయ్, కలెవరం గ్రామ టిడిపి పార్టీ కె.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెరువులో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** పట్టణంలోని పెద్దచెరువులో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి దిశ దశ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ఆర్ధిక సంక్షోభం ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. సంక్షేమ పథకాల ముసుగులో ప్రజలపై అనేక భారాలను ప్రభుత్వం మోపుతుందన్నారు. ఇది ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాతే నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే అధికారపార్టీ నాయకులు అభివృద్ధి గురించి మాత్రం మాట్లాడటం లేదన్నారు. విద్యార్థులకు ట్యాబ్‌లు, వైద్యశాలలకు అంబులెన్స్‌లు కొనుగోళ్ళలో మోసం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రజలు వైకాపా పార్టీకి బుద్ధి చెప్తారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, స్ధానిక నాయకులు పాల్గొన్నారు.



## బడ్జెట్ అంకెల గారడి

**: జి.వి.ఆంజనేయులు**

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందన్నారు. రాష్ట్రంలో ఆర్ధిక ఎమర్జెన్సీ ప్రకటించే విధంగా ఏపి ప్రయాణిస్తుందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి పదిన్నర లక్షల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పేదల సంక్షేమానికి లక్షన్నర కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మిగిలిన ఆదాయం ఏమైందని ప్రశ్నించారు. నాలుగేళ్ళలో తొమ్మిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఆదాయం ఎంతో, ఖర్చు ఎంతో ప్రభుత్వం చెప్పలేకపోతుందన్నారు. ప్రభుత్వం చేసిన అప్పులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో తెలియజేయాలన్నారు. ఉద్యోగులకు, కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం ప్రజలను మాత్రం పన్నుల పేరుతో వేధిస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు.



## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది : ఎస్పీ

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. గురువారం స్ధానిక కార్యాలయంలో ఆయన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాషాప్రయుక్త రాష్ట్రాల ప్రాధాన్యతను ఆయన చాటి చెప్పారన్నారు. సత్యం, అహింస, ఆశయాల కోసం ఆయన కృషి చేశారన్నారు. ఇటువంటి మహోన్నత వ్యక్తుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయసాధనకు కృషి చేయాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు, చిన్నికృష్ణ, సి.ఐ.లు భక్తవత్సలరెడ్డి, అశోక్‌కుమార్, ఎస్.ఐ. బాలనాగిరెడ్డి తదితర పోలీస్ అధికారులు పాల్గొని పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు.



## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఫ్లాష్ మాబ్

**నరసరావుపేట టౌన్, మార్చి 16 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఫ్లాష్ మాబ్‌ను 15వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్, జెఎన్‌టియు కాకినాడ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు, తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, ఫోటోగ్రఫీ డైరెక్టర్ రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 18వతేదీన ఆట పాటలతో జబర్‌దస్త్ టీం సభ్యుల ప్రదర్శనలతో ఉత్సాహంగా వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయని కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్‌లు తెలియజేశారు. విద్యార్థులు ఫ్లాష్ మాబ్‌ను చెక్‌పోస్ట్ సెంటర్, తాలూకా సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్వహించారు.

## జాతీయ సదస్సులో ఏఎంరెడ్డి ఫార్మసీ విద్యార్థినికి బహుమతి

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన జాతీయ సదస్సులో పోస్టర్ ప్రజంటేషన్ పోటీలలో ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు పి.సలోమి, జి.నాగశివ ప్రధమ, తృతీయ బహుమతులు సాధించారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14,15 తేదీలలో విశ్వవిద్యాలయంలో జాతీయ ఫార్మసీ సదస్సు, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు జరిగాయన్నారు. మొదటి బహుమతిని పి.సలోమి సాధించగా, జి.నాగశివ తృతీయ బహుమతిని సాధించారన్నారు. ఈ బహుమతులు కళాశాలకు గర్వకారణమని విద్యార్థులను అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ ఎం.లక్ష్మీసురేఖ, ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవ భూషణ్‌రావు పాల్గొన్నారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో టెక్ ప్రయోగ 2కె23 వేడుకలు

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం టెక్ ప్రయోగ 2కె23 ఫెస్ట్ ఘనంగా జరిగింది. వివిధ కళాశాలల నుండి టెక్నికల్, కల్చరల్ స్పోర్ట్స్ ఈవెంట్స్‌లో నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రా యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు హాజరయ్యారు. ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, కోశాధికారి దండా బ్రహ్మానందం హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అధ్యక్షత వహించారు. రావెల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టెక్నాలజీని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ ముఖ్యఅతిథి జి.ఎస్.ఎన్.రాజు సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ తర్వాత ఇటువంటి ఈవెంట్స్ అరుదుగా జరుగుతున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథి జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణను అభినందించారు. న్యాక్ గుర్తింపును సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టెక్ ప్రయోగ అంటే టెక్నికల్, కల్చరల్ స్పోర్ట్స్ సమ్మేళనమని ఆయన తెలియజేశారు. తన అనుభవాలను ఉదాహరణలతో విద్యార్థులకు జి.ఎస్.ఎన్.రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## సమాజ అభివృద్ధికి విద్యార్థులు కృషి చేయాలి

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** సమాజ అభివృద్ధికి విద్యార్థులు కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. టిడిపి రాష్ట్రంలో ఐటీ విప్లవం తెచ్చిందన్నారు. లక్షల మంది రైతు బిడ్డలు ఐటీ నిపుణులుగా ఉద్యోగాలు సాధించారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన చంద్రబాబు పాలనను తిరిగి తెచ్చుకోవాల్సిన అవసరం మన ందరిపై ఉందని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## పేదల సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ పెద్దపీఠ వేసింది

పేదల సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్ పెద్దపీఠ వేసిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వార్షిక బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ఆర్థికమంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల బడ్జెట్ అన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుకకు రూ.21434 కోట్లు, రైతు భరోసాకు, విద్యాదీవెనకు రూ.2841 కోట్లు, వైఎస్సార్ చేయూతకు రూ.5 వేల కోట్లు, పంటల భీమాకు రూ.372 కోట్లు, సున్నా వడ్డీకి రూ.1600 కోట్లు, నేతన్న నేస్తానికి రూ.200 కోట్లు, బిసిలకు రూ.22,715 కోట్లు, ఇబిసిలకు రూ.6165 కోట్లు, వ్యవసాయశాఖకు రూ.11,589 కోట్లు, నీటి పారుదలకు రూ.11,908 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖకు రూ.15,582 కోట్లు, విద్యాశాఖకు రూ.31,754 కోట్లు, నైపుణ్యాభివృద్ధికి రూ.1116 కోట్లు కేటాయించారని తెలిపారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాలకు సముచిత ప్రాముఖ్యతను ఇచ్చారన్నారు. ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి కృతజ్ఞతలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



## ప్రజలకోసం పనిచేసిన నాయకుడు వరుపుల రాజా

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, మార్చి16, ప్రభాతవార్త:** గోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్‌ఛార్జి వరుపుల రాజా ప్రజలకోసం పనిచేసిన నాయకుడు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, ఉభయగోదావరి జిల్లాల టిడిపి ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం వరుపుల రాజా స్వ గ్రామంలో ఆయన విగ్రహన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ప్రత్తిపాటి నివాళులు అర్పించారు. ఆయన లేనిలోటు టిడిపికి తీరనిది అని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి, యనమల రామకృష్ణుడు, టిడిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



## పట్టణంలోని 28వ వార్డులో మాటామంతి కార్యక్రమం

**చిలకలూరిపేట, మార్చి16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌పాలనలో మద్యం ఏరులై పారుతుందని, మద్యం కారణంగా మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, మహిళలకు రక్షణలేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా అన్నారు. పట్టణంలోని 28వ వార్డులో బుధవారం రా త్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని రాగన్నపాలెంనందు ఇంటింటికి తిరుగుతూ మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళానేతలు మాట్లాడుతూ జగన్‌పాలన అంతానికి మహిళలంతా పిడికిలి బిగించి శపథం చేయాలని కోరారు. జగన్ ప్రజల బాగోగులు గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహిళల పంతం–జగన్‌పాలన అంతం అంటూ నినాదాలు చేశారు. రాబోయే కాలంలో జరగనున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేవరకు ప్రతి మహిళా పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, జిల్లా తెలుగుమహిళ కార్యదరి ్శ షేక్ గౌసియా, పట్టణ మహిళా అధ్యక్షురాలు అద్దంకి వనితాబాయి, కార్యదర్శి రాయిపద్మ మహిళానేతలు శెట్టికేద రాజేశ్వరి, మద్దుమాల మేరి, శీలం నీలిమ, జి కరుణకుమారి, టి కోటేశ్వరమ్మ, వార్డు మహిళలు పాల్గొన్నారు.



## ఆవిర్భావదినోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**చిలకలూరిపేట, మార్చి16, ప్రభాతవార్త:** మచిలీపట్నంలో జరిగిన జనసేన 10వ ఆవిర్భావదినోత్సవ సభకు నియోజకవర్గంనుంచి బారీస్థాయిలో పాల్గొని విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉమ్మడి గుంటూరుజిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజారమేష్ ధన్యవాదాలు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024వ సంవత ్సరంలో జనసేన ప్రభుత్వం జనసేన ప్రభుత్వం సాధించటానికి ఈ సభే ఉదాహరణ అని వివరించారు. రానున్న కాలంలో నియోజకవర్గంలో జనసేన విస్త్రతంగా కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, పార్టీ నాయకులు షేక్ మునీర్‌హసన్, సూర్య, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలోని 25,26 వార్డుల సచివాలయాలల్లో ఆకస్మిక తనిఖీ

**చిలకలూరిపేట, మార్చి16, ప్రభాతవార్త:** పట్టణంలోని 25,26 వార్డులలోని సచివాలయాలను గురువారం మున్సిపల్ కమీషనర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని రికార్డులను పరిశీలించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. కమీషనర్‌తోపాటు మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఎఈ శ్రీనివాసరావు, పారిశుధ్య అధికారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అనంతరం సుగాలి కాలనీలో మున్సిపల్ పాఠశాలను కమీషనర్ పరిశీలించారు.



## షేక్ జాన్‌వలి కుమార్తె వివాహనికి ఆర్థిక సహాయం అందజేత

**నాదెండ్ల, మార్చి16, ప్రభాతవార్త:** మండలంలోని తూబాడు గ్రామానికి చెందిన షేక్ జాన్‌వలి కుమార్తె మెహబి వివాహనికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా గురువారం రూ5వేలు ఆర్ధికసహయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పోతవరం గ్రామ సర్పంచ్ భాషా, మానుకొండ శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి కావూరి కృష్ణచైతన్యకు అభినందనలు

**నూజెండ్ల, మార్చి16, ప్రభాతవార్త:** మండలంలోని ములకలూరు గ్రామానికి చెందిన సామాన్యపు రైతు కుటుంబపు విద్యార్థి కావూరి కృష్ణ చైత్యన్న ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజిలో ఎంబీబీఎస్ ఐదేళ్ళ మెడిసిన్ విద్యలో కాలేజి టాపర్‌గా నిలిచారు. అలాగే మెడిసిన్ పీజీ (నీట్)లో ఆల్ ఇండియాలో 2903 ర్యాంకు సాధించారు. నీట్‌లో కూడా ఆశ్రమ్ ఫస్ట్ ర్యాంక్ కృష్ణ చైతన్యనే. ఈ సందర్భంగా గ్రామస్తులు కృష్ణచైతన్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**వినుకొండ, మార్చి16, ప్రభాతవార్త:** పట్టణంలోని ఏనుగుపాలెం రైల్వే గేట్ వద్ద టీవీఎస్ఎక్స్ ఎల్ వాహనంపై అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద అక్రమంగా ఉన్న 13 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేశారు. నిందితుడు జి. ముప్పాళ్ళ మండలం లంకెలకురపడుకి చెందిన మందులూరి శ్రీకాంత్‌గా గుర్తించి వినుకొండ కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించినట్లు సెబ్ అధికారులు పేర్కొన్నారు.



## నూజెండ్ల మండల ఏపీఎంగా సత్యానందం

**నూజెండ్ల, మార్చి16, ప్రభాతవార్త:** నూజెండ్ల మండలం ఏపీఎంగా గడ్డం సత్యానందం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు డ్వాక్రా వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బంది పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం సీసీలు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. బా ్యంకు రుణాలు, స్త్రీ నిధి బకాయిలు నూరు శాతం రికవరీ చేయాలని పేర్కొన్నారు.



## రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

**వినుకొండ, మార్చి16, ప్రభాతవార్త:** రైతు, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. గురువారం వెల్లటూరు రోడ్డులోని జీవిసి ఫంక్షన్ హాలు నందు ఏపీ కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కెవివి ప్రసాద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై పలు విమర్శలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర స్థాయి, జిల్లా, రైతు సంఘం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు, స్థానిక నేతలు తదితరులు హాజరయ్యారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**వినుకొండ, మార్చి16, ప్రభాతవార్త:**

**జనసేన ఆధ్వర్యంలో ....** జనసేన పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు నాగశ్రీనురాయల్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగశ్రీను మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన స్ఫూర్తిగా జనసేన తెలుగు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూజెండ్ల మండలం పాతనాగిరెడ్డిపల్లి నుంచి జనసేనలో చేసిన 30మంది యువకులకు పార్టీ కండువాలు వేసి ఘనంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**వైకాపా ఆధ్వర్యంలో .......** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆంధ్రరాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి, పట్టణ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**తెదేపా ఆధ్వర్యంలో......** ఆంధ్రరాష్ట్ర పితామహులు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం మరువలేనిదన్నారు. ఆంధ్రుల హృదయాల్లో పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులుగా ఉన్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పి.వి సురేష్, షమీమ్, పూర్ణ, మురళీకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## 20 వ వార్డులో ముస్లిం ఖబర్‌స్ధాన్‌ను పరిశీలించిన కమీషనర్, చైర్మన్

**చిలకలూరిపేటటౌన్, మార్చి16, ప్రభాతవార్త:** పట ్టణంలోని 20వ వార్డులో ఉన్న ముస్లిం ఖబరస్ధాన్‌ను గురువారం మున్సిపల్ చైర ్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావులు పరిశీలించారు. అనంతరం వార్డు పరిధిలోని శానిటేషన్, డ్రైనేజి, వీధి దీపాలు, రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వీధులలో ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలలో పాతనివాసాలు పడగొట్టిన వేస్ట్ మెటీరియల్‌ను ఎక్కడపడితే అక్కడ వేసు ్తన్నారని, అలా వేయకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని అదేశించారు. అలా వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పెనాలిటి వేయాలని సచివాలయ సిబ్బందిని అదేశించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పారిశుధ్య అధికారి షేక్ ఇస్మాయిల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆరోగ్య సేవలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది

**యడ్లపాడు, మార్చి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వైద్య అరోగ్య సేవలను ప్రతి సామాన్యుడికి అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో స్దానిక మంత్రి వర్యులు విడదల రజని వైద్య రంగాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకు పోతున్నారని, ప్రతి ఒక్కరికి కార్పోరేట్ వైద్య సేవలు అందేవిధంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని ప్రాధమిక అరోగ్య కేంద్రంలో గురువారం క్షయ వ్యాధితో బాదపడుతున్న రోగులకు ప్రభుత్వం వారి అరోగ్య పరిస్థితి మెరుగుపడుటకు నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా నిత్యావసర సరుకులతో కూడిన ఫుడ్ బాస్కెట్‌లను అందజేస్తున్న సందర్భంగా వాటిని రోగులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, క్షయ వ్యాధి బాదితులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో పేట్రేగిపోతున్న అక్రమార్కులు

**మాజీ ఎమ్మెల్యే యరపతినేని**



**పిడుగురాళ్ళ,మార్చి 16, ప్రభాతవార్త:** గురజాల నియోజకవర్గంలో వైసిపి నాయకుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.పట్టణంలోని తేదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి నాయకులు చేసే అ క్రమ మైనింగ్ ఇసుక మాఫియా అక్రమ మద్యం వ్యాపారాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని,చుట్టు రిజర్వు ఫారెస్టు మధ్యలో మైనింగ్ అనుమతులు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.అతేకాకుండా ఈ వైసిపి నాయకులు కృష్ణానదిపై కూడా పనికిరాని వేస్ట్ రాయితో పూడ్చుటానికి ప్రయత్నించడం ఈ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఈ అక్రమాల ఎమ్మెల్యే మొన్న ప్రస్‌మీట్లో మాట్లాదడుతూ నేను కట్టుకొన్న ఇల్లు అక్రమ సంపాదనతో కట్టుకుందంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.నేను కట్టిన ఇల్లు బ్యాంకు లోన్‌లో ఉంది నాకు ఉన్న ఐటి రిటర్న్లు చూపి బ్యాంకు వారు ఇచ్చిన లోన్‌తో నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు.బైపాస్ విషయంలో మా తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 80శాతం పూర్తి చేయడం జరిగిందని రైతులకు ఇవ్వవలసిన బకాయిలు కూడా చెల్లించాలని ఆయన పోర్కొన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బైపాస్ ను పూర్తి చేస్తామని ప్రజలకు నమ్మబలికారని నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఇంకా పూర్తికాలేదని ఆయన అన్నారు.కాసు మహేష్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆయన తెలిపారు.వైసిపి అధికారంలోకి వచ్చాక మీరు చేసిన అక్రమ మైనింగ్‌కి 11 మంది చిన్నారులు బలి అయ్యరని ఆవేదన వ్యక్తం చేసారు.కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా పరిగణించి పరిసరాల పరిశుభ్రత కోసం బ్లీచింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని కానీ దానిలో కూడా పిడుగురాళ్ళ కేంద్రంగా నకిలి బ్లీచింగ్ తయారు చేసి రాష్ట్రం మొత్తం సరఫరా చేసారు.అది బయటపడటంతో ఆ కంపెనీలను తగలబెట్టి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడం జరిగిందని పెర్కొన్నారు.నియజకవర్గంలో 35 చోట్ల అక్రమ మైనింగ్ చేస్తున్నారని తెలిపారు.అక్రమ మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారని వీటికి వెనుక కాసు మహేష్‌రెడ్డి ఉండి నడుపుతున్నరని అన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఎంతో మందిని చంపారని దానిపైన పోలీసులు ఎలాంటి చ్యలు తీసుకోకపోగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలపైనే ఎదురు కేసులు పెట్టి భయబ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు.ఇప్పటికైనా పోలీసు అధికారులు మార్పు తెచ్చుకొని నగవకపోతే రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యాక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్టటణ అధ్యక్షులు పాందురంగ శ్రీను,రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు ,సయ్యద్ అమీర్ అలి,వడ్డవల్లి సాంబశివరావు ,మేకల సాంబశివరావు,దుర్గా,స్వామి తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**చిలకలూరిపేట, మార్చి 16, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణంలో, నాదెండ్ల మండలంలో పలు సంస్థలు, సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఆమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్‌వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహనికి ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవతరణకు బాటలు వేసిన పొట్టి శ్రీరాములు 58రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేశారని, దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రాజధాని ప్రాంతంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహన్ని ఎర్పాటుచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములకు భారతరత్న ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు దామిశెట్టి నాగేంద్రం, రాచుమల్లు సూర్యారావు, కోట కృష్ణుడు, బ్రహ్మనందం, మురికిపూడి ప్రసాద్, చిలకల రామలింగేశ్వరరావు, పసుమర్తి సూర్యం, నాగమల్లేశ్వరరావు, సామా శ్రీనివాసరావు, దాచేపల్లి నాగేశ్వరరావు, ఆలపాటి కాలేషా తదితరులు పాల్గొన్నారు. వైసిపి కార్యలయంలో పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్‌లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్, వైసిపి నాయకులు కోటానాయక్, తోట బ్రహ్మస్వాములు, గుంజి వీరాంజనేయులు, బేరింగ్ మౌలాలి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, షేక్ యూసుఫ్, పోలిశెట్టి మస్తాన్, తులాబందుల మణిదీప్, గట్టా హేమకుమార్, తవ్వా సుధాకర్, చిలకల బాలాజి, పెన్నా సాంబశివరావు, పోలిశెట్టి సురేష్, బండారు జయకుమార్, ఉసా రమేష్, మోషే, మేకపోతుల శివ, సాపా సైదావలి, హుజూపా, బుల్లెబ్బాయి, అక్బర్, వెంకట్, విష్ణునాయక్, నాగూర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. తహసిల్దార్ కారాయలయంలో తహసిల్దార్ జి సుజాత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిటి రవికుమార్, విఆర్‌ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు. వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహనికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో వాసివిక్లబ్ నాయకులు మద్ది వెంకట అప్పారావు, కొత్త కోటేశ్వరరావు, చేవూరి కృష్ణమూర్తి, తులాబందుల మణిదీప్, న్యాయవాది నన్నెబోయిన శ్రీనివాసరావు, భవిరిశెట్టి మణి, శిఖాకొల్లి సుబ్బారావు, కొత్తూరి సుదాకర్, బచ్చు ఓంకారదేవి వాసవిక్లబ్ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చీరాలరోడ్‌లో ఉన్న బాపూజి ఆశ్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పల్నాడు జిల్లా అధ్యక్షుడు దాచేపల్లి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు పొట్టి శ్రీరాములు, దామిశెట్టి నాగేంద్రరావు, కోట కృష్ణుడు, చిలకల రామలింగేశ్వరరావు, మురికిపూడి ప్రసాద్‌లు పాల్గొని నివాళులు అర్పి ంచారు. అనంతరం ఆశ్రమంలోని వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాదెండ్ల మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చి త్రపటానికి ఎంఈఓ ఆంజనేయులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంజేటి వెంకటరత్నం, పాఠశాల హెచ్‌యం గురులింగం, మేరి సుజాత, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు. మండలంలోని బొప్పూడి హైస్కూల్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పాఠశాల హెచ్‌యం బొప్పూడి వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పాల్గొని నివాళులు అర్పించారు.











# ఎన్నో పోరాటాల ధీరుడు పొట్టి శ్రీరాములు

**యడ్లపాడు, మార్చి 16, ప్రభాతవార్త :**

అంధ్రప్రదేశ్ అవతరణ కొరకు ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములని, భాషాప్రయుక్త రాష్ట్రాలకు కారణభూతుడయ్యాడని, స్వాతంత్ర్య ఉద్యమంలో



ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్షను అనుభించిన వ్యక్తి పొట్టి శ్రీరాములని,ఎన్నో పోరాటాల ధీరుడని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు 123వ జయంత్సోవాలను ఘనంగా స్దానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. గురువారం జరిగిన సమావేశంలో అమె మాట్లాడుతూ గాంధీజీబోధించిన సత్యం, అహింస మరియు హరిజనోద్దరణ అశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, ఎన్‌అర్‌జీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారికోసం అసువులర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు

**యడ్లపాడు, మార్చి 16, ప్రభాతవార్త :** కుల వర్గ సమసమాజానికై గాంధీజీ ప్రారంభించిన హరిజనోర్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారని, హిందూ సంఘసంస్కరణ సమితి సమావేశాలలో పాల్గొని మన తెలుగు వాళ్ల కోసం అసువులర్పించిన మహానుభావులని, అతని జీవితాన్ని తెల్సుకోవల్సిన అవసరం ఉందని, అతని త్యాగాన్ని తలచుకోవాలని సీనియర్ పాత్రికేయుడు మానుకొండ రామరావు, విశ్రాంత ఎండోమెంట్ అధికారి పోపూరి గంగయ్య చౌదరి పేర్కొన్నారు. స్దానిక గ్రంధాలయంలో పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్ని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారిణి సిహెచ్ అంజమ్మ, పాఠకులు జి శివరామకృష్ణ, మల్లి ఖార్జునరావు, అర్‌ఎమ్‌పి శ్రీను, కల్లూరి సాంబ్రాజ్యమ్మ, ఎడ్లూరి సంజీవరావు, దేసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెండెం బాబురావుకు సత్కారం

**సత్తెనపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :**

సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబురావును గురువారం పలువురు నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిలం అంకమ్మ, వైస్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వైకాపా నాయకులు బిళ్ళా రవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నెం తిరుపతిరెడ్డి, కాశిమాల విజయ్, సునీల్, ఏసోబు, రాజేష్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



# ఆదరణకు ఓర్వలేకనే నిరాధార ఆరోపణలు



**మాచర్ల, మార్చి 16 ప్రభాతవార్తః** నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నేతలు అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు నిరాధార ఆరోపణలు మానుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పీఆర్కే అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రశాంతంగా నియోజకవర్గంలో అల్లర్లు చేసి గొడవలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. బ్రహ్మారెడ్డి తల్లి దుర్గాంభ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మల్లుస్వామి, పోతిరెడ్డి కోటిరెడ్డి, ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి, జింకల వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

# పిడుగుపడి 26 పొట్టేళ్లు మృతి

**మాచర్ల క్రైం, మార్చి 16 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన రెంటచింతలలోని రేగులమాన్యంలో గురువారం పిడుగుపడి 26 పొట్టేళ్లు మృతిచెందాయి. రేగులమాన్యంకు చెందిన వీరబోయిన లింగయ్య గురువారం మేత కోసం పొట్టేళ్లను ఎర్ర కాఉల వైపు ఉన్న తిరుమలయ్య డ్రాపు వద్దకు తీసుకెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో పిడుగుపడడంతో 26 పొట్టేళ్లు మృతిచెందాయి. పొట్టేళ్ల కాపరి గోపయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. వీటి విలువ రూ. రెండున్నర లక్షల రూపాయల వరకు ఉంటాయని లింగయ్య తెలిపారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



**మాచర్ల, మార్చి 16 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, బూడిద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు యువకుడు, 50 గొర్రెలు మృతి

**విజయపురిసౌత్, మార్చి 16 ప్రభాతవార్త :**



పిడుగుపాటుకు ఓ యువకుడు, గొర్రెలు మృతిచెందిన సంఘటన చింతలతండా గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. 16 సంవత్సరాల వయస్సు ఉన్న రమావత్ సైదా నాయక్ గొర్రెలను మేపుతుండగా మధ్యాహ్నా సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. తన గొర్రెలను తీసుకొని రామావత్ సైదా నాయక్ చెట్టు క్రింద ఉన్నారు. ఒక్కసారిగా ఆ చెట్టుపై పిడుగు పడటంతో చెట్టు క్రింద ఉన్న 50 గొర్రెలు, సైదా నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతు ని తండ్రి రత్నానాయక్‌కు ఇద్దరు కుమారులు కాగా సైదా నాయక్ పెద్ద కుమారుడు.



# విలువలతో ఇంజనీరింగ్ విద్యాబోధన

**: కళాశాల ఛైర్మన్ మీరావలి**

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :**

విలువలతో ఇంజనీరింగ్ విద్యను పల్నాడు జిల్లా కేంద్రంలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ద్వారా అందిస్తున్నామని కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి అన్నారు. కళాశాల 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 22 ఎకరాల సువిశాల మైదానంలో కళాశాలను నిర్మించామన్నారు. నాలుగు బ్రాంచ్‌లతో కొనసాగుతుందన్నారు. ఎంబిఏతో సహా ఎంటెక్‌లోనూ స్పెషలైజేషన్‌లు, బిటెక్‌లో తొమ్మిది బ్రాంచ్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో నాలుగు బంగారు పతకాలను 2015,2017,2020,2023 సంవత్సరాలలో సాధించామని ఛైర్మన్ షేక్.మీరావలి తెలియజేశారు. కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య నైపుణ్యంతో కూడిందన్నారు. సమాజానికి వెన్నెముక వంటిదన్నారు. స్నేహ పూర్వక వాతావరణంలో తరగతి పుస్తకాలతో పాటు పరిశోధన, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా శిక్షణా సౌకర్యాలు ఉన్నట్లు సెక్రటరీ షేక్.కరీమ్ తెలియజేశారు. డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడమే కాక వారిలో నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచే కృషి జరుగుతుందన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో తమ విద్యార్థులను అత్యున్నత స్థానంలో నిలిపేందుకు శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు.



# నకరికల్లులో పొట్టి శ్రీరాములు జయంతి

**నకరికల్లు, మార్చి 16 ప్రభాతవార్త :**

**పొట్టి శ్రీరాములు ఆదర్శనీయుడు : టిడిపి**

పొట్టి శ్రీరాములు ఆదర్శనీయుడని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు జయంతిని స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేందుకు ఆయన చేసిన కృషి, ప్రాణత్యాగం ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. తెలుగువారి కీర్తి ప్రతిష్ఠలను తన ఆత్మ బలిదానంతో దేశ నలుమూలల మారుమోగించారని ఆయన తెలియజేశారు. ఆయన ధైర్య సాహసాలు గొప్పవని ఈ సందర్భంగా తెలిపారు. తెలుగుజాతిని ఐక్యం చేసేందుకు పొట్టి శ్రీరాములు జీవితం త్యాగమయంగా మారిందని నాగోతు శౌరయ్య తెలిపారు.



**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...**

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక చౌత్రా సెంటర్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన విభాగం నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన అనంతరం మహాత్మాగాంధీజీకి వారు నివాళులర్పించారు. ఆయన మార్గంలో నడుస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు జూలకంటి సతీష్, చిన్ని ప్రసన్న, మాధవకుమార్, సుబ్బయ్య, శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, జగ్గయ్య, గణేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రపంచ నీటికాసుల వ్యాధి అవగాహన వారోత్సవాలు

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** ప్రపంచ నీటికాసుల వ్యాధి అవగాహన వారోత్సవాలు ఐదవ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో జరిగాయి. జిల్లా అధికారి డాక్టర్ జి.శోభారాణి మాట్లాడారు. నీటికాసుల వలన కంటి నరం దెబ్బతిని చూపు కనిపించదన్నారు. కంటి నరం పాడైపోతే చికిత్స లేదన్నారు. 40 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంధత్వ నివారణ సంస్థ జిల్లా మేనేజర్ డాక్టర్ ఎ.భువనేశ్వరి, డాక్టర్ బి.గీతాంజలి, డాక్టర్ నాగపద్మజ, స్వర్ణలత, రామకృష్ణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి

**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, వల్లెపు నాగేశ్వరరావు, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, షరీఫ్, సుబ్బారావు, రఫీ, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటానికి కారణం పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన ప్రాణత్యాగమే ప్రత్యేక రాష్ట్రమని తెలిపారు. మహాత్మాగాంధీకి పొట్టి శ్రీరాములు అత్యంత సన్నిహితుడన్నారు. ఆయన బాటలోనే తెలుగుదేశం ముందుకు పోతుందన్నారు.


# నిద్రలేమి అన్ని వ్యాధులకు మూలకారణం

**: డాక్టర్ అమూల్య**



**నరసరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** నిద్రలేమి సమస్య అన్ని వ్యాధులకు మూలకారణమని డాక్టర్ అమూల్య అన్నారు. గురువారం స్థానిక అమూల్య నర్సింగ్ హోంలో ఆర్‌ఎంపిపిఎంపిలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య మాట్లాడుతూ ప్రజలు మెదడు, నరములకు సంబంధించిన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాజంలో ఎక్కువ మందికి నిద్ర పూర్తి స్థాయిలో లేకపోవడంతో అనేక జబ్బులు వస్తున్నాయన్నారు. ఫిట్స్ రావడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు రావడం, కళ్ళు తిరగడం, తలనొప్పిగా ఉండటం, వెన్నుపూసకు సంబంధించిన లక్షణాలు, మెదడు, నరములకు సంబంధించినవని డాక్టర్ అమూల్య తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ఆర్‌ఎంపిపిఎంపిలు తదితరులు పాల్గొన్నారు.

# షాపులో చోరీ



**దాచేపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ పరిధి నారాయణపుంలోని బంగ్లా సెంటర్ కరుణ మొబైల్ ఫాపు నందు గురువారం తెల్లవారుజామున చోరీ జరిగి రూ.1.50 లక్షల విలువన ల్యాప్ ట్యాప్,5 సెల్‌ఫోన్లు చోరీ జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.నారాయణపురంలోని కరుణ సెల్ షాపులో గత మూడు రోజుల నుండి ఒనరు ఉరికి వెళ్ళడంతో దుండగులు షటర్ తాళాలు పగులకొట్టి లక్షయాభై వేల రూపాయల విలువైన ల్యాప్‌టాప్ ఐదు సెల్‌పోన్లు దొంగలించడం జరిగిందని సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యువకులకు వాలీబాల్,నెట్ అందజేత

**దాచేపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** మండలంలోని పెదగార్లపాడు యువకులకు వాలీబాల్,నెట్‌ను యస్.యఫ్.ఐ దాచేపల్లి శాఖ గురువారం ఉచితంగా అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా యస్.యఫ్.ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కోట సాయికుమార్ మాట్లాడుతూ క్రీడలను విద్యార్ధి సంఘం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తు ఒదని,శారీరక దృఢత్వం యువకులకు ముఖ్యమైనదని,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడ గాయన్నారు.ఈ కార్యాక్రమంలో దాచపల్లి యస్.యఫ్,ఐ మండల కార్యదర్శి విక్రమ తదితరులు పాల్గోన్నారు.



# చూసుకొని పని చేయండి

## రష్యాకు అమెరికా హెచ్చరిక



**వాషింగ్టన్, మార్చి 16:** నల్లసముద్రంలో అమెరికా నిఘా డ్రోన్ కూల్చివేత ఘటన ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ చట్టాలు అనుమతించిన మేర తమ కార్యకలాపాలు కొనసాగుతాయని అమెరికా స్పష్టంచేసింది. రష్యా రక్షణమంత్రి సెర్గి షొయిగుతో మాట్లాడిన అనంతరం అమెరికా రక్షణ శాఖ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అంతర్జాతీయ చట్టాలు అనుమతించిన మేర అమెరికా తన కార్యకలాపాలు కొనసాగిస్తుంది. రష్యా తన మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌ను సురక్షిత పద్ధతిలో బాధ్యతాయుతంగా నడపాలి' అని ఆస్టిన్ హెచ్చరించారు. అలాగే దీనిపై యుఎస్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ మార్క్ మిల్లే స్పందించారు. వాస్తవంగా ఏం జరిగిందో ఒక అంచనాకు వచ్చేందుకు డ్రోన్ వీడియో, డేటాను పెంటగాన్ విశ్లేషిస్తోందన్నారు. ఈ దుందుడుకు చర్య ఉద్దేశపూర్వకమని భావిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం నల్లసముద్రంలో ఎగురుతున్న అమెరికా ఎంక్యూ–9 నిఘా డ్రోన్ మార్గంలో రష్యాకు చెందిన రెండు ఎస్‌యు–27 జెట్ విమానాలు ఇంధనం చల్లాయని, తర్వాత అవి నేరుగా ప్రొఫెల్లర్‌ను ఢీకొన్నాయని, దీంతో తమ డ్రోన్ కూలిందని అమెరికా ఆరోపించింది. డ్రోనే తమ జెట్లను తాకి కుప్పకూలిందంటూ ఆ ఆరోపణలను రష్యా తిప్పికొట్టింది. తప్పు మీదే అంటే కాదు మీదే అంటూ అమెరికా, రష్యాలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి. ఉక్రెయిన్‌పై జరుగుతోన్న సైనికచర్య నేపథ్యంలో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు దిగజారాయి. ప్రస్తుత ఘటన అందుకు మరింత ఆజ్యం పోస్తోంది. ఇదిలా ఉండగా, డ్రోన్ కూల్చివేత వల్ల యేడాది తర్వాత అమెరికా, రష్యా రక్షణ మంత్రులు నేరుగా ఫోన్‌లో సంభాషించుకున్నారు. దీనిపై ఆస్టిన్ స్పందిస్తూ ఉద్రిక్తతలు పెరగడానికి అవకాశం ఉన్న పరిస్థితులను మేం తీవ్రంగా పరిగణిస్తాం. అందుకే కమ్యూనికేషన్ ఉండాలని భావిస్తాను ఇలా నేరుగా మాట్లాడుకోవడం వల్ల తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని నమ్ముతాను అని వ్యాఖ్యానించారు.

# అదానీపై జెపిసికి విపక్ష ఎంపిలు డిమాండ్

## పార్లమెంటులో మానవహారంతో నిరసన

**న్యూఢిల్లీ, మార్చి 16:** ప్రతిపక్ష పార్టీల ఎంపిలు గురువార ంకూడా ఆదాని వ్యవహారంపై విచారణజరిపించాలని కోరుతూ తమ నిరసనలు



కొనసాగించారు. పార్లమెంటు భవనం వద్ద మానవ హారం నిర్మించి జెపిసికి డిమాండ్‌చేసారు. ప్లకార్డులుచేతబట్టి, నినాదాలుచేసిన విపక్ష నేతలు జాయింట్‌పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుజరిగేంతవరకూ విశ్రమించేదిలేదని మోడీ ఇప్పటికైనా నోరువిప్పాలని వారు డిమాండ్‌చేసారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, డిఎంకె నేత టిఆర్‌బాలు, ఎస్‌పినేత రామ్‌గోపాల్‌యాదవ్, నేషనల్‌కాన్ఫరెన్స్ ఫరూక్ అబ్దుల్లా, శివసేన థాకరే నేతలు ప్రనియాంక చతుర్వేది, అరవింద్ సావంత్ ఇతర విపక్ష ప్రముఖులందరూ ఈ మానవహారంలో పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వం విభజించి పాలించు జిమ్మిక్కులు అవలంభిస్తోందని దుయ్యబట్టారు. ఆదానిగ్రూప్‌పై దర్యాప్తుచేయాలని అన్ని విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. ప్రధాని మోడీ తన ప్రియమిత్రుడు ఆదానిని రక్షించేందుకు తాపత్రయపడుతున్నారని అస్సాం ఎంపి గౌరవ్ గగోయ్ అన్నారు. ఢిల్లీపోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ర్యాలీగా వెళుతున్న తమను కావాలనే నిలిపివేసారని ఆరోపించారు. అలాగే పార్లమెంటులో కూడా ఈ అంశం లేవనెత్తేందుకు అనుమతించడంలేదని, మామైక్రోఫోన్లన్నీ మూగబోతున్నాయని గగోయ్ విమర్శించారు. ఖర్గే నివాసంలో జరిగిన ఆల విపక్ష పార్టీ సమావేశంలోనే మానవ హారం నిర్మించాలని నిర్ణయించారు. కాంగ్రెస్, డిఎంకె, ఎన్‌సిపి, ఎస్‌పి, ఆర్‌జెడి, బిఆర్‌ఎస్, సిపిఎం, సిపిఐ, థాకరే వర్గం శివసేన, జెడియు, జెంఎంఎం, ఎండిఎంకె, ఆప్, విసికె, ఐయుఎంఎల్ వంటివి ఈ సమావేశాలో పాల్గొన్నాయి. ప్రభుత్వం ప్రజాస్వామ్యవ్యవస్థను నిర్వీర్యంచేస్తోందని, కించపరుస్తోందని, ఒక బిజినెస్‌మాన్‌ను రక్షించేందుకు పార్లమెంటును సైతం స్తంభింప చేస్తోందన్నారు. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్ సెల్లర్ హిండెన్బర్గ్ రీసెర్చి సంస్థ చేసిన విభిన్న ఆరోపణలతో ఆదాని షేర్లు కూడా కుప్పకూలాయి. ఆదానిగ్రూపు ఈ ఆరోపణలను తోసిపుచ్చి అన్ని చట్టప్రకారమే నడుస్తున్నాయని, నిబందనలను అనుసరించి కొనసాగుతున్నట్లు స్పష్టంచేసింది. ముందురోజు ఇడికి ఫిర్యాదుచేసేందుకు వెళ్లిన విపక్ష ఎంపిలందరినీ విజయ్‌చౌక్‌వద్దనే అడ్డుకున్నారు. దీనితో ఇడికి ఫిర్యాదును ఇమెయిల్‌చేసారు. సిఆర్‌పిసి 144వ సెక్షన్ అమలులో ఉన్నందున వెళ్లేందుకు వీలులేదని పోలీసులు అడ్డగించారు.

# మరో వివాదంలో రిషి సునాక్

## పార్క్‌లో పెంపుడు శునకాన్ని వదిలేసి నిబంధనల ఉల్లంఘన



**లండన్, మార్చి 16:** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తన భార్య అక్షతామూర్తి, ఇతర కుటుంబసభ్యులతో కలిసి ఓ పార్క్‌కు వెళ్లిన ఆయన అక్కడి నిబంధనలను ఉల్లంఘించారు. దీంతో పోలీసులు సునాక్‌కు నిబంధనలు గుర్తు చేయాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో టిక్‌టాక్‌లో ప్రత్యక్షమైంది. సునాక్ కుటుంబం లండన్‌లోని హైడ్ పార్క్‌కు వ్యాహ్యాళికి వెళ్లినప్పుడు తమ పెంపుడు శునకం నోవాను కూడా తీసుకెళ్లారు. అక్కడి సెర్పెంటైన్ సరస్సు సమీపంలో నడుస్తున్నప్పుడు నోవాను స్వేచ్ఛగా వదిలేశారు. ఆ పార్క్‌లో కుక్కలకు బెల్టు కట్టకుండా తిప్పడం నిబంధనలకు విరుద్ధం. ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంటూ అక్కడ సూచిక బోర్డు ఉన్నా సునాక్ కుటుంబం దాన్ని పాటించలేదు. దీన్ని గమనించిన సునాక్ భద్రతా దళంలోని ఓ పోలీసు అధికారి ఆయనకు పార్కు నిబంధనల గురించి గుర్తు చేశారు. వెంటనే సునాక్ కుటుంబసభ్యులు శునకానికి బెల్టు కట్టారు. ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు సునాక్ క్షమాపణ చెప్పాలంటూ నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. సునాక్ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది తొలిసారేం కాదు. రెండు నెలల క్రితం ఆయన కారులో సీటు బెల్టు పెట్టుకోకుండా వెళ్లినందుకు పోలీసులు జరిమానా విధించారు. ఆ సమయంలో సునాక్ క్షమాపణలు చెప్పారు.

# యేడాదిలోనే ప్రజలకిచ్చిన హామీలు నూరుశాతం అమలు

## రంగ్లా పంజాబ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి: పంజాబ్ సిఎం

**అమృత్‌సర్, మార్చి 16:** పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీప్రభుత్వం ఏర్పడి ఏడాదికావస్తున్న సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేయగలిగామని ప్రకటించింది. ముఖ్య మంత్రి భగవంత్‌సింగ్‌మాన్ మాట్లాడుతూ పంజాబ్‌ను రంగ్లా పంజాబ్‌గా తీర్చి దిద్దుతా మన్నారు. ఆప్ ఇచ్చిన హామీల్లో 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, యువతకు ప్రభు త్వ ఉద్యోగాలు, మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు వంటి వాటిని అమలుకు తెచ్చి నట్లు ఆయన చెప్పారు. ఏడాదిపూర్తిచేసుకున్న తమ ప్రభుత్వం ఇపుడు రెండోదశ ప్రగతిపై ఫోకస్‌పెట్టినట్లు వివరించారు. పేదల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తుందన్నారు. విద్యార్థులకోసం పాఠశాల విద్యను మరింత నైపుణ్యవంతంగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. మొదటి ఏడాదిలో చేసిన కృషికి తోడు ఇపుడు రెండో ఏడాదిమరింత ప్రగతిపథంలోకి వెళతామన్నారు. పెద్ద పారిశ్రామికవేత్తలు పంజాబ్‌లో పెట్టుబడులకు ముందుకువస్తున్నారని వారి యూనిట్లు ఇక్కడ ఏర్పాటయితే యువతకు ఉద్యోగాలు లభిస్తా యన్నారు. ప్రజలు తమకు పట్టం కట్టారని, భావితరానికిసైతం సేవలు అందేవిధంగా చిత్తశుద్ధితోపనిచేయడమే మా కర్తవ్యమని పేర్కొన్నారు. ముందు నిరుపేదల జీవనప్రమాణాలు మెరుగుపరుస్తామన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ పంజాబ్‌లో ప్రజలకు తామిచ్చిన హామీలను



పూర్తిగా అమలుచేసామని ట్వీట్‌చేసారు. రానున్న కాలంలో మిగిలి ఉన్న హామీలను కూడా పూర్తిగా నెరవేరుస్తామని చెప్పారు. ఆమ్ ఆద్మీపై పంజాబ్‌ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయబోమని ఆయన హిందీలో ట్వీట్‌చేసారు. ఏడాదిలోనే అనేక హామీలు పూర్తిచేసామని, ప్రతి ఒక్క హామీని రానున్న ఐదేళ్లకాలంలోప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపడతామని కేజ్రీవాల్‌ఖ చెప్పారు. పంజాబ్‌ను రంగ్లా పంజాబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. మొత్తం 117 స్థానాల్లో ఆప్ 92 స్థానాలు గెలిచుకుంది. అధికారం చేపట్టిన ఏడాదిలోనే 26,797 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. 87శాతం మంది గృహిణులకు ఎలాంటి విద్యుత్ బిల్లులు రావడంలేదన్నారు. 14వేలమంది తాత్కాలిక ఉద్యోగుల సేవలు రెగ్యులరైజ్‌చేస్తునానమని, విద్యాశాఖలోపూర్తిచేసామని, ఇతరశాఖల్లో 14వేలమందిని కూడా రెగ్యులరైజ్‌చేస్తున్నట్లు తెలిపారు. న్యాయపరమైన అడ్డంకులు అధి గమించిన తర్వాత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా పర్మనెంట్‌చేస్తామన్నారు. వ్యవసాయ రంగపరంగా ప్రభుత్వం పప్పుదినుసుల పంటలకు ఏకరానికి 1500 రూపాయలు మద్దతుధరకు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే నేరుగా వరివిత్తన సాగు వంటి వాటికి ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు చెప్పారు. చెరకు బకాయిలు 392 కోట్లను క్లియర్‌చేసామని భగవంత్‌మాన్ తెలిపారు. 500కిపైగా మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటుఅయ్యాయ,ఇ ఇప్పటివరకూ 15 లక్షలమంది ఈ ఆరోగ్యసేవలు వినియోగించు కున్నట్లు తెలిపారు. కోట్కాపుర సంఘటనలో పోలీస్ కాల్పులకు సంబంధించి ఏడువేల పేజీల ఛార్జిషీటును దాఖలుచేసారని, రాజకీయ ప్రమేయం లేనేలేదని మాన్ అన్నారు. అవినీతిని సహించేదిలేదని, అవినీతికేసుల్లో కఠిన చర్యలుచేపట్టామని వివరించారు. అనేకమంది మాజీ మంత్రులు ఇపుడు జైళ్లలో ఉన్నారని, శక్తివంతమైన ప్రనముఖులతోపాటు ఆమ్ ఆద్మీపార్టీకి చెందినవారైనాసరే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# కుప్పకూలిన ఆర్మీ హెలికాప్టర్

**ఇటానగర్, మార్చి 16:** భారత సైన్యానికి చెందిన ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని మండలా పర్వత ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. రోజువారీ విధుల్లో భాగంగా ఇక్కడి సెంగే గ్రామం నుంచి మిసామారీకి వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం జరిగినట్లు సైన్యం వెల్లడించింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఇద్దరు పైలట్లు ఉన్నారని తెలిపింది. ఇద్దరూ గల్లంత య్యారని, వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు పేర్కొం ది. అరుణాచల్‌లోని



బోమ్‌డిలా సమీపంలో గురువారం ఉదయం 9.15గంటలకు ఆర్మీకి చెందిన చీతా హెలికాప్టర్‌కు ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్‌తో సంబంధాలు తెగిపోయాయి అని సైన్యం తెలిపింది. బోమ్‌డిలాకు పశ్చిమాన ఉన్న మండలా ప్రాంతంలో ఇది కూలిపోయినట్లు వెల్లడించింది. మరోవైపు స్థానికంగా వాతావరణం పొగమంచుతో కూడి ఉందని, 5 మీటర్ల పరిధి వరకే కనిపిస్తోందని స్థానిక పోలీసులు తెలిపారు. సహాయక చర్యలు ప్రారంభించామని, హెలికాప్టర్‌లోని ఇద్దరు పైలట్ల ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు చెప్పారు.

# ఆకాశంలో హోలీ సంబరాలు

## ఇద్దరు పైలట్లపై స్పైస్‌జెట్ చర్యలు



**న్యూఢిల్లీ, మార్చి 16:** భద్రతా నియమాలను ఉల్లం ఘించినందుకుగానూ దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తమ ఇద్దరు పైలట్లపై చర్యలు తీసు కుంది. విమానం గాల్లో ఉండగానే, హోలీ పండుగ రోజు కాక్‌పిట్ వారు వేడుక చేసుకున్నట్లు గుర్తించింది. దీనిపై విచారణకు ఆదేశించింది. హోలీ రోజు స్పైస్‌జెట్‌కు చెందిన ఇద్దరు పైలట్లు కాక్‌పిట్ స్వీట్లు, కూల్‌డ్రింక్స్‌ని ఎంజాయ్ చేశారు. దేశమంతా వేడుకల్లో మునిగిపోయిన సమయంలో వారు ఇలా వ్యవహరించారు. ఢిల్లీ నుంచి గువాహటికి వెళ్తోన్న విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుల భద్రతను పణంగా పెట్టి, ఇలా నిబంధనలు ఉల్లంఘించడాన్ని స్పైస్‌జెట్ తీవ్రంగా పరిగణించింది. విధుల్లో ఉన్న ఇద్దరు పైలట్లపై విచారణ ప్రారంభించాం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాక్‌పిట్‌లో ఆహారం తీసు కునే విషయంలో కఠిన నియమావళి ఉంది' అని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# ఆధార్ అప్‌డేషన్ 3 నెలలు ఉచితం

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారతదేశంలోని ప్రజలకు ప్రభుత్వం ఆధార్ కార్డును తప్పనిసరి గుర్తింపు సాధనంగా మార్చింది. అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను దీనితో అనుసంధానించింది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరికీ తప్పనిసరి కావడంతో పాటు, పదేళ్ల కిందట తీసుకున్న వాటిని అప్ డేట్ చేయడం తప్పనిసరి అని ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలో యుఐడిఎఐ దేశంలోని ప్రజలకు ఒక సదవకాశాన్ని అందించింది. ప్రస్తు తం దేశంలో గుర్తించిన పోస్టాఫీసులు, బ్యాంకు బ్రాంచీలు లేదా కొన్ని ఆఫ్ లైన్ ఆధార్



కేంద్రాల వద్ద ప్రజలు తమ వివరాలను అప్‌డేట్ చేయించుకునేందుకు వెసులుబాటు ఉంది. అయితే దీనికి వారు రూ.50 రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో భారతీయ నివాసితులు తమ ఆధార్ వివరాలను జూన్ 14 వరకు మూడు నెలల పాటు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చని యుఐడిఎఐ ప్రకటించింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేట్ రెగ్యులేషన్స్ 2016 ప్రకారం, ఆధార్ నంబర్ హోల్డర్ కార్డు కోసం నమోదు చేసుకున్న తేదీ నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి గుర్తింపు రుజువు, చిరునామా రుజువు పత్రాలను సమర్పించి కనీసం ఒక్కసారైనా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు. ఇది ప్రభుత్వం వద్ద ప్రజల సమాచార కచ్చితత్వాన్ని పెంచుతుందని యుఐడిఎఐ పేర్కొంది. ఈ వివరాలను తిరిగి అప్ డేట్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తోంది. ఆర్థిఖ సంవత్సరం చివరి నెల అయిన ఫిబ్రవరి 2023 నాటికి రూ.1,110 కోట్ల బడ్జెట్ అంచనాకు బదులుగా ఆధార్ జారీచేసేందుకు యుఐడిఎఐ రూ.1,325.41 కోట్లను ఖర్చు చేసింది. ఇది బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా ఉంది.

# దేశం మొత్తం హెల్త్‌వర్కర్ల సేవలకు ఫిదా

## వ్యాక్సినేషన్‌డేరోజున మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారత్‌ను ఆరోగ్యవంతమైన దేశంగా రూపుదిద్దడంలో హెల్త్‌వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని ప్రధానిమోడీ అభినందించారు. గురువారం జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం సందర్భంగా ఆయన హెల్త్‌వర్కర్ల సేవలను అభినందించారు. జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం రోజున జాతి మొత్తం ముందువరుస కార్యకర్తలు, హెల్త్‌వర్కర్ల వ్యాక్సినేషన్‌కృషిని కొనియాడుతోందని ఆయన అన్నారు. దేశంలోప్రతి ఒక్క చిన్నారికి వ్యాక్సిన్ అందించడంలో హెల్త్‌వర్కర్ల కృషి శ్లాఘనీయమని పేర్కొన్నారు. మోడీ తన ట్వీట్‌లో అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరోగ్యభారతావని నిర్మాణంలో మీకృషి అమోఘమని అన్నారు. అంతకుముందే కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిమన్సుక్ మాండవీయ మాట్లాడుతూదేశం మొత్తం హెల్త్‌కేర్ వర్కర్లకు గౌరవ వందనంచేస్తోందని అభినందించారు. దేశవ్యాప్తంగాచేపట్టిన వ్యాక్సినేషన్‌డ్రైవ్‌లో వీరి కృషి అమోఘమని, అందువల్లనేనేడు కరోనా రహిత భారత్‌గా రూపుదిద్దుకునేందుకు సత్వర మార్గం ఏర్పడుతోందని అన్నారు. మరో ట్వీట్‌లో వివొ చిదంబర్నార్‌పోర్టు ఇప్పటివరకూ 36.03 మిలియన్ టన్నుల కార్గోను హ్యాండిల్‌చేయడాన్ని అభినందించారు. భారత్‌లోపి ఓడరేవుల రంగం శరవేగంగా వృద్ధిచెందుతున్నదని ఆర్థిక ప్రగతికి ఓడరేవుల రవాణా సామర్థ్యం కూడా కీలకం అవుతున్నదన్నారు. నారీశక్తికి నిదర్శనంగా సేరంగ్ సంధ్య నిలుస్తోందని అన్నారు. భూమి ఆకాశం, సముద్రం ఎక్కడైనా సరే మహిళాశక్తితోనే భారత్ మరింత వృద్ధిలోకి వస్తోందన్నారు. కేరళకు చెందిన 44 ఏళ్ల సంధ్య బోట్‌మాస్టర్ నిర్వహణ చేపట్టింది. వీరినే సేరంగ్ అని కూడా పిలుస్తుంటారు. అలాగే మరొఓ ట్వీట్‌లో కేంద్రం చక్కెరరంగాన్ని స్వయంసమృద్ధిదిశగా అభివృద్ధిచేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్ర ఇనరేంద్రసింగ్ తోమర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. వీటినే ప్రధానిమోడీ రీట్వీట్‌చేసి ట్యాగ్‌చేసారు. దీనివల్ల చెరకు ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధిస్తామని, ఇథనాల్ ఉత్పత్తిని కూడా పెంచుకోగలుగుతామని మోడీ ట్వీట్‌చేసారు. రైతుసోదర సోదరీమణుల్లో స్వయంసమృద్ధిద్వారా వారి కుటుంబాల్లో ఆదాయం పెరుగుతుందని మోడీ పేర్కొన్నారు.



# ప్రపంచంలో 68.21కోట్లమందికి కరోనా

## 68.15 లక్షల మంది మృతి

**జెనీవా, మార్చి 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులుమళ్లీ విజృంభిస్తున్నాయి. రోజురోజుకూ చిన్న దేశాల్లో పెరుగుతున్న కొత్తకేసులే ఇందుకు ఉదాహరణ. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.21 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.15 లక్షలమందిచనిపోయారు. మరో 40,287 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.50 కోట్లకుపైగా ఉంటే మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.71 కోట్లవరకూ ఉన్నాయి. వారిలో 20.23 లక్షలమందిచనిపోయారు. మరో 6460 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.27 కోట్లవరకూ ఉంటే మరో 23.75 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.16 లక్షలమందిచనిపోయారు. మరో 7476 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.48 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.39 లక్షలమందిచనిపోయారు. మరో 15,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.94 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 68.15కోట్లమందికివైరస్‌సోకి వారిలో 13.51 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 7.63 కోట్లవరకూ ఉన్నాయి. మరో 10,184 మందిపరిస్థితి తీవ్రస్థాయిలో ఉంటే 4,65,214 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,622 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉనన్నాయి. మరో 4,65,662 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.40 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,245 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,824 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 754, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,92,710

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 754 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,92,710కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,57,297 మంది కోలుకోగా 4623 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,790కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,829కి చేరగా, 79,89,616 మంది వరకు కోలుకున్నారు. 1,48,426మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,872కి చేరింది. అందులో 67,58,674మంది కోలుకున్నారు. 71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,050కి చేరింది. అందులో 40,34,174 మంది కోలుకున్నారు. 40,316మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,359కి చేరింది. అందులో 35,57,040 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ఎంపి, ఎమ్మెల్యేలు, మాజీలపై 2.98%మాత్రమే కేసులు

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పరిధిలో నమోదవుతున్న కేసుల్లో కేవలం 2.98శాతం మాత్రమే నమోదవుతున్నాయని, మాజీ ఎంపిలు, ప్రస్తుత ఎంపి ఎమ్మెల్యేలపై శిక్షపడుతున్న శాతం మాత్రం 96శాతంగా ఉందని ఇడి వెల్లడించింది. మొత్తంకేసుల్లో మాజీ ఎమ్మెల్యేలు ఎంపిలు,ప్రస్తుత ఎంపిలు, ఎమ్మెల్యేలపై నమోదవుతున్న ఇసిఐఆర్‌లు 2.96శాతంమాత్రమేనని వివరించింది. ఇడియి ఉన్న అధికారాలప్రకారం 2005 జులై ఒకటినుంచి మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ప్రజాప్రతినిధులు, మాజీలను కూడా ప్రశ్నించే అధికారాలున్నాయని చెపుతూ ఈతరహా కేసుల్లో శిక్షలు పడుతున్న కేసులు 96శాతంగా ఉన్నాయన్నారు. ఎన్‌ఫోర్క్‌సమెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టులు(ఇసిఐఆర్)లప్రకారంచూస్తే ప్రస్తుత మాజీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై నమోదయిన కేసులు మొత్తంకేసుల్లో 2.98శాతంమాత్రమేనని అన్నారు. ఇప్పటివరకూ చట్టం అమలుకు వచ్చినతర్వాత 5906 ఫిర్యాదులు దాఖలయ్యాయని



అన్నారు. అలాగే ఏజెన్సీపరంగా 1919 కేసుల్లో జప్తు ఉత్తర్వులు జారీచేసింది. వీటి విలువ 1,15,350 కోట్లరూపాయలు ఉంటుందని ఇడి డైరెక్టరేట్ వెల్లడించింది యాంటిమనీ లాండరింగ్ చట్టం పరిధిలో ప్రముఖ వ్యక్తులు, ప్రస్తుత ముఖ్య మంత్రులు, ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు, వ్యాపారసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, విదేశీయులు, ఇతరులపైనా ఈకేసులునమోదుచేయవచ్చు. మనీలాం డరింగ్ నిరోధక ప్రాధికార సంస్థ 1632 కేసుల్లో జప్తు ఉత్తర్వులు అమలయ్యాయని, 71,290 కోట్లరూపాయల విలువైన ఆస్తులు స్వాధీనంజరిగిందని వివరించింది. ఇతరత్రా మరో 260 జప్తు ఉత్తర్వుల్లో ఆస్తుల స్తంభింపచేయడం జరిగింది. వీటివిలువ 40,904 కోట్ల రూపాయలుగా ఉందని డైరెక్టరేట్ ప్రకటన విడుదలచేసింది.

# ఇలా ప్రారంభమై.. అలా వాయిదా పడిన పార్లమెంట్

**న్యూఢిల్లీ, మార్చి 16:** అటు కేంబ్రిడ్జిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు, ఇటు అదానీ వ్యవహారంతో పార్లమెంట్ దద్దరిల్లుతోంది. అధికార, ప్రతిపక్షాల డిమాండ్లతో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. పార్లమెంట్ ఇలా ప్రారంభమై అలా నిమిషాల వ్యవధిలో వాయిదా పడుతోంది. వరుసగా నాలుగో రోజు అదే పరిస్థితి పునరావృతమైంది. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలిచిపోయాయి. ఇటీవల లండన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ సెమినార్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి తీవ్రంగా స్పందిస్తోంది. విదేశాల్లో మన దేశాన్ని తక్కువ చేసేలా రాహుల్ వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన అనంతరం భారత్‌కు చేరుకున్న రాహుల్ పార్లమెంట్‌కు వచ్చి ఈ వివాదంపై స్పందిస్తారని తొలుత వార్తలు వచ్చాయి. కానీ ప్రస్తుతం ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. గురువారం ఉదయం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు రాహుల్‌పై విమర్శలు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా స్వదేశంలో ప్రభుత్వాన్ని విమర్శించే వ్యక్తి విదేశాలకు వెళ్లి తనకు మాట్లాడే స్వేచ్ఛ లేదని చెప్తారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీనే ముంచేస్తున్నారు. అయినా అది మాకు అనవసరం. కానీ దేశానికి హాని చేయాలని ప్రయత్నిస్తే దేశ



పౌరుడిగా మేం నిశ్శబ్దంగా ఉండం అని కిరణ్ రిజిజు విరుచుకుపడ్డారు. అంతేకాదు రాహుల్ క్షమాపణ చెప్పాల్సిందే అని డిమాండ్ చేశారు. అయితే రాహుల్ క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని ఇదివరకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు. అలాగే అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే సభా కార్యకలాపాలు జరగకుండా అధికార పక్షం వ్యవహరిస్తోందని కాంగ్రెస్, విపక్షనేతలు విమర్శలు చేస్తున్నారు.

# విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాల పెంపు బాధ్యత ప్రభుత్వాలదే




## సమస్యల పరిష్కారం దిశగా పాఠ్య ప్రణాళికలు ఉండాలి

### ఎన్ఐఇపిఎ విసి సుధాంశు భూషణ్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచే ఉన్నత విద్యారంగంలో ప్రగతిశీల మార్పు దిశగా కలసి పనిచేయాలని జాతీయ విద్యా ప్రణాళిక, పరిపాలనా సంస్థ(ఎన్ఐఈపీఏ) ఉపకులపతి, ఉన్నత, వృత్తివిద్య విభాగాధిపతి ప్రొఫెసర్ సుధాంశు భూషణ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో రెండు రోజులపాటు జరగనున్న రాష్ట్రాల ఉన్నత విద్యా మండళ్ల సమావేశాల్లో భాగంగా గురువారం జరిగిన ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉన్నత విద్యా మండళ్ల ఛైర్మన్లు, వైస్‌ఛైర్మన్లతోపాటు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాంశు భూషణ్ మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాలు పెంపొందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని.. ఇందుకు సమాఖ్య వాద స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి పనిచేయాలన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ద్వారా ఉన్నత విద్యారంగంలో అనేక సంస్కరణలకు ఆస్కారం ఉందన్నారు. ఇందుకోసం ఉన్నత విద్యా మండళ్ళ, రాష్ట్ర విశ్వవిద్యాలయాలో సమన్వయం అవసరముంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యా మండళ్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నీతిఆయోగ్, జాతీయ విద్యా విధానం ద్వారా ప్రస్తుతం విద్యారంగంలో పోటీ సమాఖ్యవాదం నెలకొందని సుధాంశు అన్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో మల్టీపుల్ ఎంట్రీ, మల్టీపుల్ ఎగ్జిట్ సిస్టమ్ పాఠ్యప్రణాళిక అనే అంశంపై మాట్లాడుతూ సమస్యల పరిష్కార దిశగా పాఠ్య ప్రణాలికలు ఉండాలని సూచించారు. పరిశోధనలు, జ్ఞానానిన ఇందుకు వినియోగించాలన్నారు. మల్టీ ఎంట్రీ, ఎగ్జిట్ సిస్టమ్ విధానం గందరగోలంగా ఉందన్నారు. 3 ఏళ్ల డిగ్రీ నుంచి 4 ఏళ్ల డిగ్రీ కోర్సు విషయమై మరింత సమాచారం అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి స్వాగతోపన్యాసం చేస్తూ తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో సాధిస్తున్న ప్రగతిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మూలంగా ఉన్నత విద్యలో విద్యార్థినుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఆర్థిక, సామాజిక, కుటుంబ సమస్యలతో సహా డ్రాపౌట్లపై చర్చ జరగాలన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థి కేంద్రంగా కోర్సులు అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో క్రెడిట్, బకెట్ విధానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రాల ఉన్నత విద్యామండళ్ల సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నీఫాకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాల ఉన్నత విద్యా మండళ్ల చర్చించుకునేందుకు నేటికీ సరైన వేదిక లేదని పాలసీ పరిశోధనా, విద్యా కేంద్రం, నీఫా డైరక్టర్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ మిశ్రా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో పరివర్తన ఆహ్వానించదగినదని.. పరిశ్రమలు, ఉపాధి కేంద్రంగా పాఠ్యప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కార్యాదర్శి వాకాటి కరుణ అనానరు. డాటా సైన్స్, కట్టింగ్ ఎడ్జ్ సహా అధునాతన సాంకేతికతలు పాఠ్య ప్రణాళికలో భాగస్వామ్యం కావాలని సూచించాలని.. అప్పుడే విద్యార్థులను ఆకర్షించగలమన్నారు. పాలసీలను రూపొందించడంతోపాటు మేథో కేంద్రంగా ఉన్నత విద్యా మండలి పనిచేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం విద్యాశాఖ ఎలాంటి సహకారానైనా అందించడటానికి సిద్ధంగా ఉందని వాకాటి కరుణ స్పష్టం చేశారు. పలు అంశాల చర్చల అనంతరం సమావేశానికి హాజరైన ప్రతినిధులు టీ-హబ్‌ను సందర్శించారు.

## రేపు జెఎన్‌టియు 11వ స్నాతకోత్సవం

### 92,005 మంది విద్యార్థులకు పట్టాల పంపిణీ

### 46 మందికి గోల్డ్ మెడల్స్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొదటి సాంకేతిక విశ్వవిద్యాలయం అయిన జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్‌టీయూ) హైదరాబాద్ 11వ స్నాతకోత్సవం ఈ నెల 18న నిర్వహించనున్నారు. 11వ స్నాతకోత్సవంలో 92,005 మంది విద్యార్థులకు యూజీ, పీజీ, పీహెచ్‌డీ పట్టాలను పంపిణీ చేయనున్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తోపాటు రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ విసి కూడా స్నాతకోత్సవంలో పాల్గొననున్నారు. 92,005 మందికి పట్టాలతోపాటు వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 46 మంది విద్యార్థులకు బంగారు పతకాలు(గోల్డ్ మెడల్స్) పంపిణీ చేయనున్నారు. పట్టాల పంపిణీలో అత్యధికంగా 78,166 బీటెక్ పట్టాలు ఉన్నాయి. వాటితోపాటు బీఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్, ఎంఎస్సీ, పీహెచ్‌డీ, పీజీ డిప్లమా ఇలా మొత్తంగా 26 కోర్సుల్లో కలిపి మొత్తం 92,005 మందికి వివిధ డిగ్రీల పట్టాలను పంపిణీ చేయనున్నారు. 2021-22లో యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ యేడాది నిర్వహించిన సంగతి తెలిసిందే. 127 మంది విద్యార్థులు గేట్, జీపాట్, కాట్, నెట్, జీఆర్ఈ, టోఫెల్, ఐఈఎల్‌టీఎస్‌లో అర్హత సాధించారు.



విద్యుత్‌భవన్ వద్ద నిరసన తెలుపుతున్న పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

## కేంద్రం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే యత్నం మానుకోవాలి

### తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సదానందం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేసి కొందరు వ్యక్తులకు కట్టబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ పి.సదానందం అన్నారు. ఈ మేరకు ఉత్తం ప్రదేశ్‌లో విద్యుత్ కర్మచారి సంఘర్షణ సమితి పిలుపు మేరకు అక్కడి విద్యుత్ ఉద్యోగులు, ఇంజినీర్లు, 72 గంటల నిరవధిక సమ్మె చేపట్టారు. వీరికి మద్దతుగా గురువారం హైదరా బాద్‌లోని ఇంజనీర్స్ భవన్ వద్ద నిరసన తెలిపి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ ఎలాంటి ప్రైవేటీకరణ చేయమని గతేడాది డిసెంబర్ 3న చెప్పిన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం2- 800ఎండబ్ల్యూ సామర్థ్యం గల స్టేట్ జెన్‌కో పవర్‌ప్లాంట్లు అంపారా, ఒబ్రా దానికి సంబంధించిన ట్రాన్స్‌మిషన్‌లైన్‌లను కూడా ప్రవేట్‌కు ఇవ్వాలని చూ స్తుందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా 25 లక్షలమంది విద్యుత్ ఉద్యోగుల నుంచి తీవ్రంగా వ్యతిరేకత వస్తున్నందున కేంద్రప్రభుత్వం దొడ్డిదారిన రాష్ట్ర ప్రభుత్వాలచే ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందన్నారు. తక్షణమే కేంద్రప్రభుత్వం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలు విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. విద్యుత్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట్ నారాయణరెడ్డి, కిరణ్‌కుమార్, జనప్రియ, కిశోర్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, గోపాలకృష్ణ, పవన్‌కుమార్, శ్యామ్‌ప్రసాద్, తిరుపతి, భాస్కర్, పాషా, వెంకటేష్, విద్యాసాగర్, లక్ష్మీప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సెకండియర్ పరీక్షల్లో నాలుగు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

### 96 శాతం మంది విద్యార్థులు హాజరు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 4 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. గురువారం జరిగిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షకు 96.63 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం మొదటి సంవత్సరం వారికి ప్రారంభం కాగా.. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదలయ్యాయి. సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్ష జరిగింది. రాష్ట్రంలో 4,34,862 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా వారిలో 4,20,195 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.63 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గురువారం జరిగిన పరీక్షకు ఇంటర్ బోర్డు నుంచి వికారాబాద్, యాదాద్రి భువనగిరి, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు పరిశీలకులను పంపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. కరీంనగర్‌లో 3, వరంగల్‌లో ఒకటి మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదైనట్టు అధికారులు తెలిపారు. శుక్రవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరగనుంది.

## రంజాన్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలి

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మార్చి 16, ప్రభాతవార్త:** ముస్లింలు ఎంతో పవిత్రంగా జరపుకునే రంజాన్ పండుగకు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి రంజాన్ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకు ముస్లింలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. రంజాన్ పండుగలను పురస్కరించుకొని ముస్లింలు నెల రోజులపాటు ఉపవాసదీక్షలు చేపడతారని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు అత్తిలీ అరుణగౌడ్, జోనల్ కమిషనర్ రవికిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, జీఎంలు రమణారెడ్డి, హరిశంకర్, ఇఇలు సుదర్శన్, ఇందిరా, ఎలక్ట్రికల్ డిఈ శ్రీధర్, సుధీర్, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపి జ్ఞానేందర్‌రెడ్డి, వక్స్‌బోర్డు ఛైర్మన్ ఉల్లాఖాన్ హాజ్ కమిటీ ఛైర్మన్ సలీం, వక్స్ బోర్డు సీఈఓ ఖాజా మైనోద్దున్, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శానిటేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్.

## తప్పు చేయకుంటే ఇడి విచారణకు ఎందుకు భయం?: విజయశాంతి

**మన్సూరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** లిక్కర్ స్కామ్ సంబంధించి ఎంఎల్‌సి కవిత తప్పు చేయకుంటే ఇడి విచారణకు ఎందుకు జంకుతున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మాజీ ఎంపి విజయశాంతి ప్రశ్నించారు. మన్సూరాబాద్‌లో జరిగిన మహిళా దినోత్సవాలకు ఆమె ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రతి మహిళ తిరగబడాలి, పోరాడాలి, తెగించి కొట్లాడి అనుకున్నది సాధించాలన్నారు. రాష్ట్రంలో ఆడ పిల్లలకు రక్షణ కరువైందని, తప్పు చేసిన వాళ్లు బయట తిరుగుతున్నారని, కేసిఆర్ పాలన దుర్మార్గంగా తయారయిందన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో వృద్ధి చెందుతుంటే కల్వకుంట్ల కవిత మాత్రం లిక్కర్ స్కాంలో ఇరుక్కపోయారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబానికి ప్రజలు, కోర్టులు, ఇడిలు, సిబిఐలు అంటే గౌరవం లేకుండా పోయిందన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రముఖ మహిళలను శాలువతో సత్కరించారు.

బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయంలోకి రావడం దైవ నిర్ణయమని, మహిళలకు సాధికారత సాధించడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, నవజీవన్‌రెడ్డి, ప్రేమ్ ఈశ్వర్‌రెడ్డి, రాధ ధీరజ్‌రెడ్డి, చింతల అరుణ, కృష్ణవేణి, గీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించానన్నాడు.. వేరొకరితో పెళ్లికి సిద్ధమయ్యాడు

### మోసపోయిన యువతి ఆత్మహత్యాయత్నం

**రామచంద్రాపురం, మార్చి 16, ప్రభాతవార్త:** ఆరేళ్లుగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుందామని నమ్మించిన యువకుడు వేరే అమ్మాయితో వివాహానికి నిశ్చితార్థం చేసుకోవడంతో ప్రేమించిన అమ్మాయి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన రాచంద్రాపురంలో గురువారం జరిగింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రాపురానికి చెందిన వినూత్నేశ్వరీ అమీన్‌పూర్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు (ఎంపిపి) ఈర్ల దేవానంద్ రెండో కుమారుడు ఈర్ల ప్రశాం త్ గత ఆరేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పటేల్‌గూడలోని ఎల్లంకి కళాశాలలో బిటెక్ చదువుతుండగా వీరిద్దరి మధ్య ప్రేమ వికసించింది. ఇంతకాలం పెళ్లి చేసుకుంటానని హామి ఇచ్చిన ప్రశాంత్ ఇప్పుడు వేరే అమ్మాయితో శుక్రవారం ఎంగేజ్ మెంట్ చేసుకునేందుకు సిద్ధమయ్యాడన్నారు. విషయం తెలుసుకున్న వినూతేశ్వరి జీవితంపై విరక్తిచెంది ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు బాధితురాలిని పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా విషయం తెలుసుకున్న ప్రశాంత్ కుటుంబసభ్యులు ఆస్పత్రికి చేరుకుని బాధితురాలిని పరామర్శించారు. తాను ప్రశాంత్‌నే పెళ్లి చేసుకుంటానని ప్రశాంత్ కుటుంబ సభ్యులకు తేల్చిచెప్పేసింది. ప్రశాంత్ కుటుంబసభ్యులు తనకు అన్యాయం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని వినూతేశ్వరి మీడియాకు తెలిపింది.

**బాధితురాలికి అండగా ఉంటాం..**

వినూతేశ్వరి అధైర్యపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటూ న్యాయం చేస్తామని సంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ బాధితురాలికి భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు.

## రూ.4,071 కోట్ల పెట్టుబడులకు పవర్ గ్రిడ్ ఆమోదం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ బోర్డు దేశంలోని రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల నిమిత్తం దాదాపు 4,071 కోట్ల రూపాయల మేర పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇటీవల జరిగిన పవర్ గ్రిడ్ బోర్డు ఆఫ్ డైరక్టర్ల సమావేశంలో వీటికి సంబంధించి ఆమోదం తెలిపినట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికవర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు విండ్ ఎనర్జీ జోన్, సోలార్ ఎనర్జీ జోన్‌లో పార్ట్ ఎ, పార్ట్ బి కింద 3,546.94 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది. నవంబరు 2024 సంవత్సరం నాటికి కమిషన్ చేయబడే ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌ను బోర్డు అంగీకారం తెలిపింది. అలాగే 524.04 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈస్టర్న్ రీజియన్ ఎక్స్‌పాన్షన్ స్కీమ్‌ని కూడా ఆమోదించింది. ఇది నవంబరు 2025 సంవత్సరం నాటికి ప్రారంభించబడుతుందని తెలియచేశారు.

## పెరిగిన పశు సంవర్థక స్థూల విలువ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణలో పశు సంవర్థక రంగానికి చెంది స్థూల విలువలో పెరుగుదల చోటు చేసుకుంది. తొమ్మిదేళ్ల కాలంలో పశువుల ద్వారా జోడించిన స్థూల విలువ (జివిఎ) రెండు రెట్లు పెరిగింది. సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం 2014-15 సంవత్సరంలో స్థూల విలువ 29,282 కోట్ల రూపాయలు ఉండగా, 2022-23 నాటికి అది 1,03,895 కోట్లకు పెరిగింది. వాస్తవానికి 2012 నుండి 2019 మధ్య రాష్ట్రంలో పశువుల జనాభా 22 శాతం వృద్ధితో 26.7 మిలియన్ల నుండి 32.6 మిలియనట్లకు పెరిగింది. దేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో పశు సంపద పెరుగుదలలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండగా, తదుపరి స్థానంలో పశ్చిమబెంగాల్ ఉంది.

## పాల ధర లీటరుకు రూ.2 పెంపు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ, తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల్లో సరఫరా అవుతున్న పాల ధరను పెంచుతూ విశాఖ డెయిరీ నిర్ణయించింది. ఈ పెంచిన రేట్లు గురువారం నుండి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచినట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. పెరిగిన ధరలో టోన్డ్ మిల్క్ 500 మిల్లీలీటర్ల ధర 26 రూపాయల నుండి 27 రూపాయలకు చేరింది. డబుల్ టోన్డు 500 మిల్లీలీటర్ల ధర 24 రూపాయల నుండి 25 రూపాయలకు, గంగా 500 మిల్లీలీటర్లు 27 రూపాయల నుండి 28 రూపాయలకు, ఫుల్ క్రీమ్ పాల ధర 500 మిల్లీలీటర్లు 30 రూపాయల నుండి 32 రూపాయలకు పెంచింది. పెరిగిన మేత, పాల సేకరణ, నిర్వహణ ధరల కారణంగా పాల ధరలు పెంచాల్సి వచ్చిందని వివరించింది.



వాటర్ బోర్డు ఎండి దానకిషోర్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న వాటర్‌వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెంగాణ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్

## వాటర్‌బోర్డు ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియాకు చర్యలు

### వాటర్ బోర్డు ఎండి దానకిషోర్ హామీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 16, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ సెట్లింగ్ ట్యాంక్‌లో పడి పోయిన వాటర్‌బోర్డు ఉద్యోగి ఎ.బాబురావు కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించేలా చర్యలు తీసుకుంటానని హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్ హామీ ఇచ్చారు. గురువారం వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ నేతృత్వంలో సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.రాజరెడ్డి, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సయ్యద్ అక్తర్ ఆలీ, లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి బి.జైరాజ్ తదితరులతో కూడిన ప్రతినిధి బృం దం వాటర్‌బోర్డు ఎండిని కలిసి సమస్యలతో కూడినవినతిపత్రాన్ని సమర్పించింది. మృ తుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బాబురావుకు ఇవ్వాల్సిన బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని, రిజర్వాయర్లు, సరస్సులు, ఫిల్టర్‌బెడ్‌లు, మురుగునీటిపారుదల ఎలక్ట్రికల్ పంప్ గదులకు సంబంధించిన పనులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికి తక్షణమే సరైన భద్రతా పరికరాలను అందించాలని, రిజర్వాయర్ల చుట్టూ ఉన్న సీసీటీవీ కెమెరాలకు మరమ్మతులు చేయించాలని కోరారు. ఫలితంగా ఏ ఉద్యోగికి ఎటువంటి ప్రాణాంతక సంఘటనలు జరగవన్నారు. ఉద్యోగి మృతి సంఘటనపై డైరెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో కమిటీ ఏర్పా టుచేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. గతంలో 2022 అక్టోబరు 28న ఇ అండ్ ఎం సెక్షన్ ఉద్యోగి ఎస్.నవీన్‌కుమార్ విధులు నిర్వహిస్తుండగా ఎన్‌టిఆర్ నగర్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మరణించిన విషయాన్ని ఎండికి వివరించారు. ఇకముందు ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## దేశ సమైక్యతకు విఘాతం కలిగిస్తున్న బిజెపి

### మీడియా సమావేశంలో ఆ పార్టీ తీరును ఎండగట్టిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

### వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌తో కలిసే పోటీ చేస్తాం

**షాద్‌నగర్, మార్చి 16, ప్రభాతవార్త :** ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుతో దేశ సమైక్యతకు విఘాతం కలిగేలా ఉందని, రాజ్యాంగాన్ని పక్కన బెట్టి మనువాదాన్ని తెరపైకి తీసుకువస్తుందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో పార్టీ జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఉస్మానియా ప్రొఫెసర్ ఖాసింలు హాజరయ్యారు. అంతకుముందు సాంబశివరావు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... దేశ సమగ్రతను, ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న బీజేపీ దేశంలో మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తే తీవ్రప్రమాదం ఏర్పాడుతుందన్నారు. ఆ పార్టీని గద్దె దించాలంటే బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దుతు తెలిపామని, రాబోయే ఎన్నికల్లో సహితం ఆ పార్టీకీ మద్దతు తెలుపుతూ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని విచ్చలవిడిగా అధికార దుర్వినియోగం చేస్తుందని ఆయన మండి పడ్డారు. ఎమ్మెల్సీ కవిత, సిసోడియా లాంటి వారిపై చట్టం తన పని తాను చేయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డు పడి రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. బెదరింపులతో రాష్ట్ర ప్రభుత్వాలను లొంగదీసుకోవాలను కోవడం బీజేపీ మూర్ఖత్వం అని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ఎంపీలు 58 మంది, ఎమ్మెల్యేలు 170 మంది అవినీతి అక్రమాల్లో కూరుకు పోయారని ఇవి కేంద్ర ప్రభుత్వా నికి కనిపించడం లేదని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికే 9 రాష్ట్రాల్లో బీజేపీ పార్టీ అక్రమంగా, అన్యాయంగా ప్రభుత్వాలను కూలగొట్టించి దొడ్డి దారి పాల నకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. భవిష్యత్తులో కేంద్రం పెద్దలు, మోడి కూడా జైలు ఊచలు లెక్క పెట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. 9 సంవత్స రాల్లో గాలి జనార్దన్‌రెడ్డి, యెద్యూరప్ప వంటి వారు ఎందరో ఆర్థిక సంపదలు కొల్లగొట్టారని, వారిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




సమావేశంలో మాట్లాడుతున్న కాచం రమేష్, ఆయూష్ తదితరులు

## బిఎల్ సంతోష్‌జీ కనబడటం లేదని పోస్టర్లు వేయడం హాస్యాస్పదం

### ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం రమేష్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కొనుగోలు కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న బిఎల్ సంతోష్‌జీ కనబడటం లేదని పోస్టర్లు వేయడం హాస్యాస్పదం అని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కాచం రమేష్, దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జి ఆయూష్ అన్నారు. బిఎల్ సంతోష్ ఢిల్లీలోనే ఉన్నారని ఆయన ఎక్కడికి వెళ్లలేదని వారు స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ ప్రముఖ్‌లు దేశం, ధర్మం కోసం ఏమీ ఆశించకుండా పనిచేస్తున్నారని, అలాంటి వారిలో బిఎల్ సంతోష్‌జీ ఒకరన్నారు. అలాంటివారిపై నిందలు మోపడం, వాల్‌పోస్టర్లు వేయడం సరైంది కాదని దీన్ని ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గురువారం బర్కత్‌పురాలోని కేశవ్‌నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల హరియాణా రాష్ట్రం పానిపట్టు సమీపంలోని పట్టికళ్యాణ గ్రామ వికాస్ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ అఃలభారత ప్రతినిధి సభ జరిగిందని, ఈ సమావేశంలో చేసిన తీర్మానాలను వెల్లడించారు. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ బలోపేతం చేస్తున్నామన్నారు. తెలంగాణకు స్వరాజ్యం సిద్ధించి ఈ యేడాది సెప్టెంబర్ 17కు 75 యేళ్లు నిండుతున్న సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలల్లో జాతీయ జెండాలను ఎగురవేయడం, సమర యోధుల కుటుంబాలను సన్మానిస్తున్నామని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్‌కు 2874శాఖలు ఉన్నాయని .వీటిని 10 వేలుకు పెం చాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ, దేశభక్తి గ్రామాల అభివృద్ధి, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిరోధించడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. చేతివృత్తులను ప్రోత్సహించడం, కుటుంబవిలువలను పెంపొందించడం లక్ష్యంగా ముందుకు సాగుతు న్నామని వారు అన్నారు. జైన మత స్థాపకుడు వర్తమాన మహావీరుడి వర్ధంతిని ఆర్యసమాజ్ వ్యవస్థాపకులు స్వామి దయానంద సరస్వతి 200వ జయంతి వేడుకలు.. ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం చేసి 350ఏళ్లు నిండుతున్న సందర్భంగా పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం

**సత్తెనపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకించారు. సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటును అభినందించారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను జీవితంలో ఎప్పుడు మర్చిపోవద్దని విద్యార్థులకు మార్కెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబురావు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఈఓ సన్నీ, ప్రిన్సిపాల్ డి.వి.కృష్ణకుమారి, ఇన్‌చార్జి విజయ్, కిరణ్, ఎస్.కిరణ్, సైదాబి, నీలిమా, పిఈటిలు కె.కిరణ్, షేక్.మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యునిగా సయ్యద్ అబ్దుల్ రహీం

**క్రోసూరు, మార్చి 16 ప్రభాతవార్త :**
పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యునిగా మండలంలోని దొడ్లేరు గ్రామానికి చెందిన సయ్యద్ అబ్దుల్ రహీం నియమితులయ్యారు. రాష్ట్ర చీఫ్ వక్ఫ్‌బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి ఎల్.అబ్దుల్ ఖాదిర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బోర్డు కమిటీ సభ్యులు అబ్దుల్ రహీం మాట్లాడారు. తనకు బాధ్యతలు అప్పగించిన పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రహీం నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# 18న ఉచిత మెగా వైద్య శిబిరం

**బెల్లంకొండ, మార్చి 16 ప్రభాతవార్త :**
కాటూరి మెడికల్ కాలేజ్, మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18వతేదీ శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. గ్రామ సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతి, పిఎస్‌కె మస్తాన్‌షరీఫ్, గ్రామ పెద్దల సహకారంతో శిబిరం నిర్వహించబడుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో బిపి, షుగర్, గ్యాస్ట్రో, గుండె, కిడ్నీ, కంటి, ఎముకల, కీళ్ళ నొప్పులు, చర్మ, చెవి, ముక్కు, గొంతు, శ్వాసకోశ వ్యాధులకు, మానసిక వ్యాధులకు, చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, ఇసిజి, 2డి-ఇకో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**అచ్చంపేట, మార్చి 16 ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు మండల వైకాపా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి విగ్రహ సెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి గ్రామ సర్పంచ్ కంబాల వీరబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ శ్రీరాములు ఆశయాలను నెరవేర్చాలని, ఆయన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు చిలక చంద్రయ్య, వైస్ ఎంపిపి బాబు, అంబటి నారాయణ, సుంకర శ్రీనివాసరెడ్డి, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.



# వాడవాడలా పొట్టి శ్రీరాములు జయంతి

**సత్తెనపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :**
**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...** గాంధీచౌక్ నందు పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఆత్మకూరి వెంకట చెంచయ్య, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ఎస్.మధుసూదనరావు, విశ్వేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, ఎం.సుబ్బారావు, రెడ్డి సురేష్, రెడ్డి శ్రీనివాసరావు, కూరపాటి శంకర్, సింగారయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు.



**టిడిపి కార్యాలయంలో...** టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు చౌటా శ్రీనివాసరావు, బత్తుల చంద్రశేఖర్, రామకృష్ణ, అజయ్, లోకేశ్వరరావు, రామ్మోహన్, స్వామి, రమణ, శివప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాషాప్రయుక్త రాష్ట్రాలకు ఆయన ఆద్యుడని తెలియజేశారు.



**బిజెపి ఆధ్వర్యంలో...** పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని బిజెపి నాయకులు దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.శంకరరావు, గంటా విజయభాస్కరరెడ్డి, మల్లికార్జునరావు, కోటేశ్వరరావు, రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

**పెదకూరపాడు, మార్చి 16 ప్రభాతవార్త :** పేదల పాలిట పెన్నిధి సిఎం సహాయనిధి అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నియోజకవర్గంలో 17 మందికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. వైద్యానికి ఖర్చు చేయలేని పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి పెన్నిధిగా ఉంటుందని నంబూరు శంకరరావు అన్నారు. లబ్ధిదారులకు చెక్కుల ద్వారా రూ.11.85 లక్షలు అందించారు. అనారోగ్యంతో బాధపడే వారు, వైద్యానికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారు సాయం కోసం సిఎం సహాయనిధి ఉందన్నారు.



# వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా ఖాశిం షరీఫ్

**పెదకూరపాడు, మార్చి 16 ప్రభాతవార్త :**
పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సహకారంతో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా షేక్.ఖాశిం షరీఫ్ నియమితులయ్యారు. ఆయనకు పలువురు మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులైన షరీఫ్‌ను వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా నియమించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖాశిం షరీఫ్ మాట్లాడుతూ తనకు గుర్తింపు ఇచ్చిన వైకాపా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వైకాపా పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని తన నియామకం మరోసారి రుజువు చేసిందని ఖాశిం షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల కోటేశ్వరరావు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నేటితో ముగియనున్న అకడమిక్ ఎగ్జిబిషన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి16, ప్రభాతవార్త:** వర్సిటీలో నిర్వహిస్తున్న అకడమిక్ ఎగ్జిబిషన్ రెండో రోజు విద్యార్థులు చేసిన పలు ప్రదర్శనలు ఎంతో ఆకర్షించాయి. విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు వినూత్నంగా సాగాయి. పలు అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు ఎంతో వినూత్నంగా సాగాయి. శాస్త్ర, సాంకేతిక, సామాజిక, చారిత్రక, పర్యాటక అంశాలను ప్రాతిపదికగా సాగిన ప్రదర్శనలు పలు నూతన అంశాలను సమాజానికి చాటాయి. ఆర్ట్స్, సైన్స్, ఆర్కిటెక్చర్, కళాశాలలలకు చెందింది పలు విభాగాలు చేసిన ప్రదర్శనలు విద్యార్థుల్లో మేధస్సును పెంచాయి. ప్రస్తుత సమాజంలో మానవుడు ఉపయోగిస్తున్న ఇన్ఫర్‌మేసన్ టెక్నాలజీ సమాజానికి ఏ ఇధంగా ఉపయోగపడుతుందో దానిని మరింత సద్వినియోగం చేసుకుంటే ఏ విధమైన ప్రయోజనాలు పొందవచ్చు అనే అంశాలపై కొన్ని కళాశాలలు, విభాగాలు వారివారి ప్రదర్శనల్లో చూపాయి. సహజవనరులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, దాని ద్వారా ఆర్థిక, పరిశోధన, విద్యాపరమైన ఉపయోగాలు ఎలా పొందవచ్చు అనే అంశాలను విద్యార్థులు చూపారు. ఆర్ట్స్ కళాశాలకు చెందిన విభాగాలు పలు చారిత్రక అంశాలను, జాతీయ నాయకులకు సంబందించిన జీవిత చరిత్రలను, వారి ఖ్యాతిని చాటుతూ ఏర్పాటుచేసిన ప్రదర్శనలు పాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా వీక్షించడం గమనార్హం. అలాగే సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవశ్యకతను వివరిస్తూ పలు ప్రయోగాలు విద్యార్థులు చూపారు. పిఎస్‌ఎల్‌వి మిసైల్, అంతరిక్ష ప్రయోగాలు, డిజిటల్ కమ్యూనికేషన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పరిజ్ఞానం, ఎకో టూరిజం, క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా డిజిటల్ టేరిజం, మన సంస్కృతి, సంప్రదాయాలు, పురాతన ఆలయాలు, గ్రీకుల కాలం నాటి కట్టడాలు వినూత్నంగా సాగాయి. ఆరోగ్య ఆవశ్యకతను తెలియజేస్తు సిపిఆర్, యోగా, మెడిటేషన్, వ్యాయామం, సంస్కృతిలో భాగమైన తోలుబొమ్మలాటలు, ప్రయోగాలు ఆకట్టుకున్నాయి.

**ప్రత్యేక ఆకర్షణగా వాట్సాప్ క్విజ్**

ఇన్ఫర్‌మేషన్ అండ్ కమ్యూనికేషన్ డెస్క్ నిర్వహిస్తున్న వాట్సాప్ క్విజ్, బెస్ట్ సెల్ఫీ కాంటెస్ట్, సోలగన్ కాంపిటీషన్‌కు విశేష స్పందన లభించింది. ప్రతీ గంటకు మైక్ ద్వారా ఒక ప్రశ్నను చెప్పి దానికి జవాబును నిర్వహకుల వాట్సాప్‌కు పంపే పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గంట తరువాత సరైన జవాబులు పంపిన వారిలో లక్కీడిప్ ద్వారా విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తున్నారు.

**అనూహ్య స్పందన**

రెండు రోజు అకడమిక్ ఎగ్జిబిషన్‌కు అనూహ్య స్పందన లబించింది. దాదాపు 15,800మందికి పైగా విద్యార్థులు, సందర్శకులు వీక్షించినట్లు ఎగ్జిబిషన్ కోఆర్డినేటర్ ఆచార్య కె.మధుబాబు తెలిపారు.18 పాఠశాలలు, 7కళాశాలలు ఉన్నాయి. రెండవ రోజు వీసి ఆచార్య పి.రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి కె.సునీత,పాలకమండలి సభ్యులు సరస్వతీ రాజు అయ్యర్, ఆచార్యులు ఉదయకుమార్, చెన్నారెడ్డి, నాగరాజు, తదితరులు స్టాల్స్‌ను సందర్శించారు. శుక్రవారం మధ్యాహ్నంతో ఎగ్జిబిషన్ ముగుస్తుందని మధుబాబు తెలిపారు. మధ్యాహ్నం 3.30.గం.లకు జరిగే ముగింపు కార్యక్రమంలో ఉత్తమ స్టాల్స్‌కు బహుమతులు అందజేయనున్నామని చెప్పారు.





















# హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ

**సత్తెనపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గురువారం అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువ గల కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ హాస్పటల్‌కు అవసరమైన పరికరాలను, సౌకర్యాలను అందించేందుకు అభివృద్ధి కమిటీ ఎంతో సహకారం అందజేస్తుందన్నారు. ఫిజియోథెరపి విభాగంలో కొత్త పరికరాలను హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ప్రారంభించారని తెలియజేశారు. ఆపరేషన్ అనంతరం కళ్ళజోళ్ళు అవసరమైన వారికి అందించామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణరావు, ఆర్‌ఎంఓ శోభారాణి, చంద్ర, జీవన్‌జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పొట్టి శ్రీరాములుకు నివాళులు

**క్రోసూరు, మార్చి 16 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని దొడ్లేరు గ్రామంలో గురువారం పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష కోసం కృషి చేసిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం ఎప్పటికీ వృధా కాదన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస వంటి ఆశయాల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి అన్నారు. పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాషా, సాంబశివరావు, సలాం, జాను, విష్ణుమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 5వ తరగతి - ఇంటర్ ప్రవేశ పరీక్షలు

**అచ్చంపేట, మార్చి 16 ప్రభాతవార్త :** ఏపి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 5వ తరగతి, ఇంటర్ ప్రవేశానికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు శాంతి విశాల, ప్రిన్సిపాల్ దాసరి ప్రభాకర్‌లు గురువారం తెలియజేశారు. మొత్తం సీట్లు 5వ తరగతిలో 80 ఉన్నాయని, ఇంటర్మీడియట్‌లో 80 సీట్లు ఉన్నాయన్నారు. ఎస్సీలకు-60, బిసిసి-10, ఎస్.టి.-5, బిసి-4, ఓసి-1 కేటాయించారని తెలియజేశారు. పరీక్ష ఏప్రిల్ 23వతేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, అమ్మఒడి, కంప్యూటర్ విద్య, పోషకాహారంతో కూడిన భోజనం, క్రీడలు విద్యార్థులకు అందిస్తామని వారు తెలియజేశారు. వివరాలకు : 9704550072 నెంబర్ సంప్రదించాలని కోరారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి

**గుంటూరు విద్య, మార్చి 16, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి జనసేన గుంటూరు నగర పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించుకొని అనంతరం హిందూ కళాశాల వద్దగల శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేరెళ్ళ సురేష్ మాట్లాడుతూ భాషా సంయుక్త రాష్ట్రాలకు అధ్యుడు పొటి ట్ర శ్రీరాములే అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం 59రోజులు కఠిన ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియడారు. ఈ కార్యక్రమంలో గుంటూరుజిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, గుంటూరు నగర ఉపాధ్యక్షుడు చింతా రేణుకరాజు, గుంటూరు నగర ప్రధాన కార్యదర్శి చామర్తి ఆనంద్‌సాగర్, గుంటూరు నగర కార్యదర్శులు, గుంటూరు నగర సంయుక్త కార్యదర్శులు, డివిజన్ అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 89వ జయంతి ఉత్సవాలు

**గుంటూరు విద్య, మార్చి 16, ప్రభాతవార్త :** భీమ్ భారత్ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షిరామ్ 89వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏసి కళాశాల ఎదురుగా ఉన్న మాన్యశ్రీ కాన్షిరామ్ విగ్రహానికి దళిత బహుజన నాయకులు, బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జి.ఆర్.భగత్‌సింగ్, భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్, ఎసీ ్స, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తిప్పాబత్తిన గోవిందు, భీమ్ భారత్ ర్రాష్ట నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్, రావినూతల కమలకుమారి, బీమ్‌భారత్ జిల్లా నాయకులు ఎర్రగుంట్ల సుజాతరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ దళితులు రాజ్యాధికారంలోనికి వచి ్చనప్పుడే కాన్షీరామ్ కలలు నిజమవుతాయని, ఆ దిశగా రాజ్యాధికారం సాధించే వైపుగా దళిత బహుజనులు ఆలోచనాత్మకమైన అంబేడ ్కరిజంతో ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దళిత బహుజనులలో రాజకీయ చైతన్యం తీసుకురావడంలో మాన్యశ్రీ కాన్షిరామ్ కృషి ఎనలేనిదని ప్రకాష్ పేర్కొన్నారు.

# ఆస్తి పన్నుపై వడ్డీమాఫీ

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 16, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థకు చెల్లించాలి ్సన ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలం పను ్నలపై వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జీవోఎంఎస్ 34 విడుదల చేసింది. కనుక పన్ను బకాయిదార్లు ఈ అవకాశాని ్న సద్వినియోగంచేసుకోవాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి గురువారం తెలిపారు.

# ఘనంగా అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతి

**పెదనందిపాడు, మార్చి 16, ప్రభాతవార్త :** అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు 123వ జయంతిని పెదనందిపాడు శాఖాగ్రంధాయంలో గురువారం గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటుచేయబడిన సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల సాధన కొరకు జీవితాంతం కృషిచేసిన మహానీయుడు పొటి ట్ర శ్రీరాములు అని ఆయన జీవితంలోని నిరాడంబరత, త్యాగగుణం, కార్యదీక్ష పట్టుదలను విద్యార్థులు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములును భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని, తెలుగుజాతి ఉన్నంతవరకు వారి త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు గారపాటి రమేష్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. కార్యక్రమంలో దేవరపల్లి రాంబాబు, కట్టా రామరాజు, విజేందర్‌రావు, దాసరి శివ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# హైందవశక్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తుళ్లూరు, మార్చి16, ప్రభాతవార్త:** ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు హైందవశక్తి వ్యవస్థాపకులు శేడింబి ప్రసాద్ తెలిపారు. గురువారం తుళ్లూరు మండల పరిధిలోని లింగాయపాలెం గ్రామంలో హైందవశక్తి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు ఉచితంగా చేసి.. మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవను పెంపొందించుకుంటే సమాజం మరింత ముందుకు వెళుతుందని శేడింబి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుంభా చంద్రాస్, గుంటూరు జిల్లా అధ్యక్షులు కాకర్ల వీరేంద్ర కుమార్, తుళ్లూరు మండల ప్రతినిధి లంబు అశోక్, డాక్టర్ సతీష్ శ్రీవత్సవ తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్‌కు ఈ స్టార్‌క్రికెటర్లు దూరం!




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఐపిఎల్ మరికొన్ని రోజుల్లో మొదలవుతోంది. 31వ తేదీ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య తొలి మ్యాచ్‌జరుగుతుంది. అన్ని ఫ్రాంచైజీలు ఈ లీగ్‌కోసం రెడీ అవుతున్నాయి. కొందరు కీలకమైన ఆటగాళ్లు మాత్రం ఈసారి పిఎల్‌కు దూరం అయ్యారు. ఈఆటగాళ్లు వివిధ కారణాలతో ఐపిఎల్ 2023కి దూరం అవుతున్నారు. టీమిండియా స్టార్లు రిషబ్‌పంత్, జస్‌ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్‌తోపాటు ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్‌జాక్స్ కూడా దూరం అవుతున్నవారి జాబితాలో ఉన్నారు. బంగ్లాతో జరిగిన వన్డేసిరీస్‌లో గాయపడిన విల్‌జాక్స్ ఈ ఏడాది ఐపిఎల్‌కు దూరం అవుతున్నట్లు తేలింది. వెన్నునొప్పితో శస్త్రచికిత్స చేయించుకున్న బుమ్రా మరికొన్ని నెలలపాటుక్రికెట్‌కు దూరం కాకతప్పదు. ఈక్రమంలోనే ఆతడు ఐపిఎల్‌కు దూరం అవుతున్నాడు.

గత ఏడాదిచివరిలోన్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కోసం ఇంటికి వెళుతూ కారు ప్రమాదానికి గురైన టీమిండియా కీపర్‌బ్యాటర్ రిసబ్‌పంత్ పూర్తిగా కోలుకోలేదు. కాళ్లకు పలు శస్త్రచికిత్సలుచేసారు. ఈక్రమంలోనే ఆతడు ఈ ఏడాద ఐపిఎల్ ఆడటంలేదని ఢిల్లీ కేపిటల్స్ మేనేజ్‌మెంట్‌తెలిపింది. ఆతనిస్థానంలో ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు జట్టుపగ్గాలు అప్పగిస్తోంది. ఇక టీమిండియా యంగ్‌ప్లేయర్ శ్రేయస్ అయ్యర్‌కూడా ఈ జాబితాలో చేరాడు. గవాస్కర్‌ట్రోఫీలో నాలుగో టెస్టు ఆడుతున్న సమయంలో ఆతనికి మరోసారి వెన్నునొప్పిరావడంతో ఆటకు దూరం అవుతున్నాడు. ఇందుకోసం మరో కెప్టెన్‌కోసం కోల్‌కత్తా నైట్‌రైడర్స్ అన్వేషిస్తోంది. మొత్తంగా జస్‌ప్రీత్‌బుమ్రా, రిషబ్‌పంత్, కైల్ జెమీసన్, ఝైరిచర్డ్‌సన్; ప్రసిద్‌కృష్ణ, విల్‌జాక్స్‌లు దూరంకాగా అదే జాబితాలో జానీ బెయిర్‌స్టో, అన్రిచ్‌నోర్జే, శ్రేయస్ అయ్యర్ తదితరులు చేరుతున్నారు.



### ప్రపంచ బాక్సింగ్ పోటీల్లో

# నిఖత్‌జరీన్ బోణీ

### అజర్‌బైజాన్ బాక్సర్‌పై గెలుపు

**న్యూఢిల్లీ, మార్చి 16:** బాక్సింగ్ ఛాంపియన్‌ప్రపంచపోటీల్లో తెలంగాణ మహిళా బాక్సర్ నిఖత్‌ఝరీన్ బోణీ చేసింది. 50 కిలోల విభాగంలో అజర్‌బైజాన్‌కుచెందిన ఇస్మయిలోవా అనఖానిమ్‌ను చిత్తుచేసి రౌండ్ ఆఫ్ 32లోకి ప్రవేశించింది. మ్యాచ్‌మ ఒదలుకాగానే తన పంచ్‌ల వర్షం కురిపించిన నిఖత్ ఎక్కడాప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వలేదు. తొలిబౌట్‌లోనే ఆధిపత్యంచూపించిన నిఖత్ ఇస్మయిలోవా మొహంపై పంచ్‌లతో దాడిచేసింది. అయితే రిఫరీ అడ్డుకుని ఆర్‌ఎస్‌సికింద నిఖత్ గెలిచినట్లుప్రకటించాడు. రిఫరీ స్టాప్స్ కంటెస్ట్(ఆర్‌ఎస్‌సి)కింద జరీన్‌ను గెలిచినట్లేప్రకటించాడు. ఇక 32వ రౌండ్‌లో ఆఫ్రికాకు చెందిన రౌమైసా బౌలమ్‌ను ఎదుర్కొనబోతోంది. మరోవైపు సాక్షి కూడా కొలంబియాకు చెందిన మారియాను 5:0తో చిత్తుచేసింది.

# వన్డే తొలిమ్యాచ్‌కు ఓపెనర్లు వాళ్లే!

### క్లారిటీ ఇచ్చిన కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**ముంబయి:** ఆస్ట్రేలియా భారత్ జట్లమధ్య జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలిమ్యాచ్ వాంఖడే స్టేడియంలో శుక్రవారం ప్రారంభం అవుతోంది. బావమరిది పెళ్లి కావడంతో కెప్టెన్ రోహిత్ శర్మ తొలివన్డేకు దూరం అయ్యాడు. ఈక్రమంలో టీమిండియాకు హార్ధిక్ పాండ్యా కెప్టెన్సీ పగ్గాలుచేపట్టాడు. తొలి వన్డేలో జట్టుకు శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు ఓపెనర్లుగావస్తారని తెలిపాడు. ఈమ్యాచ్‌లో వరుసగా గిల్, కిషన్‌ఓపెనర్లు కాగా మూడో స్థానంలో కోహ్లి తర్వాత వరుసగా సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా బ్యాటింగ్‌చేసే అవకాశం ఉంది. అయితే వెన్నునొప్పితో బాధపడుతున్న శ్రేయస్ స్థానంలో ఎవరన్నది చెప్పలేదు. జూన్‌నెలలో జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆతడు ఆడే అవకాశం కూడా లేకపోలేదని అన్నాడు. టెస్టు జట్టులోస్థానం కోసం తను కనీసం 10శాతం కూడా కష్టపడలేదని, అలాంటపుడు తనకు ఛాన్స్ ఇవ్వడం కరెక్ట్‌కాదన్నాడు. తాను ఎథికల్‌గా చాలా బలమైన విలువలతో ఉంటానని చెప్పాడు. జట్టు అక్కడివరకూ చేరడానికినేను 10శాతం కాదు కనీసం ఒక్కశాతంకూడా ఏంచేయలేదు. అలాంటప్పుడు వేరేవాళ్లస్థానం నేను తీసుకోవడం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదు. టెస్టుల్లో ఆడాలని నేను అనుకుంటే కష్టపడి జట్టులో చోటుసాధిస్తా, అలాజరిగేవరకూ టెస్టులకు నేను అందుబాటులో ఉండనని క్లారిటీ ఇచ్చాడు.



# రన్‌మెషీన్‌ను ఊరిస్తున్న అవార్డులు!

**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగిన గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్టులోకోహ్లి శతకంతో రాణించాడు. ఈ క్రమంలోనే వన్డేసిరీస్‌కోసం కూడా సిద్ధం అవుతున్నాడు. ఈ సిరీస్‌లో కోహ్లికి కొన్ని అవార్డులు అడుగుదూరంలో ఉన్నాయి. అహ్మదాబాద్ టెస్టులో ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అందుకున్న కోహ్లి వన్డే సిరీస్‌లో కూడాచెలరేగుతాడని ఫ్యాన్స్ అంటున్నారు. ఒక్కమ్యాచ్‌లో అయినాకోహ్లికి ప్లేయర్ ఆఫ్‌దిమ్యా చ్ దక్కితే అతనుఅరుదైన ఘనతసాధిస్తాడు. ఆసీస్‌పైఅత్యధికంగా అవార్డులుఅందుకున్న క్రికెటర్లలోకోహ్లి రెండోస్థానంలో ఉంటాడు. ఆహ్మదాబాద్ టెస్టులో వచ్చిన అవార్డు ఆసీస్‌పై కోహ్లికి తొమ్మిదో అవార్డు. మరొక్క అవార్డు అందుకుంటే వివ్‌రిచర్డ్స్,ఇయాన్‌బోథమ్‌లతో సమానంగా పది ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డులతో జాయింట్ సెకండ్ ర్యాంక్‌లో ఉంటాడు. ఈజాబితాలోసచిన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఆసీస్‌పై ఏకంగా 17 అవార్డులు గెలిచాడు. కాగా అహ్మదాబాద్‌లో కోహ్లి75వ సెంచరీచేసాడు.ఇకవన్డేలవరకే తీసుకుంటూ కంగారూలపైకోహ్లి ఎనిమిదిసెంచ రీలుచేసాడు. మూడు వన్డేల్లో ఒక్కసెంచరీచేసినా ఆసీస్‌పై అత్యధిక సెంచరీలుచేసిన ఆటగాడిగా సచిన్‌రికార్డు సమంచేస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 13వేల పరుగుల మైలురాయిని అందుకోడానికి కోహ్లి చేరువలో ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లి 262 వన్డేల ఇన్నింగ్స్‌లో 12,809 పరుగులతోఉన్నాడు. ఈ సిరీస్‌లో 191 పరుగులుచేస్తే 13 వేల పరుగులు రికార్డుకూడా అందుకుంటాడు.

# ధోనీ రిటైర్మెంట్‌పై రైనా టీజర్!




**ముంబయి:** భారత మాజీ కెప్టెన్ మహీంద్రసింగ్‌ధోనీ ఇంటర్నేషనల్‌క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచాయి. కానీ ఐపిఎల్‌లోమాత్రం ఈ కెప్టెన్‌కూల్ ఇంకా కొనసాగుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌జట్టుని 4సార్లుటైటిల్ విజేతగానిలిపివేధోనీ ఐపిఎల్ 2023సీజన్‌కోసం ప్రస్తుతం చెన్నైలో టీమ్‌తోకలిసి ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ధోనీ కూడా ఐపిఎల్ రిటైర్మెంట్‌ప్రకటన చెన్నైలోని చేపాక్‌స్టేడియంలోనే చేస్తాడని సంకేతాలిచ్చాడు. కరోనా కారణంగా 2019 తర్వాత మళ్లీ ఈ ఏడాది చేపాక్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌లు ఆడుతున్నది. ధోనీ రిటైర్మెంట్ రూమర్లపై మాజీ క్రికెటర్ సురేష్ రైనా స్పందించాడు. జట్టుతోపాటు ఇద్దరూ ఆడారు. రైనా ధోనీ ఫ్యామిలీ ఫ్రెండ్, ధోనీ కూతురు జీవాపుట్టినపుడు తొలుత రైనాకి చెప్పిన దోనీ భార్యసాక్షి ఆతర్వాత దోనీకిచెప్పమంది. ధోనీ,జడేజా,రైనాలు చాలాకాలం ఆప్తమిత్రుల్లాగా మెలిగారు. రెండేళ్లక్రితం చెన్నై జట్టులో రేగిన సమస్యకారణంగాధోనీతో విభేదించిన రైనా ఆ తర్వాత ఐపిఎల్‌కు గుడ్‌బై చెప్పాల్సివచ్చింది. ప్రస్తుతం దోహాలో లెజెండ్స్ లీగ్ ఆడుతున్న రైనా ధోనీ రిటైర్మెంట్‌పై స్పందించాడు. ధోనీ ఐపిఎల్ 2024 లో కూడా ఆడగలడు. నెట్స్‌లోచక్కగా బ్యాటింగ్‌చేస్తాడు. ఫిట్‌నెస్‌తోకనిపిస్తున్నాడు. అయితే ఐపిఎల్ 2023లో ఆతని ప్రదర్శనతోనే రిటైర్మెంటర్ ఆధారపడి ఉంటుంది. ఏడాదిపాటు ఆటకి దూరంగా ఉంటూ కేవలం ఐపిఎల్‌లోమాత్రమే ఆడటం పెద్దసవాల్ అన్నాడు.

# అంపైరింగ్‌కు గుడ్‌పై చెప్పిన అలీమ్‌దార్



**న్యూఢిల్లీ:** అంపైరింగ్‌లో దిగ్గజంగా వెలుగొంది 19 ఏళ్లపాటు నిరాఘాటంగా కెరీర్‌ను కొనసాగించిన అలీమ్‌దార్ ఇక కెరీర్‌కు గురువారం గుడ్‌బై చెప్పాడు. పాకిస్థాన్‌కు చెందిన 54 ఏళ్ల లీమ్‌దార్ ఐసిసి ఎలైట్ ప్యానెల్ అంపైర్‌గా విధులు నిర్వహించాడు. దిగ్గజ అంపైర్‌గా పేరుపొందిన ఆయన రికార్డుస్థాయిలో 435 అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైరింగ్‌చేసారు. ఇందులో 2007, 2011 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్స్‌తోపాటు 2010, 2012, టి20 ప్రపంచకప్‌ఫైనల్స్‌కు కూడా అంపైరింగ్‌చేసాడు. రెండువేలవ సంవత్సరంలో కెరీర్‌ప్రారంబించిన అలీమ్‌దార్ పాకిస్థాన్‌నుంచి ఐసిసి ఎలైట్ ప్యానెల్ అంపైరింగ్ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. మొత్తంగా 435 మ్యాచ్‌ల్లో 222 వన్డేలు, 144 టెస్టులు, 69 టి20 మ్యాచ్‌ల్లో అంపైరింగ్‌నిర్వహించారు. ఇక ఐదు వన్డే వరల్డ్‌కప్ ఏడు టి20 వరల్డ్‌కప్స్‌కు అంపైర్‌గాపనిచేసారు. 2009, 2010, 2011ల్లో వరుసగా మూడుసార్లు డేవిడ్‌షెపర్డ్‌ట్రోఫీలో ఐసిసి అంపైర్ ఆఫ్‌ది ఇయర్‌గా గెలిచాడు. అంపైర్‌గా లాంగ్‌జర్నీని బాగా ఎంజాయ్‌చేసానని, ఒక అంపైర్‌గా నాబాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పేరు తెచ్చుకోవడం గౌరవంగా ఫీలవుతున్నట్లు తెలిపాడు. అంపైరింగ్‌కెరీర్‌నుప్రారంభించిన కొత్తలో ఈస్థాయికి చేరుకుంటానని కలలో కూడా అనుకోలేదన్నాడు. మూడుసార్లు ఐసిసి అంపైర్‌ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలుచుకోవడం పెద్ద రిఆర్డు అని 19 ఏళ్ల తర్వాత ఇదే సరైన సమయం అని భావించి రిటైర్ అవుతున్నట్లు తెలిపాడు. కష్టపడి, మర్యాదగా నడుచుకుంటే కొత్తవిషయాలు నేర్చుకోవడం వంటివాటితో నేటి తరం అంపైర్లు వృద్ధిలోకి రాగలరనిఅన్నాడు. ఇక ఐసిసి తమ ఎలైట్‌ప్యానల్ అంపైరింగ్ సభ్యులను 12కి పెంచింది.


# కుప్పకూలిన ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు




**వాషింగ్టన్, మార్చి 16:** సిలికాన్ వ్యాలీ బ్యాంకు వైఫల్యం తర్వాత మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుతో పాటు మరో ఐదుగురు అమెరికా బ్యాంకుల డౌన్‌గ్రేడ్ కోసం సమీక్షలో ఉంచింది. క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ బ్యాంకులు ఇన్సూర్ చేయని నిధుల లిక్విడిటీపై ఆధారపడడం, అవాస్తవికత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. ట్రేడింగ్ నిలిపి వేయబడటానికి ముందు ప్యాక్‌వెస్ట్ బ్యాంకు షేర్లు 82శాతం క్షీణతకు గురికాగా, వెస్ట్రన్ అలయన్స్ బాన్ కార్ప్ బ్యాంకు స్టాక్స్ ధర సగానికిపైగా దిగజారింది. పదేళ్ల కింద ఆర్థిక మాంద్యం గరిష్టానికి చేరుకున్న సమయంలో వాషింగ్టన్ మ్యూచువల్ బ్యాంకు కుప్పకూలడం తర్వాత ఇది అతిపెద్ద సంక్షోభంగా ఉంది. అమెరికాలోని ప్రైవేట్ రుణదాత ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు విక్రయంతో సహా వ్యూహాత్మక ఆప్షన్లను అన్వేషిస్తోందని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. సమస్యాత్మక బ్యాంకు తన లిక్విడిటీని పెంచుకోవడానికి ఆప్షన్లను పరిశీలిస్తోంది. పెద్ద ప్రత్యర్థి బ్యాంకుల నుంచి కొనుగోలు ఆసక్తిని పొందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నిధులు, లిక్విడిటీకి నష్టాలను ఉటంకిస్తూ రేటింగ్ ఏజెన్సీలు ఫిచ్, ఎస్‌అండ్‌పిలు బ్యాంకు రేటింగ్ డౌన్‌గ్రేడ్ చేశాయి. ఫెడరల్ రిజర్వ్, జెపి మోర్గాన్ సహా ఒప్పందాల కార్యకలాపాల ద్వారా నిర్వహణ కోసం 70 బిలియన్ డాలర్లకుపైగా నగదు నిల్వలు ఉన్నాయని బ్యాంకు వెల్లడించింది. ఈ ప్రకటన వచ్చినప్పటికీ స్టాక్ మార్కెట్లో తీవ్ర ఒత్తిడిని కంపెనీ షేర్లు ఎదుర్కొన్నాయి. ప్రస్తుతం అమెరికా, యూరప్ వ్యాప్తంగా ఉన్న బ్యాంకులపై ప్రజల నమ్మకం సన్నగిల్లుతున్న నేపథ్యంలో అక్కడి బ్యాంకింగ్ స్టాక్స్ వేగంగా పడిపోతున్నాఇయ. ఈ పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ఆందోళనలకు కారణ మవుతూ ప్రజల్లో భయాలను పెంచుతున్నాయి.

# ఫాక్స్‌కాన్‌కు ఆపిల్ ఎయిర్‌పాడ్ కాంట్రాక్ట్!

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఆపిల్ ఎయిర్‌పాడ్ల తయారీ కాంట్రాక్టును ఫాక్స్‌కాన్ దక్కించుకున్నట్లు సమాచారం. ఐఫోన్లు సహా మరికొన్ని సెమీకండక్టర్లను మాత్రమే ఇప్పటి వరకు అందిస్తున్న ఈ సంస్థ ఇకపై ఎయిర్‌పాడ్లు కూడా తయారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ప్రస్తుతం ఎయిర్‌పాడ్లను చైనాకు చెందిన కంపెనీలు ఆపిల్‌కు సరఫరా చేస్తున్నాయి. అయితే చైనా నుంచి తయారీని ఇతర దేశాలకూ విస్తరించాలనే ప్రణాళికలో భాగంగానే తాజాగా




ఫాక్స్‌కాన్‌కు ఈ డీల్‌ను కట్టబెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ఫాక్స్‌కాన్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. సంస్థ సిఇఒ యాంగ్ లియూ ఇటీవల భారత్‌లో పర్యటించి ఆ విషయాన్ని ధృవీకరించారు. పర్యటనలో భాగంగా తెలంగాణలోనూ సందర్శించిన ఆయన ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజా ఎయిర్‌పాడ్ల తయారీ కేంద్రాన్ని తెలంగాణలోనే ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం 200 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టొచ్చని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక నివేదిక పేర్కొంది. దీనిపై ఫాక్స్‌కాన్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ ద్వారా ఫాక్స్‌కాన్ తెలంగాణలో ప్లాంట్ నెలకొల్పే అవకాశం ఉందని కంపెనీలోని ఓ ఉన్నతాధికారి తెలిపినట్లు పేర్కొంది. ఈ యేడాది ద్వితీయార్థంలోనే నిర్మాణ పనులు ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది. 2024 ఆఖరుకల్లా తయారీ ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. ఆపిల్ సూచన మేరకే ఫాక్స్‌కాన్ భారత్‌లో ఎయిర్‌పాడ్లను తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా పూర్తి వివరాలు కంపెనీ నుంచి రావాల్సి ఉంది.

# అమ్మకాల్లో డిఎల్‌ఎఫ్ జోరు

**న్యూఢిల్లీ, మార్చి 16:** గురుగావ్‌లోని తమ హౌసింగ్ ప్రాజెక్టులో 1,137 విలాసవంతమైన ఫ్లాట్లనువిక్రయించినట్లు ప్రముఖ స్థిరాస్తిసంస్థ డిఎల్‌ఎఫ్ లిమిటెడ్ గురువారం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ ధర రూ.7 కోట్లకుపైనే ఉంటుందని పేర్కొంది. ఆ లెక్కన రూ.8000 కోట్లఆదాయం లభించినట్లు వెల్లడించింది. కేవలం మూడు రోజుల్లోనే విక్రయాలు పూర్తయినట్లు తెలిపింది. ప్రధాన నగరాల్లో ప్రీమియం ఫ్లాట్లకు ఉన్న గిరాకీకి ఇది నిదర్శనమని పేర్కొంది. "గురుగావ్‌లోని సెక్టార్ 63, గోల్ఫ్ కోర్స్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ప్రాంతంలో 'ది ఆర్బర్' పేరుతో ఈహౌసింగ్ ప్రాజెక్టును 25ఎకరాల్లో అభివృద్ధిచేశాం. ఈప్రాజెక్టులో మొత్తం ఐదుటవర్లు ఉంటాయి. ఒక్కోదాంట్లో 38-39 అంతస్తులుంటాయి. ఒక్కో ఫ్లాట్‌లో 4 బెడ్‌రూమ్‌లు ఉండనున్నాయి" అని డిఎల్‌ఎఫ్ తెలిపింది. అయితే విక్రయాలను అధికారికంగా ప్రారంభించడానికి ముందు నిర్వహించిన 'ప్రీ-ఫార్మల్ లాంఛ్'లోనే ఈఫ్లాట్లన్నీ అమ్ముడైనట్లుతెలిపింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా భారత్‌లో డిఎల్‌ఎఫ్ అతిపెద్ద స్థిరాస్తి సంస్థ. ఏప్రిల్-డిసెంబర్ మధ్య కంపెనీసేల్స్ బుకింగ్‌లు 45శాతం వృద్ధితో రూ.6599కోట్లకు చేరాయి. క్రితంయేడాదితో పోలిస్తే రూ.4,544కోట్లుగా ఉంది. ఈ యేడాది ఢిల్లీ, గురుగావ్, పంచకుల, చెన్నైలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ప్రారంభించింది. ఈ కంపెనీ ఇప్పటి వరకు 330 మిలియన్ చదరపు అడుగుల్లో 153 ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది.

# 12% పెరిగిన వంటనూనె దిగుమతులు!

**న్యూఢిల్లీ, మార్చి 16:** ముడిపామాయిల్ దిగుమతుల్లో గణనీయమైన వృద్ధి కారణంగా ఈ యేడాది ఫిబ్రవరిలో వంటనూనె దిగుమతులు గతేడాది కంటే 12శాతం పెరిగి 10.98లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఈ మేరకు పరిశ్రమల సంఘం సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్‌ఆఫ్‌ఇండియా (ఎస్‌ఇఎ)ప్రకటించింది.




గతేడాది ఇదేనెలలో వంట నూనె దిగుమతులు 9.83లక్షల టన్నులుగా ఉన్నాయి. సమీక్షించిన నెలలో నాన్-ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 36,389టన్నుల నుంచి 16,006 టన్నులకు తగ్గాయి. 2022 నవంబర్ నుంచి 2023 ఫిబ్రవరి మధ్య కాలంలో వంటనూనె దిగు మతులు 45.91లక్షల టన్నుల నుంచి 58.44 లక్షల టన్నులకు పెరిగాయి. ఇదే సమ యంలో నాన్-ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 99,938 టన్నుల నుంచి 43,135 టన్నులకు పడిపోయాయి. పరిశ్రమల సంస్థ ఈగణాంకాలను నవంబర్ -అక్టోబర్ మధ్యకాలానికి లెక్కిస్తుంది. కాగా నాన్ ఎడిబుల్ ఆయిల్ అనేవి వివిధ పరిశ్రమల్లో ఇంధనం, సబ్బు, డిటర్జెంట్, పెయింట్ వంటి వాటిని ఉత్పత్తి కోసం వినియోగిస్తారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం సూచీలు నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించాయి. అయితే సెంట్రల్ బ్యాంకు నుంచి 54 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకోనున్నట్లు క్రెడిట్ స్యూయిస్ ప్రకటించడంతో మార్కెట్లకు కాస్త ఉపశమనం కలిగింది. చివరికి సెన్సెక్స్ 78.94 పాయింట్లు లాభపడి 57,634.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.45 పాయింట్లు లాభపడి 16,989.60 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్, రిలయన్స్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. క్వాంట్ సిస్టమ్స్ కొనుగోలును సొనాటా సాఫ్ట్‌వేర్ పూర్తి చేసింది. సొనాటా సాఫ్ట్‌వేర్ షేరు గురువారం 2.41శాతం క్షీణించి 806.85 రూపాయల వద్ద నిలిచింది. దివాలా ప్రక్రియ పరిష్కా రంలో భాగంగా 8.67కోట్ల రూపాయలు ఇండస్ ఇండ్ బ్యాంకుకు చెల్లించేందుకు జీ ఎంటర్ టైన్ మెంట్ అంగీకరించింది. దీంతో ఈ షేరు 10శాతం పుంజుకొని రూ.207.95 వద్ద నిలిచింది. సుమితోమో వైరింగ్ సిస్టమ్స్ బ్లాక్ డీల్ ద్వారా 230 మిలియన్ షేర్లను విక్రయించనున్న నేపథ్యంలో సంవర్ధన మదర్‌సన్ షేరు 10.55 శాతం క్షీణించి 68.70 రూపాయల వద్ద నిలిచింది.

# గెయిల్ చేతికి జెబిఎఫ్ పెట్రో కెమికల్స్

**న్యూఢిల్లీ, మార్చి 16:** దివాలాపరిష్కార చర్యల్లో ఉన్న జెబిఎఫ్ పెట్రోకెమికల్స్ కంపెనీని ప్రభుత్వరంగ సంస్థ గెయిల్ కొనుగోలు చేయనుంది. రూ.2,079 కోట్లతో గెయిల్ వేసిన బిడ్‌కు జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం లభించింది. పెట్రోకెమికల్స్ వ్యాపారాన్ని విస్తరించాలన్న పట్టుదలతో గెయిల్ కొంతకాలంగా ఉంది. ఇప్పుడు జెబిఎఫ్ కొనుగోలుతో కంపెనీ తన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు వీలు పడుతుంది. తాము ఇచ్చిన రుణాలను జెబిఎఫ్ చెల్లించకపోవడంతో రుణదాతలు ఎన్‌సిఎల్‌టి అనుమతితో విక్రయానికి పెట్టారు. దీనికి గెయిల్ సమర్పించిన పరిష్కార ప్రణాళికకు ఎన్‌సిఎల్‌టి అహ్మదాబాద్ బెంచ్ ఆమోదం తెలిపినట్లు స్టాక్ ఎక్ఛేంజ్‌లకు సమాచారం ఇచ్చింది. ఇండియన్ ఆయిల్, ఒఎన్‌జిసి కన్సార్షియంతో పోటీ పడి మరీగెయిల్ జెబిఎఫ్ బిడ్డింగ్‌లో విజేతగా నిలిచింది. ఐడిబిఐ బ్యాంకు రూ.5628 కోట్లను రాబట్టుకునేందుకు జెబిఎఫ్‌ను వేలం వేసింది. కొనుగోలులావాదేవీ ఇంకా పూర్తి కావాల్సి ఉందని గెయిల్ తెలిపింది.




జెబిఎఫ్‌కు మంగళూరు సెజ్‌లో 1.25 మిలియన్ టన్నుల టెరెఫ్తాలిక్ యాసిడ్ తయారీ ప్లాంట్ ఉంది. గెయిల్‌కు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని పతా వద్ద పెట్రోకెమికల్ ప్లాంట్ ఉంది. ఇక్కడ 8,10,000 టన్నుల వార్షిక పాలీమర్స్ తయారు చేయగలదు. వచ్చే యేడాదికి మహారాష్ట్రలోని ఉసార్‌లో ప్రొపేన్ డీహైడ్రోజెనేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది.

# వాణిజ్యం

## లెన్స్‌కార్ట్‌లో అబుదాబీ పెట్టుబడులు!

**ముంబై, మార్చి 16:** అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణ దిశగా దేశీయ కళ్లజోళ్ల రిటైలర్ లెన్స్‌కార్ట్ సిద్ధపడుతోంది. ఇందుకుగాను 500 మిలియన్ డాలర్ల పెట్టుబడులు సమీకరించేందుకు ప్రణాళికలు రచించింది. ఈ మేరకు అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో కచ్చిత ఒప్పందంపై సంతకాలు చేసినట్లు లెన్స్‌కార్ట్ ప్రకటించింది. గతేఏడాది ఫండింగ్‌కు ఇది అదనం అని స్పష్టం చేసింది. ప్రారంభమద్దతుదారుల నుంచి ద్వితీయ వాటాల కొనుగోలు ద్వారా ఈ మొత్తాన్ని లెన్స్‌కార్ట్‌లో ఎడిఐఎ పెట్టుబడి పెట్టనున్నట్లు తెలుస్తోంది. తద్వారా 4.5 బిలియన్ విలువైన స్టార్టప్‌గా అవతరించనుంది. డేటా ఇంటెలిజెన్స్ ఫ్లాట్‌ఫారం ట్రాక్సెన్ ప్రకారం మొదటి, రెండవ రౌండ్లలో మొత్తం 1.5 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. సాఫ్ట్ బ్యాంకు, ఆల్ఫా వేవ్ వంటి గ్లోబల్ సంస్థల మద్దతుతో గత 12యేళ్లుగా లెన్స్‌కార్ట్ అభివృద్ధి చెందుతోంది. మార్కెట్లో పోటీని తట్టుకుంటూనే, ప్రీమియం గ్లాసెస్, ఇతర కళ్లజోళ్ల ఉత్పత్తులను దేశీయంగా సరసమైన ధరలకు అందిస్తోంది. తద్వారా ఈ విభాగంలో భారతదేశపు అతిపెద్ద ప్లేయర్‌లలో ఒకటిగా ఎదిగింది.

## ఇద్దరు పైలట్లపై స్పైస్‌జెట్ వేటు!

**న్యూఢిల్లీ, మార్చి 16:** భద్రతా నియమాలను ఉల్లంఘించినందుకుగానూ దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తమ ఇద్దరు పైలట్లపై చర్యలు తీసుకుంది. విమానం గాల్లో ఉండగానే, హోలీ పండుగ రోజు కాక్‌పిట్ వారు వేడుక చేసుకున్నట్లు గుర్తించింది. దీనిపై విచారణకు ఆదేశించింది. హోలీ రోజు స్పైస్‌జెట్‌కు చెందిన ఇద్దరు పైలట్లు కాక్‌పిట్ స్వీట్లు, కూల్‌డ్రింక్స్‌ని ఎంజాయ్ చేశారు. దేశమంతా వేడుకల్లో మునిగిపోయిన సమయంలో వారు ఇలా వ్యవహరించారు. ఢిల్లీ నుంచి గువాహటికి వెళ్తోన్న విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుల భద్రతను పణంగా పెట్టి, ఇలా నిబంధనలు ఉల్లంఘించడాన్ని స్పైస్‌జెట్ తీవ్రంగా పరిగణించింది. 'ఆ సమయంలో విధుల్లో ఉన్న ఇద్దరు పైలట్లపై విచారణ ప్రారంభించాం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాక్‌పిట్‌లో ఆహారం తీసుకునే విషయంలో కఠిన నియమావళి ఉంది' అని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14